నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 5 జూన్ 2024 | హైదరాబాద్ | పేజీలు 16+8 | వెల: రూ. 6.50 | సంపుటి 17 | సంచిక 185

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం బహుళ చతుర్దశి రా.7.18, కృత్తిక రా.9.06 వర్జ్యం. ఉ.9.36 నుంచి 11.08 వరకు రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం ఉ.11.34 నుంచి 12.24 వరకు



ఉత్తరప్రదేశ్ వారణాసిలో మోడీ హ్యాట్రిక్ విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్‌పై 1,52,513 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అయితే, మోడీపై అజయ్ రాయ్ పోటీ చేయడం వరుసగా మూడోసారి. 2014లో ప్రధాని తొలిసారి ఇక్కడ పోటీ చేయగా, 56 శాతం ఓట్లతో విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అజయ్ రాయ్‌కు కేవలం 75 వేల ఓట్లు మాత్రమే దక్కాయి.

# కూటమి ప్రభంజనం

## ఐదేళ్ల తర్వాత తెలుగు గడ్డపై, మళ్లీ పసుపు పతాక రెపరెప

- కూటమి సునామీలో కొట్టుకుపోయిన ఫ్యాను
- ఫలితాలపై జగన్ తీవ్ర అసంతృప్తి
- ప్రజలు పూర్తి స్థాయిలో వైసీపీకి జన తిరస్కారం
- మంత్రులు, ముఖ్య నేతలంతా పరాజయం పాలు
- 164 స్థానాల్లో తెలుగుదేశం కూటమికి విజయం

ఐదేళ్ల కిందట ఎంతటి ఘనమైన విజయమో.. ఇప్పుడు అంత ఘోర పరాజయం. మూడు పార్టీల కూటమి కలిసికట్టుగా వైసీపీని మట్టికరిపించింది. పసుపు పెనుగాలి ధాటికి వైసీపీ రెక్కలు తెగిన ఫ్యానుగా మారింది. అక్కడా ఇక్కడా అని లేకుండా అన్ని ప్రాంతాలను కొల్లగొట్టింది. వాళ్లూ వీళ్లూ అని లేకుండా మంత్రులందరినీ ఇంటి దారి పట్టించి అప్రతిహతంగా దూసుకెళ్లిన కూటమి. "ఉత్తరాంధ్ర.. ఊపేసింది.. గోదారి పొంగి పొర్లింది. కృష్ణా-గుంటూరు పోటెత్తింది. ప్రకాశం నెల్లూరులోనూ జోరు కొనసాగింది. సీమ కోటను బద్దలు కొట్టింది. మొత్తం మీద ఒక్క కడప మినహా ఏ జిల్లాలోనూ కూటమి ప్రభంజనానికి తిరుగే లేకుండా పోయింది." మూడు పార్టీలు.. కూటమి కట్టి.. కలిసికట్టుగా వైసీపీ కోటను బద్దలుగొట్టాయి. కూటమి సునామీకి పాతిక మంది మంత్రుల్లో 23 మంది అడ్రెస్ గల్లంతైంది.

## రాహుల్ జోరు

- లోక్‌సభ ఎన్నికల్లో రాయబరేలీ, వయనాడ్‌ల నుంచి పోటీ
- రెండు చోట్లా విజయఢంకా

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సత్తా చాటారు. పోటీ చేసిన రెండు చోట్లా ఆయన విజయఢంకా మోగించారు. ఉత్తరప్రదేశ్‌లో హస్తం పార్టీ కంచుకోట అయిన 'రాయబరేలీ' నుంచి తన సమీప ప్రత్యర్థి, భాజపా నేత దినేశ్ ప్రతాప్ సింగ్‌పై 3.88 లక్షల ఓట్ల మెజారిటీ సాధించారు. 2019లో ఇదే స్థానంలో తన తల్లి సోనియాగాంధీ సాధించిన మెజారిటీని రాహుల్ అధిగమించడం విశేషం. తన సిట్టింగ్ స్థానమైన కేరళలోని వయనాడ్‌లో వరుసగా రెండోసారి జయకేతనం ఎగురవేశారు. సీపీఐ అభ్యర్థి అనీ రాజాపై 3.64 లక్షల ఓట్ల ఆధిక్యం సాధించారు. భాజపా అభ్యర్థి కె.సురేంద్రన్ మూడోస్థానానికే పరిమితమయ్యారు.



వివరాలు లోపలి పేజీల్లో

## అంతా ఇంతే!




ఇలాగైతే మనోళ్లంతా కారు దిగిపోతారేమో సార్... !

## టీఎస్‌లో కాంగ్రెస్, బీజేపీకి
# చెరో సగం

- కాంగ్రెస్, బీజేపీలకు చెరో 8 ఎంపీ సీట్లు
- హైదరాబాద్ సీటు మళ్లీ ఎంఐఎంకే సొంతం
- ఎక్కడా ప్రభావం చూపని బీఆర్ఎస్
- అయోమయంలో బీఆర్ఎస్ నేతలు


6 లో

తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్-బీజేపీ మధ్య టైట్ ఫైట్ నడిచింది. మొత్తం 17 లోక్‌సభ స్థానాల్లో అనూహ్య ఫలితాలు వచ్చాయి. కాంగ్రెస్-బీజేపీ మధ్య చివరి వరకూ హోరాహోరీ నడిచింది. చెరో 8 స్థానాలను కైవసం చేసుకున్నాయి.

## విపక్ష హోదా కోల్పోయిన
# వైసీపీ

- తీవ్ర ప్రభావం చూపిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్
- అమరావతిని కాదన్నందుకు అనవాళ్లు లేకుండా పోయింది
- అధికారంలోకి వచ్చాక ప్రజలకు దూరమైన జగన్
- ఎన్నికలకు ముందు జనంలోకి వెళ్లినా దక్కని విశ్వసనీయత

వివరాలు లోపలి పేజీల్లో





## జనసేన స్ట్రైక్ రేట్ 100%

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ సరికొత్త రికార్డు నమోదు చేసింది. పోటీ చేసిన అన్నిచోట్లా ఆ పార్టీ విజయం సాధించింది. పదేళ్ల రాజకీయ ప్రయాణంలో సరికొత్త విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. గతేడాది కేవలం ఒక్కటంటే ఒక్క స్థానం గెలుపొందిన ఆ పార్టీ.. ఈసారి ఏకంగా పోటీ చేసిన 21 స్థానాల్లోనూ విజయం సాధించింది. తోక పార్టీ అంటూ విమర్శలు చేసిన వారికి ఈ విజయంతో గట్టి బదులిచ్చింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదంటూ మొదటినుంచీ చెప్తూ వచ్చిన జనసేనాని పవన్ కల్యాణ్ కీలక సమయంలో తెదేపాతో పొత్తు ప్రకటించారు. సీట్ల సర్దుబాటు సమయంలో ఆయన 24 స్థానాల్లో పోటీ చేస్తామని తొలుత ప్రకటించారు. తర్వాత మూడు స్థానాలు మిత్రపక్షాలకు విడిచిపెట్టారు. దీంతో కొందరు సీనియర్ నేతలు పవన్‌కు ఉచిత సలహాలు ఇచ్చారు. ఆయనకు లేఖాస్త్రాలు సంధించారు. కానీ, వారి పల్లకి మోతలకు ఎక్కడా పవన్ కల్యాణ్ తలొగ్గలేదు. వారికి సమాధానం కూడా ఇచ్చిందే లేదు. తన పనిని చేసుకుంటూ పోయారు. 21 స్థానాలకు పార్టీ అభ్యర్థులను ప్రకటించారు. అందరినీ ఒంటిచేత్తో గెలిపించుకోగలిగారు.

**98 శాతం కాదు.. 100 శాతం**

గెలిచే సామర్థ్యం ఉన్న అభ్యర్థులనే బరిలో నిలువుతున్నాం. ఎక్కువ సీట్లు తీసుకుని ప్రయోగాలు చేసే బదులు, తక్కువ స్థానాలు తీసుకుని రాష్ట్ర భవిష్యత్ కోసం ముందుకెళ్లాలని నిర్ణయించాం. 98 శాతం స్ట్రైక్ రేటు ఉండేలా అభ్యర్థులను ఎంపిక చేశాం. 60, 70 స్థానాలు కావాలని కొందరు అంటున్నారు. గత ఎన్నికల్లో కనీసం 10 స్థానాలు గెలిచి ఉంటే ఎక్కువ స్థానాలు అడిగేందుకు అవకాశం ఉండేది అని ఎన్నికల ముందు పవన్ కల్యాణ్ ఓ ప్రెస్‌మీట్‌లో చెప్పారు. ఎలాంటి పొరపొచ్చాలు వచ్చినా అవన్నీ దాటుకుని తెదేపా- జనసేన గెలువునకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలువునిచ్చారు. ఆయన చెప్పినట్లే ఆ పార్టీ అభ్యర్థులు 21 స్థానాల్లో విజయం సాధించారు.

# కూటమి ప్రభంజనం

**● కూటమి సునామీలో కొట్టుకుపోయిన ఫ్యాను ● ఫలితాలపై జగన్ తీవ్ర అసంతృప్తి ● ప్రజలు పూర్తి స్థాయిలో వైసీపీకి జన తిరస్కారం ● మంత్రులు, ముఖ్య నేతలంతా పరాజయం పాలు ● 164 స్థానాల్లో తెలుగుదేశం కూటమికి విజయం**



అమరావతి.. ఐదేళ్ల కిందట ఎంతటి ఘనమైన విజయమో.. ఇప్పుడు అంత ఘోర పరాజయం. మూడు పార్టీల కూటమి కలిసికట్టుగా వైసీపీని మట్టికరిపించింది. పసువు పెనుగాలి ధాటికి వైకాపా రెక్కల తెగిన ఫ్యానుగా మారింది. అక్కడా ఇక్కడా అని లేకుండా అన్ని ప్రాంతాలను కొల్లగొట్టింది. వాళ్లూ వీళ్లూ అని లేకుండా మంత్రులందరినీ ఇంటి దారి పట్టించిం అప్రతిహతంగా దూసుకెళ్తోంది.


ఉత్తరాంధ్ర.. ఊపేసింది.. గోదారి పొంగి పొర్లింది. కృష్ణా-గుంటూరు పోటెత్తింది. ప్రకాశం నెల్లూరులోనూ జోరు కొనసాగింది. సీమ కోటను బద్ధలు కొట్టింది. మొత్తంమీద ఒక్క కడప మినహా ఏ జిల్లాలోనూ కూటమి ప్రభంజనానికి తిరుగే లేకుండా పోయింది. మూడు పార్టీలు.. కూటమి కట్టి.. కలిసికట్టుగా వైకాపా కోటను పడగొట్టాయి. కూటమి సునామీకి పాతిక మంది మంత్రుల్లో 23 మంది అడ్రస్ గల్లంతైంది. ఎగ్జిట్ పోల్ మాటలు నిజం కాదు.. మా ఓటర్లు వేరు.. ఓ నిశ్శబ్ద కెరటాన్ని సృష్టిస్తామన్న వైసీపీ మాటలను జనం పటా పంచలు చేసేశారు ఆ పార్టీకి తిరుగులేని ఆధిక్యం ఉండే రాయలసీమలోనూ.. చరిత్రలో ఎన్నడూ చూడని విజయాన్ని తెలుగుదేశానికి కట్టబెట్టారు. ఈ స్థాయి విజయాన్ని తెదేపా -జనసేన నేతలు కూడా ఊహించలేదు. ఉత్తరాంధ్రలో కూటమికి ఆధిక్యం ఉంటుందని ముందు నుంచీ ఊహించినప్పటికీ ఈ స్థాయి విజయం మాత్రం అనుకోలేదు. ఉత్తరాంధ్ర 34 నియోజకవర్గాల్లో 32 కూటమి కొట్టేసింది. శ్రీకాకుళంలో మంత్రి ధర్మాన, స్పీకర్ తమ్మినేని ఇంటి దారి పట్టారు. మొత్తం 10సీట్లనూ కూటమి నేతలు గెలుచుకున్నారు. విజయనగరంలో గట్టిపోటీ ఉంటుందనుకుంటే.. సీనియర్ మంత్రి బొత్స స్వయంగా ఓడిపోయారు. విశాఖలో కేవలం రెండు చోట్ల ఆధిక్యతలో ఉంది. పాడేరు, అరకు మినహా అన్నీ స్థానాలు కూటమి గెలుచుకోవడం ఖాయం.. శ్రీకాకుళం జిల్లాలో శ్రీకాకుళం, నర్సన్నపేట, పలాస, ఇచ్ఛాపురం, టెక్కలి, ఎచ్చెర్ల, ఆముదాలవలస, పాలకొండ, రాజాం నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు విజయం దిశగా ముందుకు సాగుతు న్నారు. విజయనగరంలో బొబ్బిలి, చీపురుపల్లి, విజయనగరం, నెల్లిమర్ల, సాలూరు, పార్వతీపురం, కురుపాం, ఎస్.కోట, గజపతినగరం, నియోజక వర్గాల్లో కూటమికి చెందిన నేతలు పూర్తిస్థాయి ఆధిక్యంలో కొనసాగుతూ విజయం దిశగా ముందుకు సాగుతున్నారు. పవన్ కల్యాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న ఈ జిల్లాలో కూటమి జోరుకు ఎదురేలేదు. రెండు ఎస్టీ సీట్లలో మినహా గోదారి ఆవలా.. ఇవతలా సైకిల్- గ్లాసుకు ఓట్లు కుమ్మరి ంచారు. వేల మెజార్టీ లీడ్లలో ఉన్న ఈ ప్రాంతాల్లో రెండు చోట్ల మినహా అన్ని స్థానాలను కూటమి కైవసం చేసుకోవడం ఖాయం.

**సీమ కోటకు బద్దలు**

వైఎస్సార్సీపీ ధైర్యం అంతా కూడా రాయలసీమ. ఎంతలా అంటే నెల్లూరుతో కూడిన గ్రేటర్ రాయలసీమలో నాలుగు జిల్లాలలో 2019లో టీడీపీ అడ్రెస్ గల్లంతు అయింది. చిత్తూరు, అనంత వురంలో ఒకటి- రెండుసీట్లు గెలిచి మొత్తం 3 సీట్లతో బయటపడ్డారు. 62 స్థానాలకు 3 చోట్ల గెలిచారు. కేవలం రాయలసీమ తీసుకుంటే 52 సీట్లు ఉంటే ఇప్పుడు వైసీపీకి కేవలం 11 చోట్ల ఆధిక్యంలో ఉంది. తెలుగుదేశం శ్రేణులు కూడా ఊహించని రీతిలో సీమలో కూటమి టాప్ స్పీడులో దూసుకె ళ్తోంది. అనంతవురంలో 3, చిత్తూరులో 2, కర్నూలు 2, కడపలో నాలుగు సీట్లు మినహా అన్ని చోట్లా కూటమి జెండా ఎగురుతోంది. కృష్ణమ్మ పొంగింది రాజధాని ప్రాంతం కూడా పోయిన సారి జగన్ ను గెలిపించుకుంది. అమరావతిపై ఈ ప్రభుత్వ తీరుతో కృష్ణ, గుంటూరులో ఫ్యానుకు కష్టమే అని ముందు నుంచీ అంచనా ఉంది. కానీ మొత్తం తుడిచిపెట్టుకుపోయేంత అనుకోలేదు. కృష్ణాలోని 16 స్థానాలు, గుంటూరులోని 17 నియోజకవర్గాలు కూటమి వశం అయ్యాయి. రాజధాని విషయంలో వైసీపీ వ్యవహరించిన తీరుకు సమాధానంగా ఫలితాలు ఉన్నట్లుగా భావిస్తున్నారు.

**ప్రకాశం- నెల్లూరు**

2019 జగన్ మోహనరెడ్డి జనసునామీలో నెల్లూరులో తెలుగుదేశం పూర్తిగా వాష్ అవుట్ అవ్వగా.. ఇప్పుడు 9చోట్ల కూటమి- 1 చోట వైసీపీ నిలిచింది.




## విపక్ష హోదా కోల్పోయిన వైసీపీ



కూటమిలోని మిత్రపక్షాలు కాకుండా నిన్నటి వరకు అధికారపక్షంగా ఉన్న వైసీపీ కేవలం 10స్థానాల్లో మాత్రమే అధిక్యంలో ఉంది. ఐదేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో 175 స్థానాలకు 151 స్థానాల్లో సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న వైసీపీ.. అధికార పక్షంగా తాజా ఎన్నికల బరిలోకి దిగటం తెలిసిందే. ఇప్పటివరకు వెల్లడైన ఓట్ల లెక్కింపు వివరాల ప్రకారం చూస్తే.. 175 స్థానాల్లో 10 స్థానాల్లో మాత్రమే అధిక్యతను ప్రదర్శిస్తోంది. దీంతో.. ఇప్పుడు అందరి మదిలో మెదులుతున్న సందేహం.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా అయినా దక్కుతుందా? అని. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు మిశ్రమంగా రావటంతో ఏపీలో ఎవరిది గెలువు? అన్నది సందేహంగా మారటం తెలిసిందే ఈ రోజు ఉదయం మొదలైన పోస్టల్ బ్యాలెట్ మొదలుకొని ఇప్పటివరకు (సాయంత్రం ఐదు గంటల నాటికి) వెల్లడైన ఓట్ల లెక్కింవును చూస్తే.. తెలుగుదేశం పార్టీ అవూర్వ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ పార్టీ సొంతంగానే 133 స్థానాల్లో అధిక్యతను ప్రదర్శిస్తోంది. ఇందులో ఇప్పటికే మెజార్టీ స్థానాల్లో విజయం సాధించింది. జనసేన విషయానికి వస్తే 21 స్థానాల్లో పోటీ చేస్తే 21 స్థానాల్లోనూ అధిక్యతలో ఉండటం విశేషం. ఇక.. బీజేపీ ఆరుస్థానాల్లో అధిక్యతలో ఉంది. అంటే.. మొత్తంగా కూటమి 161 స్థానాల్లో తన అధిక్యతను ప్రదర్శిస్తోంది. ఈ 161 స్థానాల్లో ఆరు స్థానాల్లో ఇప్పటికే విజయాన్ని అధికారికంగా ప్రకటించారు. కూటమిలోని మిత్రపక్షాలు కాకుండా నిన్నటి వరకు అధికారపక్షంగా ఉన్న వైసీపీ కేవలం 14స్థానాల్లో మాత్రమే అధిక్యంలో ఉంది. 92 శాతం స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం దిశగా పయనిస్తున్నారు. అంటే.. వైసీపీ మొత్తం స్థానాల్లో 8 శాతం స్థానాల్లోనే అధిక్యతలో ఉన్నట్లు. కౌంటింగ్ చివరకు వచ్చేసరికి అందులో ఎన్ని నిలుస్తాయి? ఎన్ని చేజారుతాయి? అన్నది ఒక ప్రశ్న. ఒకవేళ.. ఇప్పుడు ఉన్న 14 స్థానాలే నిలిచినా.. ప్రతిపక్ష హోదా దక్కుతుందా? అన్నది ప్రశ్న. సాంకేతికంగా చూస్తే.. ఏపీలో ఏదైనా పార్టీ ప్రతిపక్ష హోదాలో నిలవాలంటే ఆ పార్టీకి 18 స్థానాల్లో విజయం సాధించాలి. ఇప్పుడున్న లెక్కల ప్రకారం చూస్తే.. వైసీపీకి కేవలం 10 స్థానాల్లోనే అధిక్యత ప్రదర్శిస్తోంది. ఆ మాటకు వస్తే జనసేన కంటే కూడా తక్కువ స్థానాల్లో వైసీపీ అధిక్యతలో ఉంది. ఈ నేపథ్యంలో.. వైసీపీకి ప్రతిపక్ష హోదా దక్కటం కూడా అనుమానమే అన్న మాట వినిపిస్తోంది.

## చంద్రబాబుకు మోడీ, షా శుభాకాంక్షలు



న్యూఢిల్లీ : తెలుగుదేశం అధినేత చంద్రబాబు ప్రధాని మోదీ, అమిత్ షా కి ఫోన్ చేసి ఇద్దరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ లో ఎన్డిఏ కూటమి ఘన విజయంపై ప్రధాని మోదీ, అమిత్ షా చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 25 లోక్సభ స్థానాల్లో ఎన్డీఏ కూటమి 21 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతుండగా, అసెంబ్లీ ఎన్నికల్లో 161 స్థానాల్లో మెజార్టీలో దూసుకెళ్తోంది. దాదావు అన్ని జిల్లాల్లోనూ కూటమి క్లీన్ స్వీప్ చేయడంపై బీజేపీ అగ్ర నేతలు మోదీ, అమిత్ షా చంద్రబాబుకు అభినందనలు తెలిపారు.

# ముఖ్యమంత్రి పదవికి జగన్ రాజీనామా

**● గవర్నర్‌కు లేఖ పంపిన సిఎం ● ప్రస్తుత ఎన్నికలలో వైసిపి చతికల పడటంపై ఆశ్చర్యం ● ఇంత మంచి పొందిన వారి ఓట్లన్నీ ఏమైపోయామోనని నిర్వేదం ● అవ్వాతాతల ఆప్యాయత ఏమయ్యిందో అని ఆవేదన**



అమరావతి: ఏపీలో ఫలితాల్లో అనూహ్య మార్పు చోటుచేసుకుంది. కూటమికి భారీ ఎత్తున సీట్లు వచ్చాయి. గత ఎన్నికల్లో 151 సీట్లు సాధించిన వైఎస్ఆర్సీపీ ప్రస్తుతం చతికల పడింది. దీంతో ఈ రోజు ముఖ్యమంత్రి పదవికి ఏపీ సీఎం వైఎస్ జగన్ రాజీనామా చేశారు. గవర్నర్ కు రాజీనామా లేఖను పంపారు. తాజాగా మీడియా సమావేశంలో జగన్ మాట్లాడారు.

ఫలితాలన్నీ దాదావుగా కొలిక్కివస్తున్నాయి. జరిగిన పరిస్థితులు చూస్తే ఫలితాలు నిజంగా ఆశ్చర్యంగా కూడా ఉన్నాయి. ఇలా జరుగుతుందని, ఇలా వస్తాయని ఊహించలేదు. పిల్లలు బాగుండాలని, వాళ్ల చదువులు బాగుండాలని తాపత్రయపడుతూ.. అమ్మఒడి అందుకున్న 53 లక్షల మంది తల్లులకు మంచి చేశాం. వారికి మంచి జరుగుతుందని తాపత్రయపడుతూ అడుగులు వేశాం. మరి ఆ అక్కచెల్లెమ్మల ఓట్లు ఏమయ్యాయో తెలియదు. 66 లక్షల మంది అవ్వాతాతలకు, వితంతువులకు, వికలాంగులకు గతంలో ఎన్నడూ జరగని విధంగా మంచి చేసాం. వాళ్ల కష్టాల్లో తోడుగా ఉంటూ, వారి కష్టాన్ని అర్థం చేసుకుంటూ, వారి ఇంటికే పంపించే వ్యవస్థను సైతం తీసుకొస్తూ గతంలో మా ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇస్తున్న చాలీచాలని పెన్షన్ నుంచి ఎంతో మంచి చేస్తూ అడుగులు వేసినా కూడా అవ్వాతాతల చూపిన ఆప్యాయత ఏమయ్యిందో కూడా తెలియడం లేదు. అని ఆవేదన వ్యక్తం చేశారు.


దాదావుగా 1 కోటి 5 లక్షల మంది పొదువుసంఘాల అక్కచెల్లెమ్మలకు మంచి జరిగిస్తూ వారికష్టాలనే మా కష్టాలుగా భావిస్తూ, ఇచ్చిన ఏ మాట తప్పకుండా అన్ని రకాలుగా వాళ్లకు అండగా ఉంటూ ఆసరా,చేయూతతో తోడుగా ఉన్నాం. సున్నావడ్డీతో అండగా ఉన్నాం. మరి ఆ కోటి 5 లక్షల మంది అక్కచెల్లెమ్మల ప్రేమాభిమానాలు ఏమయ్యాయో తెలియవు. 26 లక్షల మంది చేయూతను అందుకుంటున్న అక్కచెల్లెమ్మల ఆప్యాయత ఏమయిందో తెలియదు. పిల్లల చదువుల కోసం ఏ తల్లీ, ఏ తండ్రీ ఇబ్బంది పడకూడదని మొట్టమొదటిసారిగా పూర్తి ఫీజులుఇస్తూ అండగా నిల్చి, చదువుల్లో ఎప్పుడూ చూడని మార్పులు తీసుకొచ్చాం. దాదావుగా 12 లక్షల మందికి సంవత్సరానికి మంచి చేశాం. ఆ పిల్లలు, తల్లుల అభిమానం ఏమయిందో తెలియదు. దాదావుగా 54 లక్షల మంది రైతన్నలకు గతంలో ఎప్పుడూ చూడని విధంగా, జరగని విధంగా పెట్టుబడికి సహాయం అందించే కార్యక్రమం మన ప్రభుత్వం వచ్చిన మరి అంతగా రైతన్నలకు తోడుగా ఉంటూ రైతన్నలకు రైతుభరోసా ఇవ్వడం కానీ ఎప్పుడూ జరగని విధంగా సమయానికే సీజన్ ముగిసే లోగా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే కార్యక్రమం కానీ, ఉచిత ఇన్సూరెన్స్, పగటి పూటే 9 గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చే కార్యక్రమం కానీ చేశాం. మరి ఆ అరకోటి మంది రైతుల ప్రేమ ఏమయ్యిందో తెలియదు. అని అభివృద్ధి కార్యక్రమాల వివరాలు తెలిపారు.

మరి ఇన్ని కోట్ల మంది పేదవాళ్లకు తోడుగా ఉంటూ.. ఆటోలు, టాక్సీలు నడువుకుంటున్నవాళ్లు ఇబ్బంది పడకూడదని వారికి అండగా ఉంటూ వాహనమిత్ర, నేతన్నలకు అండగా ఉంటూ నేతన్ననేస్తం, మత్స్యకారులకు తోడుగా ఉంటూ మత్స్యకారభరోసా, వుట్ పాత్‌ల మీద చిన్న చిన్న ఇడ్లీ దుకాణాలు, వ్యాపారాలు చేసుకుంటున్న నా అక్కచెల్లెమ్మలకు, నా అన్నదమ్ములకు మంచి జరగాలని ఆరాటపడుతూ వాళ్లకు ఒక తోడు, నా రజకులకు, నాయీ బ్రాహ్మణులకు, టైలర్లకు అండగా ఉంటూ వారికి ఒక చేదోడు ఇన్ని కోట్ల మందికి మంచి జరిగించి.. ఎప్పుడూ జరగని విధంగా మేనిఫెస్టో అంటే చెత్తబుట్టలో పడేసే డాక్యుమెంట్ కాదు, మేనిఫెస్టో అంటే ఒక బైబిల్, ఖురాన్, భగవద్గీత అని మొట్టమొదటి రోజు నుంచి కూడా భావిస్తూ ఏకంగా 99 శాతం వాగ్దానాలు అమలు చేసి అంతే చిత్తశుద్ధితో ఆ మేనిఫెస్టోను అక్కచెల్లెమ్మల ఇళ్లకి తీసుకెళ్లి చూపించి.. మీరే టిక్ పెట్టండి అనే నిబద్ధత గల ప్రభుత్వంగా పనిచేశాం. ఎప్పుడూ జరగని విధంగా పేదరికం పోవాలంటే.. పిల్లలకు క్వాలిటీ ఎడ్యుకేషన్ అవసరం అని ఇంగ్లిషు మీడియంను వ్యతిరేకిస్తున్న పెత్తందార్లతో యుద్ధం సైతం చేసి, పిల్లలకు ఇంగ్లిషు మీడియం తీసుకుని రావడమే కాకుండా, ఆ పేద పిల్లలకు అండగా నిలబడాలని, తోడుగా ఉండాలని, వారి చరిత్రను కూడా మార్చాలని టోఫెల్, ఐబీ లాంటి కలలు కూడా కన్నాం. అని వ్యాఖ్యానించారు.

ఎప్పుడూ చూడని విధంగా గ్రామస్థాయిలోనే సచివాలయ,వాలంటీర్ వ్యవస్థ తీసుకొచ్చి వివక్ష, కరప్షన్ లేకుండా ప్రతి ఇంటికీ సేవలందించాం. దాదావుగా రూ.2.70 లక్షల కోట్లు ఇంటి వద్దకే అందించగలిగాం. ఎప్పుడూ చూడని మార్పులు తీసుకుని రావడమే కాకుండా ఒక విద్య, వ్యవసాయం, వైద్య రంగంలో ఏ పేదవాడు ఎప్పుడూ ఇబ్బంది పడకూడదని, ఎప్పుడూ ఊహించని విధంగా మార్పులు తీసుకొస్తూ పేదవాడికి అండగా నిలబడగలిగాం. మహిళా సాధికారత అంటే ఇది అని ప్రపంచానికి సాటి చెప్పగలిగాం. సామాజిక న్యాయం అంటే ఇది అని ప్రపంచానికి చూపించగలిగాం. మరి ఇన్ని గొప్ప మార్పులు చేసిన తర్వాత, ఇన్ని కోట్ల మందికి మంచి చేసిన తర్వాత ఆ అభిమానం ఏమయిందో, ఆ ఆప్యాయత ఏమయిందో తెలియదు. ఎవరో మోసం చేశారు, ఎవరో అన్యాయం చేశారు అని అనొచ్చు కానీ ఆధారాలు లేవు. ఏం జరిగిందో దేవుడికి తెలుసు. నేనైతే చేయగలిగిందేమీ లేదు.

## నేడు ఢిల్లీకి చంద్రబాబు

# ఎన్డీయే భేటీకి హాజరు..!



**● బాబుకు ప్రత్యేక ఆహ్వానం అందించిన కమలనాథులు ● పవన్ కళ్యాణ్ కూడా హాజరయ్యే అవకాశం**

అమరావతి : కేంద్రంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు చక్రం తిప్పబోతున్నారా? అవుననే సంకేతాలు బలంగా వెలువడుతున్నాయి. ఫలితాలు వెలువడిన వెంటనే కేంద్రంలోని బీజేపీ దూతలు అమరావతిలోని చంద్రబాబు ఇంటికి వచ్చారు. వచ్చిన ఫలితాలపై నేతలంతా చర్చించుకున్నారు. ఢిల్లీలో బుధవారం జరగనున్న ఎన్డీయే సమావేశానికి రావాలని చంద్రబాబును కమలనాథులు ఆహ్వానించినట్టు తెలుస్తోంది. చంద్రబాబుతోపాటు పవన్ కల్యాణ్ కూడా వెళ్తారా? అన్నదే అసలు పాయింట్. ఎందుకంటే జనసేన రెండు ఎంపీ సీట్లను గెలుచుకోనుంది. ఒకటి కాకినాడ, మరొకటి మచిలీపట్నం. కేంద్రంలోని ఏర్పడబోయే ప్రభుత్వంలో జనసేన కీలక కానున్నారు. ఈ క్రమంలో పవన్ కూడా ఢిల్లీకి వెళ్లే ఛాన్స్ ఉందని సమాచారం. మరోవైపు బీజేపీకి పూర్తి మెజార్టీ వస్తుందని సర్వేలు చెప్పాయి. కమలనాథులు వేసిన అంచనాలు అనుగుణంగానే సీట్లు వచ్చాయి. కాకపోతే గెలువు తమదేనంటూ పైకి గుభనంగా వ్యవహరించారు. ఎన్డీయే కూటమి ఇప్పటివరకు 280 సీట్లలో ఆధిక్యం కనబరుస్తోంది. కొన్ని సీట్లను మాత్రమే గెలుచుకుంది. చంద్రబాబు లాంటి మిత్రులు లేకపోతే బీజేపీకి కష్టమని బీజేపీ పెద్దలు ఓ అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది. పరిస్థితి గమనించిన కమలనాథులు చంద్రబాబు ఎన్డీయే కన్వీనర్ పదవి ఇచ్చేందుకు మొగ్గు చూపినట్టు నేషనల్ మీడియాలో వార్తలు జోరందుకున్నాయి. అటు ఇండియా కూటమి కూడా 230 పైచిలుకు స్థానాల్లో లీడ్‌లో ఉంది. ఇక ఇతరులు 18 మంది ఉన్నారు.

## నరసాపురం పార్లమెంటు పరిధిలో

# ఎన్డీఏ కూటమి స్వీప్



**● ఎంపీ స్థానంలో బిజెపి ● 4 అసెంబ్లీ స్థానాల్లో టిడిపి ● 3 అసెంబ్లీ స్థానాల్లో జనసేన జయకేతనం**

ఏలూరు, సూర్య బ్యూరో : 2024 సాధారణ అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో అటు ఏలూరు పార్లమెంటరీ స్థానంలో అన్ని సీట్లు, ఇటు నరసావురం పార్లమెంటరీ స్థానంలో అన్ని సీట్లు, రెండు ఎంపీ సీట్లు తెలుగుదేశం -- జనసేన-- బిజెపి కూటమి ఘన విజయం సాధించింది. ఈనెల నాలుగవ తేదీ మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింవులో ఎన్డీఏ కూటమి తిరుగులేని ఆధిక్యత సాధించింది. 2019లో జరిగిన ఎన్నికల్లో పశ్చిమగోదావరి జిల్లాలో 13 అసెంబ్లీ స్థానాల్లో, ఏలూరు నరసావురం పార్లమెంటరీ స్థానాలను వైసీపీ కైవసం చేసుకుంది. పాలకొల్లు ఓన్లీ అసెంబ్లీ సీట్లు మాత్రమే ఆనాడు తెలుగుదేశం దక్కించుకుంది. కానీ ఐదేళ్ల పరిధిలోనే వైయస్సార్సీపి గత వైభవాన్ని ఘోరంగా కోల్పోయింది. కాగా ఇప్పుడు జరిగిన ఎన్నికల్లో పశ్చిమగోదావరి జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు విజయకేతనం ఎగరవేశారు. నరసావురం ఎంపీ అభ్యర్థిగా బిజెపి నేత భూపతి రాజు శ్రీనివాస వర్మ ఘన విజయం సాధించారు. గతం నుండి ఆనవాయితీగా పలుసార్లు నర్సావురం లోకసభ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకుంది. గతంలో ప్రముఖ సినీ నటుడు యు. కృష్ణంరాజు, గోకరాజు గంగరాజు వంటి వారు బిజెపి ఎంపీలుగా ఎన్నికైన విషయం విధితమే. ఇక భీమవరం నియోజకవర్గం నుండి జనసేన అభ్యర్థి వులపర్తి రామాంజనేయులు 66,974 భారీ ఓట్ల మెజారిటీతో సమీప ప్రత్యర్థి,వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్ పై విజయం సాధించారు. రాష్ట్రంలో అందరి దృష్టి సారించిన ఉండి నియోజకవర్గం లో కూటమి అభ్యర్థి, టిడిపి నేత కనుమూరి రఘురామ కృష్ణంరాజు 56,777 భారీ ఓట్ల మెజార్టీతో సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి పివిఎల్ నరసింహారాజుపై విజయం సాధించారు. ఆచంట నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి పితాని సత్యనారాయణ 26076 ఓట్ల మెజారిటీతో సమీప ప్రత్యర్థి వైసిపి ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీ రంగనాథరాజుపై విజయం సాధించారు. పాలకొల్లు నియోజకవర్గం లో 66881 ఓట్ల భారీ మెజారిటీతో టిడిపి అభ్యర్థి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి గుడాల గోపి పై విజయం సాధించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో జనసేన కుటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ 61510 ఓట్ల భారీ మెజారిటీతో వైసిపి అభ్యర్థి మంత్రి కొట్టు సత్యనారాయణ పై విజయం సాధించారు. తణుకు నియోజకవర్గంలో కూటమి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ 71059 ఓట్ల భారీ మెజారిటీతో సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పై విజయం సాధించారు. నరసావురం నియోజకవర్గంలో కూటమి జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్ 49738 ఓట్ల మెజారిటీతో సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి ముదునూరి ప్రసాద్ రాజు పై విజయం సాధించారు. ఈ విధంగా నరసావురం పార్లమెంటరీ స్థానంలో ఎంపీ స్థానంతో సహా ఏడు అసెంబ్లీ సీట్లలో విజయకేతనం ఎగురవేసింది. దీనితో ఆ పార్టీ నేతల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

## నారా ఫ్యామిలీలో జోష్!



అమరావతి: ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కూటమికే స్పష్టమైన ఆధిక్యం రావడంతో తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు సంబరాలు చేసుకున్నారు. చంద్రబాబు సతీమణి భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్, బాలకృష్ణ సతీమణి వసుంధర, ఇతర కుటుంబ సభ్యులంతా కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా లోకేశ్ తన తల్లి భువనేశ్వరిని ప్రేమగా ముద్దాడారు. చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు విక్టరీ సింబల్ చూపిస్తూ ఫొటోలకు పోజులిచ్చారు. ఇప్పటి వరకు వెల్లడైన ఫలితాల్లో తెదేపా 72 స్థానాల్లో విజయం సాధించింది. మరో 65 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది.



## పంతం నెగ్గించుకున్న చంద్రబాబు : ఆనందోత్సాహాల్లో టీడీపీ శ్రేణులు

అమరావతి : ముఖ్యమంత్రిని అయ్యాకే మళ్లీ సభలో అడుగుపెడతానన్న చంద్రబాబు మరోసారి సీఎం కాబోతుండడంపై టీడీపీ శ్రేణులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నాయి. అసెంబ్లీ సాక్షిగా జరిగిన అవమానానికి బదులుగా ప్రజలు చంద్రబాబును ఆశీర్వదించి మళ్లీ ముఖ్యమంత్రిగా అసెంబ్లీకి పంపిస్తున్నారంటూ గుర్తు చేసుకుంటున్నాయి. ముఖ్యమంత్రిని అయ్యాకే మళ్లీ సభకు వస్తాను తప్ప నాకు ఈ రాజకీయాలు అవసరం లేదు. ఇదొక కౌరవ సభ. ఇది గౌరవ సభ కాదు. ఇలాంటి కౌరవ సభలో నేనుండనని మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నా. మీకు నమస్కారం. ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నా.. నా అవమానం మీరందరూ అర్థం చేసుకుని నిండు మనస్సుతో ఆశీర్వదించమని కోరుతున్నా. ఏపీ అసెంబ్లీలో జరిగిన అవమానంపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలివి. 2021 నవంబర్ 19. ఆ రోజు రైతుల సమస్యలపై అసెంబ్లీలో చర్చ జరుగుతున్న సమయంలో అధికార వైఎస్సార్సీపీ, ప్రతిపక్ష టీడీపీ మధ్య మాటల యుద్ధం సాగింది. తాను మాట్లాడుతుండగా స్పీకర్ మైక్ కట్ చేశారని చంద్రబాబు, ఎమ్మెల్యేలు అసెంబ్లీని బహిష్కరించి బయటకు వచ్చారు. వెంటనే చంద్రబాబు తన ఎమ్మెల్యేలతో సమావేశమైన చంద్రబాబు ఒక్కసారిగా బోరున విలపించారు. అసెంబ్లీలో అధికార పార్టీ సభ్యులు తన భార్యను అవమానించేలా మాట్లాడారని గద్గద స్వరంతో తెలిపారు. తన రాజకీయ జీవితంలో ఏనాడు, ఎవ్వరినీ అవమానించేలా మాట్లాడలేదని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు విర్రవీగలేదని, అధికారం పోయినప్పుడు కుంగిపోలేదని పేర్కొన్నారు. ఎవ్వరి పట్లా అమర్యాదగా ప్రవర్తించలేదు కానీ ఇవ్వాళ నా భార్య గురించి అసెంబ్లీలో వైఎస్సార్సీపీ నాయకులు మాట్లాడిన భాష నీచంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదంతా గమనిస్తుంటే మొరగని కుక్కలేదు.. విమర్శించని నోరు లేదు.. ఇవి రెండూ జరగని ఊరు లేదు.. మనం మన పని చూసుకుంటూ పోతూనే ఉండాలి.. అర్థమైందా రాజా? అని చెప్పిన తమిళ్ సూపర్ స్టార్ రజనీకాంత్ డైలాగ్స్ గుర్తొస్తున్నాయి.

# జగన్ ఓటమికి కారణాలెన్నో

## స్వీయ నిర్ణయాలే శాపంగా మారాయా...?



- తీవ్ర ప్రభావం చూపిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్
- రాజధాని రద్దు నిర్ణయం కూడా నిండా ముంచింది
- వైసీపీ నేతల తిట్ల పురణాం కూడా ఓ కారణంగా మారిందా..?
- అధికారంలోకి వచ్చాక ప్రజలకు దూరమైన జగన్
- ఎన్నికలకు ముందు జనంలోకి వెళ్లినా దక్కని విశ్వసనీయత

(సూర్య-పొలిటికల్ బ్యూరో) : వైనాట్ 175 అన్న నినాదంతో ఎన్నికలకు వెళ్లిన జగన్ కు రెండోసారి అధికారం ఖాయమన్న సంకేతాలు అనేక సర్వే సంస్థలు ఇచ్చాయి. కానీ చాపకింద నీరులా పారుతున్న వ్యతిరేకతను పసిగట్టడంలో వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి విఫలమైనట్లు స్పష్టంగా కనిపిస్తోంది. జగన్ ఓటమికి ముఖ్యంగా ఆయన తీసుకొన్న స్వీయ నిర్ణయాలే కారణమన్న వాదన తాజాగా తెరపైకి వస్తోంది. జగన్ స్వీయ నిర్ణయాలు వైసీపీ ఓటమికి ప్రధాన కారణమైతే వైసీపీ నేతల తీరు, వారి తిట్ల పురణం కూడా మరో కారణంగా తెలుస్తోంది. ఇదిలావుంటే తాజాగా వెల్లడవుతున్న ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి అద్భుత విజయం సొంతం చేసుకొంది. జిల్లాలకు జిల్లాలే టీడీపీ నాయకత్వంలోని కూటమి క్లీన్ స్వీప్ చేసేసింది. వైఎస్ జగన్ ఆధ్వర్యంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘోర పరాభవాన్ని మూటకట్టుకుంది. కేవలం 15 స్థానాలకు పరిమితమైంది (ఫలితాలు వెల్లడయ్యేవరకు). తెలుగుదేశం పార్టీ 134, జనసేన 20, బీజేపీ 7 స్థానాలతో ముందంజలో ఉన్నాయి. గత ఎన్నికల్లో 151 సీట్లతో ఘన విజయాన్ని అందుకున్న వైసీపీ ఐదు సంవత్సరాలు పూర్తయ్యేసరికి అదేస్థాయిలో పరాభవాన్ని మూటకట్టుకుంది. దీనికి కారణం కేవలం వైఎస్ జగన్ అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**శాపంగా మారిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్...?**

ఎన్నికలకు ముందు జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రభావం ఈ ఎన్నికల్లో ప్రధానంగా చూపింది. ఈ చట్టం ద్వారా ప్రజల వ్యక్తిగత ఆస్తులు ప్రభుత్వం చేతుల్లోకి వెళ్తాయన్న టీడీపీ ప్రచారం జనంలోకి బాగా ఎక్కింది. దీంతో ఈ చట్టం కూడా జగన్ ఓటమికి కారణమైన వాటిలో ప్రధానంగా చెప్పవచ్చు. వీటితోపాటు మూడు రాజధానుల పేరుతో ఏపీకి రాజధాని లేకుండా చేయడంతోపాటు ప్రజావేదిక కూలగొట్టడంతో తన విధ్వంసాన్ని ప్రారంభించిన వైఎస్ జగన్ ప్రభుత్వ సలహాదారులను ఏర్పాటు చేసుకున్నప్పటికీ ఎవరి సలహాలను స్వీకరించలేదు. తన నిర్ణయాలు తానే తీసుకున్నారు. ముఖ్యమంత్రి హోదాలో అమలు పరిచేలా చూశారు. అందుకు అన్ని వ్యవస్థలను ఉపయోగించుకున్నారు. రాష్ట్రానికి కీలకమైన వ్యవస్థ అయిన రాజధానిని నిర్మించకుండా మూడు రాజధా నులంటూ దక్షిణాఫ్రికా మోడల్ ను చెప్పి ఐదు సంవత్స రాలు కాలక్షేపం చేశారు. ఈ ఐదు సంవత్సరాల్లో అమరా వతి రైతులను ఒక్కసారి కూడా కలవకుండా అహంకార పూరితంగా వ్యవహరించారనే విమర్శ వై.ఎస్.జగన్ పై ఉంది. పోలీసు వ్యవస్థను ప్రతిపక్షాలను వేధించేందుకు, తనకు ఇష్టంలేనివారిపై కేసులు పెట్టేందుకు, చివరకు వాట్సాప్ లో చిన్న మెసేజ్ పెట్టుకున్న ప్రజలను కూడా అరెస్ట్ చేయించి భయపెట్టించేందుకు వెనకాడలేదు జగన్ ప్రభుత్వం. ప్రజాస్వామ్యంలో ఆ భయమే ఓటమికి దారితీసేలా చేసింది. ఎక్కడెక్కడి నుంచో వచ్చిన ప్రజలు తమ ఆశలను, ఆకాంక్షలను చిదిమేసిన వైఎస్ జగన్ కు వ్యతిరేకంగా ఓటును ఈవీఎంలో బలంగా నొక్కారు. జగన్ ఓటమికి మరో ప్రధాన కారణం ఆయన తీసుకొచ్చిన మద్యం పాలసీ కూడా అని చెప్పవచ్చు. అధిక ధరలకు మద్యం అమ్మకాలు సాగడం, అప్పటికప్పుడు తయారై ప్రాణాలను హరించే నాసిరకం మద్యాన్ని ప్రభుత్వ మద్యం దుకాణాలద్వారా అమ్మించడం, డిజిటల్ యుగంలో కూడా చేతికి డబ్బులే తీసుకోవడం, ఇసుక దోపిడీ, మంత్రులు, ఎమ్మెల్యేల నోటి దూల వ్యాఖ్యలు, చంద్రబాబుతో సహా ప్రతిపక్ష నేతలను కేసుల పేరుతో అరెస్ట్ చేయించడం, రాష్ట్రానికి హోదా కానీ, ప్రత్యేక నిధులను కానీ తీసుకురాకుండా కేంద్రంతో తన కేసుల విషయంలో లాలూచీ పడటంలాంటి కారణాలెన్నో స్వయంకృతాపరాధంగా మారాయి. జగన్ సీఎం అయ్యాక బటన్ నొక్కే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చారో తప్ప జనంతో దూరం పెంచుకొన్నారని స్పష్టంగా తేలింది. ఎన్నిలకు ముందు బస్సు యాత్ర పేరుతో జనంలోకి విస్తృతంగా వెళ్లినా ఆయన ప్రజా విశ్వాసాన్ని మాత్రం చూరగొనలేక పోయారు. ఇలా.. ఎన్నో కారణాలే చివరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కాస్తా మాజీ ముఖ్యమంత్రిని చేశాయి.

# ఫలించిన కేకే సర్వే




- ప్రఖ్యాత సంస్థల సర్వేలు తలకిందులు
- ప్రజా నాడిని కరెక్ట్ గా పట్టిన ఒక్కే ఒక్కడు కేకే
- ఏపీ ఫలితాలతో ట్రెండ్‌గా మారిన కేకే సర్వే

(సూర్య-పొలిటికల్ బ్యూరో) : ఎన్నికల నోటి ఫికేషన్ రాకముందు నుంచి వైసీపీదే ఏపీలో హవా అని రాష్ట్రంతోపాటు దేశంలోని ప్రఖ్యాత సర్వే సంస్థలన్నీ ఢంకా కొట్టి మరీ ప్రకటించాయి. ఇదే నిజమన్నట్లుగా వైసీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి వైనాట్ 175 అన్న నినాదం ఎత్తుకొన్నారు. గతంలో 151 ఎమ్మెల్యే 22 ఎంపీ సీట్లను గెలుచుకొని ఈ సారి ఆ మార్క్ ను కూడా దాటుతామన్న ధీమాతో వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు వెళ్లారు. ఎన్నికలు మిగిశాఖ కూడా పలు సంస్థల ఎగ్జిట్ పోల్స్ లీక్ అయ్యాయి. వాటిలో కూడా వైసీపీదే అధికారం అన్నట్లుగా వచ్చింది. క్రెడిబిలిటీ ఉన్న పలు సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెల్లడించాయి! ఇందులో భాగంగా... మళ్లీ జగనే అనే విషయాన్ని స్పష్టంగా చెప్పాయి. ఇందులో భాగంగా... రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ మంచి క్రెడిబిలిటీ సంపాదించుకున్న పలు సర్వే సంస్థలు ఏపీలో మరోసారి వైసీపీ ప్రభుత్వమే వస్తుందనే విషయాన్ని తమ ఎగ్జిట్ పోల్ ఫలితాల ద్వారా వెల్లడించాయి. ఇందులో భాగంగా... ప్రధానంగా ఆరా మస్తాన్ సర్వే... ఏపీలో వైఎస్సార్సీపీకి 94 నుంచి 104 అసెంబ్లీ స్థానాలు వస్తాయని.. అంతకంటే ఎక్కువ రావొచ్చు కానీ తక్కువ రావని తెలిపింది. దీంతో... ఏపీలో మళ్లీ జగనే అనే మాటకు మరింత బలం చేకూరిందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో... పార్థ చాణక్య (110 - 120) వైసీపీ గెలువును మరింత బలంగా చెప్పగా.. అగ్ని వీర్ సంస్థ ఈసారి వైసీపీ 124 - 128, పోల్ స్ట్రాటజీ 115 - 125 సీట్లు వచ్చే అవకాశం ఉందని స్పష్టం చేశాయి! ఇదే క్రమంలో... ఆత్మ సాక్షి (98 - 116), రేస్ (117 - 128), ఆపరేషన్ చాణక్య (95 - 102), పోల్ లేబొరేటరీ (108), జన్ మత్ పోల్స్ (95 - 103), సీపీఎస్ (97 - 108), భారత్ పొలిటికల్ సర్వే (149) మొదలైన సర్వే సంస్థలు.. ఏపీలో ఓటర్లు మరోసారి రావాలి జగన్ - కావాలి జగన్ అంటున్నారని తమ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వచ్చాయి. కానీ తీరా ఫలితాలొచ్చాక ఏపీలో ఎవరూ కూటమి సునామీని ఊహించలేదు. కానీ కేకే సర్వే మాత్రం కూటమి ఏకపక్ష విజయాన్ని నూటికి నూరు శాతం అంచనా వేసింది. ఎవరూ ఊహించని స్థాయిలో కూటమి ఏకంగా 160 సీట్లకు పైగా సాధిస్తుందని కేకే సర్వే మాత్రమే అంచనా వేసింది. పలు జాతీయ, లోకల్ సర్వేలకు భిన్నంగా కేకే సర్వే వేసిన అంచనా నూటికి నూరుపాళ్లు నిజమైంది. ఈసారి ఏపీ అసెంబ్లీ ఎన్నికలపై వెలువడినన్ని ఎగ్జిట్ పోల్స్ గతంలో ఎప్పుడూ లేవు. గత ఎన్నికల్లో ఫలితాల్ని కచ్చితంగా ఊహించిన వారిలో సీపీఎస్, వీడీపీ అసోసియేట్స్ వంటి సంస్థలు ఈసారి ఎగ్జిట్ పోల్స్ వెల్లడించలేదు. అదే సమయంలో గతంలో కచ్చితమైన ఫలితాలు ఇచ్చిన ఆరా మస్తాన్ వంటి వారు కూడా వైసీపీ విజయం సాధిస్తుందని తేల్చేసారు.

ఇలాంటి పరిస్థితుల్లో కేకే సర్వే హైదరాబాద్ నుంచి ఇచ్చిన ఎగ్జిట్ పోల్ సంచలనంగా మారింది. ఈసారి ఎన్నికల్లో టీడీపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి భారీ విజయం సాధిస్తుందని కేకే సర్వే అంచనా వేసింది. మొత్తం 175 సీట్లలో వైసీపీ కేవలం 14 సీట్లకు పరిమితం అవుతుందని కేకే సర్వే అంచనా వేసింది.

# పడ్డ చోటే పైకెగసిన కెరటం!

- మంగళగిరిలో లోకేశ్ జోరు
- భారీ ఆధిక్యతతో గెలుపు
- 38 ఎనిమిదేళ్లలో తొలిసారి టిడిపి గెలుపు

మంగళగిరి : క్రమంగా వెలువడుతున్న ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కూటమి పార్టీలు తమ ప్రతాపం చూవుతున్నాయి. ముఖ్యంగా టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు దాదావు 150కి పైగా స్థానాల్లో దూసుకుపోతున్నారు. అధికార పార్టీ అయిన వైఎస్ఆర్ సీపీ మాత్రం 20 స్థానాలకే పరిమితం అయింది. ఏపీలో హాట్ టాపిక్ గా ఉన్న నియోజకవర్గాల్లో మంగళగిరి నియోజకవర్గం కూడా ఒకటిగా ఉన్న సంగతి తెలిసిందే. ఇక్కడ టీడీపీ అగ్ర నేత నారా లోకేశ్ గత 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు మాత్రం లోకేశ్ భారీ మెజారిటీతో దూసుకుపోతున్నారు.

2019 ఎన్నికల్లో నారా లోకేశ్ ఇక్కడి నుంచే పోటీ చేసి 5,337 ఓట్ల తేడాతో ఓడిపోయారు. వైసీపీ అభ్యర్థి ఆళ్ల రామకృష్ణా రెడ్డి గెలిచారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా గంజి చిరంజీవి పోటీ చేశారు. అప్పుడు వైసీపీ అభ్యర్థి ఆళ్ల రామకృష్ణారెడ్డి కేవలం 12 ఓట్లతో మాత్రమే గెలిచారు. అయితే, గత ఎన్నికల్లో నారా లోకేశ్ మంగళగిరిలో ఓడిపోయి భారీ అపవాదు మూటగట్టుకున్నారు.

అసలు మంగళగిరి నుంచి నారా లోకేశ్ పోటీ చేయడమే అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే ఈ నియోజకవర్గం గతంలో కాంగ్రెస్ కు కంచుకోట కాగా, తర్వాత వరుసగా వైఎస్ఆర్ సీపీ గెలుస్తూ వచ్చింది. మంగళగిరి చరిత్రలో టీడీపీ కేవలం రెండుసార్లు మాత్రమే గెలిచింది. అది కూడా టీడీపీ స్థాపించిన కొత్తలో 1983, 1985 ఎన్నికల్లో మాత్రమే టీడీపీ గెలిచింది. అక్కడ కమ్యూనిస్టుల ప్రభావం అధికం కావడంతో.. ఆ సీటును టీడీపీ కమ్యూనిస్టులకే కేటాయిస్తూ వచ్చింది. అలాంటిది 35 ఏళ్ల తర్వాత మంగళగిరిలో టీడీపీ పోటీ చేయడం.. అందులోనూ నారా లోకేశ్ బరిలో ఉన్నప్పటికీ తొలి ఎన్నికల్లోనే ఓటమి ఎదురైంది.

అయితే, గత ఎన్నికల్లో లోకేశ్ ఓడిపోయినప్పటికీ మంగళగిరిని ఏనాడూ వీడలేదు. పట్టుదలతో ఆ నియోజకవర్గంలోనే తిరిగారు. ప్రజలకు అందుబాటులో ఉంటూనే వారి సమస్యల్లో పాలు పంచుకున్నారు. అమరావతిని అన్యాయం చేసిన సందర్భంలోనూ మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు మద్దతుగా నిలిచారు. ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. అందుకే మంగళగిరి ఫలితంపై మొదటి నుంచి ఉత్కంఠ నెలకొంది. ఓట్ల లెక్కింపు ప్రారంభం అయినప్పటి నుంచి మంగళగిరి ఫలితం నారా లోకేశ్ కు అనుకూలంగా కొనసాగింది.

గత అయిదేళ్లుగా వేలాది మందికి చేయూతనిచ్చారు. మహిళలకు స్వయం ఉపాధి శిక్షణతో పాటు కుట్టుమిషన్లు అందించారు. తాగునీటికి ఇబ్బంది పడుతున్నామంటే ట్యాంకర్లు ఏర్పాటుచేశారు. 29 సంక్షేమ పథకాలను అయిదు సంవత్సరాలుగా సొంత నిధులతో అమలుచేశారు. ఐదేళ్లుగా మంగళగిరి ప్రజల కష్టసుఖాలన్నింటిలోనూ నారా లోకేశ్ పాలుపంచుకున్నారు. తన కుటుంబసభ్యుల్లా భావించి మంగళగిరి ప్రజలకు సేవలందించారు. అధికారంలో లేకపోయినా కూడా మంగళగిరి చేనేత కార్మికుల జీవితాల్లో మార్పుని తీసుకొచ్చారు. మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా చేసేందుకు అనునిత్యం తపించారు.


అమరావతిలో 39 సంవత్సరాల తర్వాత టీడీపీ మంగళగిరిలో విజయం దిశగా దూసుకెళ్తోంది. 1985లో టీడీపీ తరఫున కోటేశ్వరరావు గెలిచారు. 12వ రౌండ్ ముగిసే సరికి మంగళగిరిలో 51వేల ఓట్ల మెజార్టీతో లోకేశ్ కొనసాగుతున్నారు. లోకేశ్ పాత రికార్డులన్నీ తిరగరాస్తున్నారు. పేదరికం లేని మంగళగిరి కోసం: పేదరికం లేని మంగళగిరి కోసం యువనేత నారా లోకేశ్ నిత్యం కృషి చేశారు. తన సేవా హృదయంతో మంగళగిరి ప్రజల హృదయాలను నారా లోకేశ్ గెలుచుకున్నారు. మంగళగిరి ప్రజలు లోకేశ్పై ఎంతగానే ప్రేమ, అభిమానం చూపారు. ఈ ఎన్నికల్లో మరిచిపోలేని విజయాన్ని అందించారు.

**లోకేశ్ ఎక్కడున్నా మనసంతా మంగళగిరిలోనే :** అధికారంలో లేకపోయినా




మంగళగిరి నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నారు. యువగళం పాదయాత్ర ప్రారంభించక ముందే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పాదయాత్ర చేశారు. ప్రతి ఒక్క గడపకు వెళ్లి నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. మంగళగిరి ప్రజలను నారా లోకేశ్ నా కుటుంబసభ్యులుగా భావించారు. యువగళం పాదయాత్రలో ఉన్నప్పుడు కూడా నియోజకవర్గం నుంచి ఎవరు వచ్చినా వారి సమస్యలు తెసుకుని పరిష్కరించారు. ఒక వ్యక్తిగానే ఎంతో అభివృద్ధి చేసిన లోకేశ్ను శాసనసభకు పంపాలని మంగళగిరి నియోజకవర్గ ప్రజలు నిర్ణయించుకున్నారు. మంగళగిరిని దేశంలోనే నెంబర్ వన్గా తీర్చిదిద్ది, పేదరికం లేని మంగళగిరిని చూడాలన్నదే తన సంకల్పమని గతంలోనే లోకేశ్ స్పష్టం చేశారు.

## జూన్ 9న అమరావతిలో చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం



అమరావతి... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 9వ తేదీన రాజధాని అమరావతి ప్రాంతంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నవ్యాంధ్ర రాజధానిగా అమరావతిని చంద్రబాబు ప్రకటించిన విషయం తెల్సిందే. గత ఐదేళ్ళుగా ఆ ప్రాంతాన్ని వైకాపా ప్రభుత్వం పక్కన బెట్టేసింది. ఇవుడు ఆ ప్రాంత వాసులకు, రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు భరోసా కల్పించేందుకు వీలుగా అమరావతి ప్రాంతంలోనే చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేసేందుకు నిర్ణయించుకున్నారు. మంగళవారం ఉదయం నుంచి వెలువడుతున్న అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి సునామీ సృష్టించిన విషయం తెల్సిందే. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఒక్కటే ఏకంగా 135కి పైగా సీట్లలో ఆధిక్యం ప్రదర్శించింది. అలాగే, జనసేన పార్టీ 21 స్థానాల్లో పోటీ చేయగా, 21 చోట్ల, పది స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ ఎనిమిది చోట్ల గెలువు దక్కించుకుంది. మరోవైపు, ఎన్నికల ఫలితాల్లో టీడీపీ కూటమికి అనుకూలంగా ఉండటంతో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు భద్రతను పెంచారు. అలాగే, మంగళగిరిలోని ఆ పార్టీ ప్రధాన కార్యాలయానికి కూడా పోలీసులు భద్రతను పెంచారు. అదేవిధంగా మంగళగిరిలో ఉన్న జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద కూడా పోలీసులను అధిక సంఖ్యలో మొహరించి, ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు కూడా భద్రతను పెంచారు.

## వైఎస్ జగన్ చెప్పినట్లే దేశం మొత్తం ఏపీ వైపు చూసిందిగా!



అమరావతి... అవును.. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పినట్లుగా యావత్ దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైవు చూసింది..! అదేంటి ఘోరాతి ఘోరంగా వైసీపీ ఓడిపోయింది కదా.. ఇక చూడటమేంటి..? ఇదేం విడ్డూరమనే సందేహాలు వచ్చాయ్ కదా..! అక్కడికే వస్తున్నా ఆగండి..! ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు ముగిసిన తర్వాత వైసీపీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన ఐప్యాక్ టీమ్‌ను అభినందించడానికి వైఎస్ జగన్ ఆఫీసుకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సమావేశంలో మాట్లాడిన జగన్.. మనం గెలుస్తున్నాం.. ఎంతలా అంటే దేశం మొత్తం మన ఆంధ్రప్రదేశ్ వైవు చూసేలా ఎన్నికల ఫలితాలు ఉంటాయి. ఇక పీకే (ప్రశాంత్ కిషోర్) మాటలు మనం పట్టించుకోనక్కర్లేదు అని చెప్పుకొచ్చారు. అది కూడా బల్లగుద్ది మరీ జగన్ పదే పదే చెప్పారు. ఇక అధినేతే చెప్పాక మనదేముంది అని మంత్రులు, అభ్యర్థులు ఎంత హడావుడి చేశారో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. వైసీపీ కార్యకర్తలు అయితే సోషల్ మీడియా వేదికగా జగన్ మాటలను పట్టుకుని సినిమా రేంజిలో గ్రాఫిక్స్, డైలాగ్స్ జోడించి నానా రచ్చ రచ్చే చేశారు. సీన్ కట్ చేస్తే అట్టర్ ప్లాప్!

**అవును దేశం చూసిందిగా!**

వైఎస్ జగన్ అన్నట్లుగానే దేశం మొత్తం ఏపీ వైపే చూసింది.. ఎలాగంటే ఇంత ఘోరాతి ఘోరంగా పార్టీ ఓడిపోయిందేంటి..? అని దేశమంతా చూసింది. జగన్ అనుకోవడం.. ఇలా జరిగిపోవడం ఇది కూడా దేవుడి స్క్రిప్టేనేమో సుమీ!. వాస్తవానికి జగన్ ఈ మాట అన్నప్పుడే భారతదేశం సంగతి అటుంచి.. తెలుగుదేశం సంగతి చూడండి అని పెద్ద ఎత్తునే కౌంటర్లు వచ్చాయి. ఇప్పుడు అటు దేశం.. ఇటు తెలుగు దేశం రెండూ ఏపీవైవు గట్టిగానే చూశాయ్. చూశారుగా.. ఇదీ దేశం మొత్తం ఏపీ వైవు చూడటమంటే.. అర్థమైందా రాజా!

## రుషికొండ ప్యాలస్‌పై పసుపు జెండా రెపరెప



విశాఖపట్నం : రుషికొండపై తెలుగుదేశం జెండా! జగన్ రెండోసారి అధికారంలోకి వచ్చాక విశాఖ రాజధానిగా రిషికొండ నుంచే పాలన చేస్తారనే సంకేతాలు ఇచ్చిన వైఎసా ర్సీపీ నేతలు రిషికొండపై నుంచే తన పాలన ఉండాలని ఎంతో ముచ్చ టపడ్డారు. ఆది నుంచి రిషికొండపై రహస్యంగా కార్యకలపాలను కొనసా గించిన జగన్ సర్కార్ చివరికి హై కోర్టును కూడా తప్పుదారి పట్టించారనే టీడీపీ శ్రేణులు ఆరోపించాయి. రిషికొండపై నిర్మాణాల కోసం వందల కోట్లు ఖర్చు చేశారు. ఉన్నతాధికారులు సైతం ఈ నిర్మాణాల్లో అత్యుత్సాహం చూపారని, కోర్టును తప్పుదోవ పట్టించారనే ఆరోపణలున్నాయి. విశాఖ నగరంలో సముద్ర తీరానికి ఆనుకొని ఎంతో సుందరంగా కనిపించే రుషికొండ ప్రస్తుత పరిస్థితి చూసి ప్రకృతి ప్రేమికులు అయ్యో! అంటున్నారు. చుట్టూ తవ్వేసిన తీరుపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా అయితే విహంగ వీక్షణంలో ఈ ప్రాంతం కనువిందు చేస్తుంది. విమాన ప్రయాణికులు పైనుంచి ఈ ప్రాంతాన్ని తిలకిస్తూ విశాఖ సొబగులకు ముగ్ధులవుతారు. ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పర్యాటక వునరుద్ధరణ ప్రాజెక్టులో భాగంగా కొండ చుట్టూ తవ్వేసి పైభాగం వదిలారు. దీంతో రుషికొండ కళా విహీనంగా కనిస్తోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. విమాన ప్రయాణికుడొకరు తీసిన ఈ చిత్రం అక్కడి పరిస్థితికి అద్దం పడుతోంది.

AN INVESTOR EDUCATION AND AWARENESS INITIATIVE

Do join us to learn more about Mutual Funds.

Date and Venue:

Saturday, 8th June 2024; 5:00 p.m. onwards.
at Marigold Hotel, 7-1-25, Ameerpet Road, Leelanagar, Begumpet, Hyderabad - 500 016, Telangana.
For registration, please contact: Sarode Nagaraju, Mobile: 97001 04401.
Registration is compulsory.
The registration time will be from 9:30 am to 4:00 pm.
No walk-ins will be allowed.

Azadi Ka Amrit Mahotsav
HDFC MUTUAL FUND
BHAROSA APNO KA
An Investor Education and Awareness Initiative

Visit https://www.hdfcfund.com/information/key-know-how to know more about the process to complete a one-time Know Your Customer (KYC) requirement to invest in Mutual Funds. Investors should only deal with registered Mutual Funds, details of which can be verified on the SEBI website (www.sebi.gov.in/intermediaries.html). For any queries, complaints & grievance redressal, investors may reach out to the AMCs and / or Investor Relations Officers. Additionally, investors may also lodge complaints directly with the AMCs, if they are unsatisfied with the resolutions given by AMCs they may raise complaint through the SCORES portal on https://scores.gov.in. SCORES portal facilitates investors to lodge complaint online with SEBI and subsequently view its status. In case the investor is not satisfied with the resolution of the complaints raised directly with the AMCs or through the SCORES portal, they may file any complaint on the Smart ODR on https://smartodr.in/login.

Mutual Fund investments are subject to market risks, read all scheme related documents carefully.

సూర్య
హైదరాబాద్
బుధవారం
5 జూన్ 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

యేల్ యూనివర్సిటీ ప్రకటించిన ఎన్విరాన్మెంట్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ లో మొత్తం 180 దేశాలలో మనదేశం 176వ స్థానంలో ఉంది. మొదటి స్థానం ఎస్టోనియా, చివరిగా వియత్నాం దేశాలు ఉన్నాయి. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకుంటారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం 20 24 యొక్క థీమ్ 'భూ పునరుద్ధరణ, ఎడారీకరణ మరియు కరు వును తట్టుకోవడం' మన చుట్టూ ఉండే జీవులు, నిర్జీవులను అవి ఉండే ప్రదేశాలను కలిపి పర్యావరణం అంటారు.ఇందులో జీవు లతో పాటు జీవం లేని నేల,నీరు, సూర్యున్నుంచి వచ్చే కాంతి, గాలి, వాతావరణం ప్రధాన భాగాలు.మానవ కార్యకలాపాలు వా తావరణ వైవిధ్యాల వల్ల ఏర్పడే నేల క్షీణత, ఎడారీకరణ, కరువు అన్ని ప్రాంతాల వారిని ప్రభావితం చేసే నిశ్శబ్ద సంక్షోభం. నేల దాని స్వాభావిక లక్షణాన్ని కోల్పోవడాన్ని నేల క్షీణత అని చెప్పొ చ్చు. సారవంతమైన భూమి ఏ పంటలూ పండడానికి వీలు లేకుండా పోవడాన్ని ఎడారీకరణ అంటారు. ఒక ప్రాంతంలో ఎక్కు వకాలం

## పర్యావరణ నష్టం నిశ్శబ్ద సంక్షోభం

వర్షాలు కురవకపోవడం వలన ఆ ప్రాంతంలో పండ వలసిన పంటలు పండకపోయే స్థితిని కరువు అని అంటారు. యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ టు కంబాట్ డెసర్టిఫికేషన్ డేటా ప్రకారం 2015 నుండి 2019 మధ్యలో ప్రపంచం ప్రతి సంవ త్సరం కనీసం 100 మిలియన్ హెక్టార్ల (మి.హె) ఉత్పాదక భూమిని కోల్పోయింది. మనదేశంలో 2015 నుండి 2019 మ ధ్యలో 30.51 మి.హె క్షీణించింది. 2015 లో 4.42 శాతంగా ఉన్న ఇది 2019 నాటికి 9.45 శాతానికి పెరిగింది. 25 అక్టోబర్ 2023 నాటికి 25.1 కోట్ల మంది భూమి క్షీణత బారిన పడ్డారు. 2015 నుండి 2018 వరకు 85.44 కోట్ల మంది కరువు బారిన పడ్డారు.ప్రపంచవ్యాప్తంగా మానవ జీవనానికి అవసరమయ్యే మొ త్తం సారవంతమైన భూములలో 1.6 బిలియన్ హెక్టార్లలో నేలక్షీ ణతకు గురై 3.2 బిలియన్ల మందిమీద ఋణాత్మక ప్రభావాన్ని చూపుతున్న కారణాన్న నేల పునరుద్ధరణ చాలా అవసరం. నేల క్షీణతకు నిలకడలేని వ్యవసాయ అటవీ పద్ధతులు, పట్టణ విస్తరణ, మౌలిక సదు పాయాల అభివృద్ధి ,వెలికితీత పరిశ్రమలు కారణాలు. దీనిని నివారిస్తే 2030 నాటికి గ్లోబల్ వార్మింగ్ను రెండు డిగ్రీల సెల్సియస్లకు తగ్గిం చవచ్చు. దీని వలన ప్రతి సంవ త్సరం మూడు బిలియన్ టన్నుల వాతావరణ కార్బన్ను నేలలోకి పంపించవచ్చు. పర్యావరణ వ్యవస్థలను రక్షించడానికి, ఆర్థికాభివృద్ధిని సృష్టించడానికి, వరదలు వంటి ప్రకృతి వైపరీ త్యాలు రాకుండా ఆహార సరఫరాలను మెరుగు పరచడానికి నేల పునరుద్ధరణ అవసరం. చెట్లు నాటడం, పంటమార్పిడి, నీటి నిలు వ కాలువలు నిర్మించడం, సేంద్రీయ ఎరువులు, వాడడం వలన భూ పునరుద్ధరణ జరుగుతుంది. పునరుద్ధరణలో మట్టి నష్టాన్ని నివారించడం కీలకమైన భాగం. ఇప్పటి వరకు 115 దేశాలు భూ పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నాయి. ఒక మిలియన్ హెక్టార్ల నేలా మరియు అటవీ నిర్మూలనను పునరుద్ధరణ చేశారు.కరువు వారాల నుండి సంవత్సరాల వ్యవధిలో నీటి లభ్యత గణనీయంగా తగ్గిన ప్పుడు ఎక్కడైనా రావచ్చు. కరువు స్థిరమైన అభివృద్ధికి అడ్డంకి. 2000 సం.నుండి 29 శాతం పెరిగాయి. యుయన్ కన్వెన్షన్ టు కంబాట్ డెసర్టిఫికేషన్ యొక్క 2022 నివేదిక. 2050 నాటికి కరు వులు ప్రపంచ జనాభాలో మూడొంతుల మందిని ప్రభావితం చే యవచ్చని తెలిపింది. 4.8 నుండి 5.7 బిలియన్ల మంది ప్రజలు ప్రతి సంవత్సరం కనీసం ఒక నెలపాటు నీటి కొరత ఉన్న ప్రాంతా ల్లో నివసిస్తారని అంచనా వేసింది. నీటి కొరత, క్షీణిస్తున్న పంట ఉత్పాదకత, సముద్ర మట్టం పెరుగుదల, అధిక జనాభా వంటి ఇతర అంశాలతో పాటు కరువు కారణంగా 2050 నాటికి 216 మిలియన్ల మంది ప్రజలు వలస వెళ్లవలసి వస్తుందని తెలిపింది. ఇది నెమ్మదిగా ప్రారంభమయ్యే విపత్తు. అవపాతం లేకపోవడం వల్ల నీటి కొరత ఏర్పడుతుంది. కరువు ఆరోగ్యం, వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థలు, ఇంధనం మరియు పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మన దేశంలో 21% ప్రాంతంలో ఏటా 700 మి.మీ కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుంది, అటువంటి ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా మారుస్తుంది. మొత్తం కరువు ప్రదేశంలో విపరీతమైన కరువు గల వారు దాదాపు 12 శాతంగా ఉన్నారు. గుజరాత్, పశ్చిమ ఉత్తర ప్రదేశ్, వాయువ్య మధ్యప్రదేశ్, పశ్చిమ రాజస్థాన్లు ఇందులో ఉన్నాయి. తీవ్రమైన కరువు 42% విస్తరించి ఉంది. ఇందులో ఆంధ్రప్రదేశ్లోని రాయలసీమ, మహారాష్ట్రలోని మరాఠ్వాడా విదర్భలోని కొన్ని ప్రాంతాలున్నాయి. దాదాపు 46% పైగా మితమైన కరువు ఉంది. మధ్య ఉత్తర మధ్యప్రదేశ్, ఛోటా నాగ్పూర్, ఒడిషా, జమ్మూ మరియు కాశ్మీర్, మధ్య తూర్పు తమిళనాడులు ఇందులో ఉన్నాయి. అతిగా మేపడం, నిలకడలేని వ్యవసాయ పద్ధతులు వంటి కారకాలు మన ప్రపంచంలోని పొడి భూములను ఎడారులుగా మారుస్తున్నాయి.వృక్షసంపద ఉత్పాదకత క్షీణించడం, వ్యవసాయ ఉత్పాదకత తగ్గడం, జీవవైవిధ్య నష్టం అనేది ఎడారీకరణ లక్షణం. ప్రపంచంలో గత దశాబ్దాలలో ఎడారీకరణ తీవ్రత గతం కంటె సుమారు 35 రెట్లు పెరిగింది. మన దేశంలో అహ్మదాబాద్లోని భారత స్పేస్ అప్లికేషన్ సెంటర్ ఎడారీకరణ, భూ సార క్షీణత అట్లాస్ను రూపొందించింది. దీని ప్రకారం దేశంలో భూసార క్షీణత, ఎడారీకరణ సుమారు 97.84 మిలియన్ హెక్టార్లుగా తేలింది. పర్యావరణ అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం మనదేశం తన భూమిలో దాదాపు 32% క్షీణత, 25% ఎడారీకరణకు గురవుతోంది. కాలుష్యం, వ్యర్థాలు, రసాయనిక ఎరువులు పురుగుమందుల వినియోగం లాంటి పేలవమైన వ్యవసాయ పద్ధతులు ఎడారీకరణకు దారితీస్తాయి. మన దేశంలో 1988 నాటి జాతీయ అటవీ విధానం లక్ష్యంగా మొక్కలను నాటడం, అడవుల విస్తీర్ణం పెంపు ద్వారా ఎడారీకరణను ఎదుర్కొవడం జరుగుతోంది. 20 21%-%22 మధ్య 18.94 మి.హెక్టార్ల అటవీ పెంపకం జరిగింది. జాతీయ తీర ప్రాంత మిషన్ ద్వారా మడ అడవులు, పగడపు దిబ్బలను పరిరక్షించుతున్నారు. మన దేశంలో ఎడారీకరణకు ప్రధాన కారకాలు ఉపాంత భూముల్లో సాగును విస్తరించడం, సరిపడని నేల, నీటి సం రక్షణ చర్యలు, ఇంటెన్సివ్ పంట విధానాలు, పేలవమైన నీటిపారుదల నిర్వహణ, భూగర్భజలాలను అతిగా వినియోగించుకోవడం. వాతావరణ మార్పు, అటవీ నిర్మూలన, అతిగా మేపడం, నిలకడలేని వ్యవసాయ పద్ధతులు వంటి కారకాలు పొడి భూములను ఎడారులుగా మారుస్తు న్నాయి.ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 3.2 బిలియన్ల ప్రజలు లేదా జనాభాలో 40 శాతం మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావితం అవుతారు. ఇది పేదరికం, ఆహార అభద్రత, నీటి కొరత, అనారోగ్యాల కు దారితీస్తాయి. ఇవి ప్రజల్లో ఆర్థిక అసమానతలును పెంచుతాయి. చాలా మంది వలస పోతారు. జీవవైవిధ్యం, నీటి వనరులు, వృక్షసం పదకు నష్టం కలిగిస్తుంది. 2040 నాటికి ఆహార ధరలు 30 శాతం వరకు పెరిగే అవకాశం ఉంటుంది. పంటలకు అత్యంత తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తాయి. అన్ని వ్యవస్థలను విచ్ఛిన్నం చేస్తుంది. మంచినీటి పర్యావరణ వ్యవస్థలు,జలవనరులు క్షీణించి పంటలను పండించడం, పశువులను పెంచడం కష్టతరం చేస్తుంది.

# జైలుకెళ్తే సీఎం ఖాయమా?

● జగన్, రేవంత్, బాబులు జైలుకొచ్చి సిఎం పీఠంపైకి ● తాజా ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వార్ వన్ సైడ్
● ఎన్టీఆర్ హయాంలో కనిపించిన ఓట్ల సునామీ మళ్లీ నేడు ● చాన్నాళ్లకు ఏపీ అంతటా పసుపుమయం

**పి. రాంగోపాల్**
**హైదరాబాద్**



ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో వార్ వన్ సైడ్ అయ్యింది. కౌంటింగ్ మొదలు పెట్టిన నుంచి పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంలు ఇలా ఏది చూసినా టీడీపీ కూటమి అభ్యర్థులు దూసుకుపోతున్నారు. ఈ తరహా సునామీ ఎన్టీఆర్ హయాంలో కనిపించింది. ఆ తర్వాత ఇప్పుడు మాత్రమే. ఎన్నాళ్లకు ఏపీ అంతటా పసుపుమయమైంది. అధికార వైసీపీ జాడ కనిపించ కుండా పోయిందనే చెప్పక తప్పదు. కనీసం ప్రతిపక్షం హోదా అయినా వస్తుందా అనే చర్చకు కూడా దారి తీసిందంటే ఈ ఎన్నికలలో వైసిపి ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. దీనికి కారణమేంటి? అన్న ప్రశ్న అందరి మదిలో రేగుతున్న అంశం అని చెప్పకతప్పదు. కాకపోతే ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల ప్రజలను సెంటిమెంట్ వెంటాడుతోంది. అది జైలుకి వెళ్లిన కీలక నేతలు ముఖ్యమంత్రులు అయిన సందర్భాలు ఏపీ, తెలంగాణలో కనిపిస్తుండటమే ప్రధాన కారణం. ఓ సారి ఉమ్మడి ఏపీలో జరిగిన ఘటనని పరికిస్తే.... అప్పటి వైసీపీ అధినేత జగన్ అక్రమాస్తుల కేసులో జైలుకి వెళ్లిన సందర్భం గమనార్హం. తండ్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నప్పుడు జగన్ కనీసం సచివాలయం కు కూడా వెళ్లకుండా, అధికారులను కాంట్రాక్టర్లని తన దగ్గరకే రప్పించుకుని తెరచాటు వ్యవహారాలు నడిపారని, తద్వారా అనేక కంపెనీలకు నాటి వైఎస్ సర్కార్ ద్వారా వేలాది ఎకరాలు అప్పనంగా ఇప్పించడంతో పాటు తద్వారా కోట్లాది రూపాయలు తమ కంపెనీలలో పెట్టుబడులుగా రప్పించుకున్ని క్విక్ప్రోకి పాల్పడినట్టు ఆరోపణలున్నాయి. ఈ అనూహ్యలాభాలతో పాటు అడ్వాన్స్ ఇన్కం టాక్స్ కట్టిన వ్యవహారాలపైనా దృష్టి సారించడం ఒకటైతే... అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ అధినేత్రి సోనియాని తండ్రి మరణానంతరం ముఖ్యమంత్రి పదవి కోసం ఎదిరించడం కూడా మరోకారణంతో ఆయన బైటకు వచ్చి వైసిపి పార్టీని ఏర్పాటు చేసుకుని తన అనూయులతో రాజీనామాలు చేయించి మరీ ఉపెన్నికలకు వెళ్లారు. ఆ ఎన్నికలలో విజయం జగన్లో కొంత ధీమా పెంచిన నేపథ్యంలో అక్రమాస్తుల కేసులో అరెస్టై జైలు పాలు కావాల్సి వచ్చింది. అయితే జైల్లో జగన్ పార్టీని కాపాడేందుకు ఆతని సోదరి షర్మిల దాదాపు 3000 పైచిలుకు కిలోమీటర్లు పాదయాత్ర చేసినా 2014 ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమి పాలైంది. అయితే బెయిల్పై విడుదలయ్యాక జగన్ ఒక్క అవకాశం ప్రచారం ఫలించింది. 2019లో మాత్రమే విజయం సాధించగలిగి సిఎం సీటు దక్కించుకున్నారు.ఇక తెలంగాణ విషయానికి వద్దాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్రెడ్డి ఓటుగుకు నోటు కేసులో అరెస్టై జైలుకి వెళ్లారు. ఆ తర్వాత ఆయన తెలుగుదేశం పార్టీని వీడి కాంగ్రెస్లో చేరటం, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడి, అనేక ఓటములు ఎదురైనా వెరవక దూసుకుపోవటం చివరకి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అధికార బిఆర్ఎస్ని, ఆ పార్టీ అధినేత కె. చంద్ర శేఖర్ రెడ్డిని ధీటుగా ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని విజయ తీరాల వైపు నడిపించడం తో పాటగు కాంగ్రెస్ అధిష్టానం ఆశీస్సులతో ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టడం జరిగిందన్నది తెలిసిందే.జగన్ దూకుడు పాలనకు టీడీపీ కేడర్ కకావికలమైంది. కాకపోతే బాబును జైలుకి పంపిన తర్వాత కేడర్లో కసి రగిలింది. దాని ఫలితమే బాబు తన రాజకీయ బుర్రకు పదునుపెట్టారు. ఈ క్రమంలో జనసేన, బీజేపీ, టీడీపీ కూటమిగా ఏర్పడ్డాయి. దీనికితోడు జగన్ సర్కార్ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీవ్ర స్థాయిలో ప్రచారం చేసింది. ఈసారి వైసీపీ ఎమ్మెల్యేలను మార్చడం కూడా ఫ్యాన్ పార్టీని బాగా దెబ్బకొట్టింది. కర్ణుడి చావ వెనుక కారణాలు అనేకం అన్నట్లు.. వైసీపీ ఓటమి వెనుక ఒక్కటీ రెండు కాదు చెప్పుకుంటూ పోతే ఈ ఐదేళ్లలో చాలానే ఉన్నాయి.ఇక టీడీపీ అధినేత చంద్రబాబును గత ప్రభుత్వ హయాంలో స్కిల్స్ డవలప్ మెంటులో స్కామ్ కు పాల్పడినట్టు కేసు నమోదు చేసిన వైసిపి సర్కారు ఆతన్ని అరెస్టు చేసి దాదాపు రెండునెలలపాటు రాజమండ్రి జైలులో ఉంచింది. బెయిల్పై బైటకు వచ్చిన బాబును అనేక కేసులలో ఇరికించడంతో పాటు ప్రచారాలకు కూడా ఇబ్బందులు పెట్టడం ఏపితో పాటు దేశంలోని పలు రాష్ట్రాలలో ప్రపంచంలోని పలుదేశాలలో నిరసన వెల్లువతో ఓ రాజకీయ నేత జూలుకు వెళితే ఆతను గతంలో చేసిన తప్పులు బైటకు వస్తాయి, కానీ బాబు జైలులో ఉన్నప్పుడు ఆతని హయాంలో చేసిన అభివృద్ధి పనుల వల్ల లబ్ది పొందిన అనేక మంది సాఫ్ట్ వేర్ ఉద్యోగులు , ఇతర వాణిజ్య వ్యాపార వర్గాలు తమ నిరసనలు తెలిపారు. వీరంతా తాజా ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యేకంగా వచ్చి మరీ టీడీపీ కూటమికి మద్దతుగా ఓట్ల వరదని పారించడంతో ఆ కూటమి విజయం సాధించింది. దీంతో చంద్రబాబు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టనున్నారు.ఈ లెక్కన తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యనేతలు ఎవరైనా జైలుకి వెళ్తే కచ్చితంగా ముఖ్యమంత్రి అవుతారనేది ముగ్గురు నేతలే ఇందుకు ఉదాహరణ. ఈసారి టీడీపీ గెలవడానికి కారణాలు చాలానే ఉన్నాయి. అందరూ కూటమి కారణమని అంటారు. కానీ అసలు విషయం అది కాదు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాబోతున్నా రంటే అందుకు కారణం సీఎం జగన్. ఇది ముమ్మాటికీ నిజమని సొంత పార్టీలే చెప్పుకోవడం కొసమెరుపు. ఇకముందైనా రాబోయే పాలకులు ఆయా విషయాలు గుర్తెరిగి పాలిస్తే ప్రజలు హ్యాపీగా ఉంటారు.

# గతమెంతో ఘన కీర్తి నేడు అపకీర్తి

● ఉద్యమ పార్టీ పేరుతో వచ్చి అధికారం రాగానే ఫక్తు రాజకీయ పార్టీ అన్న కేసీఆర్
● సెంటిమెంట్ను రగిల్చినా ఓట్లేయని జనం ● కంటోన్మెంట్ ఎమ్మెల్యే సైతం కాంగ్రెస్ ఖాతాలోకి
● పార్లమెంట్ ఎన్నికల్లో తుడిచిపెట్టుకుపోయిన బిఆర్ఎస్ ● టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా మార్చిన తర్వాత వరుస ఓటమిలు ● ఒకవైపు వరస ఓటమిలు మరోవైపు కేసులు మూట గట్టుకున్న బిఆర్ఎస్ నేతలు
● రెండుసార్లు అధికారాన్ని అనుభవించిన టిఆర్ఎస్ కు మొదటిసారి పరాభవం ● 17 సీట్లలో 8 కాంగ్రెస్, 8 బిజెపి, ఎంఐఎం 1 స్థానాలు కైవసం ● సున్నాకు పడిపోయి అప్రతిష్ట మూట కట్టుకున్న బిఆర్ఎస్



**విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో**
**9391618181**

గతమెతో ఘన కీర్తి నేడు అపకీర్తిల తయారైంది భారత రాష్ట్ర సమితి పరిస్థితి. గత 20 ఏళ్లుగా ప్రతి ఎన్నికల్లో టిఆర్ఎస్ వైపే చూసే ఫలితాలు ఉండేటివి అయితే రెండుసార్లు అధికారం అనుభవించిన భారత రాష్ట్ర సమితి ఇటీవల అధికారాన్ని కోల్పోయి పార్లమెంట్ ఎన్నికల్లో జీరో ఫలితానికే పని పరిమితమైంది. మరోవైపు కంటోన్మెంట్ బిఆర్ఎస్ ఖాతాలో ఉండగా ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లిపోయింది. పార్లమెంట్ ఎన్నికల్లో ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎనిమిది సీట్లు గెలుపొందగా భారతీయ జనతా పార్టీ మరో ఎనిమిది సీట్లు కైవసం చేసుకుంది. హైదరాబాద్ పార్లమెంట్ స్థానాన్ని ఎంఐఎం పార్టీ పదిల పరుచుకుంది. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుంటే అధికారాన్ని కోల్పోయిన భారత రాష్ట్ర సమితి కనీసం ఒక్క పార్లమెంట్ సీటు గెలుచుకోకుండా నీరుగారిపోయింది. ఇక భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ తర్వాత స్థానాలు కైవసం చేసుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి భారీ ఆదిత్యంతో గెలుపొందగా. ఖమ్మం, భువనగిరి, జహీరాబాద్, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, వరంగల్ పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మల్కాజ్ గిరి, చేవెళ్ల, సికింద్రాబాద్, మహబూబ్ నగర్, మెదక్ పార్లమెంట్ స్థానాలను భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుంది. హైదరాబాద్ పార్లమెంట్ స్థానం యధావిధిగా ఎంఐఎం పార్టీ పదిలపరుచుకుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆరుభవించిన తెలంగాణ రాష్ట్ర సమితి తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత రెండుసార్లు అధికారంలోకి వచ్చినప్పటికీ భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చడం ఉద్యమకారులపై తీవ్ర నిరసన లతో అధికారాన్ని కోల్పోయింది. పార్లమెంట్ ఎన్నికల్లో గడ్డు కాలాన్ని చవిచూసే పరిస్థితి ఏర్పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని చేపట్టిన హస్తం పార్టీ పార్టీ రెట్టింపు ఉత్సాహంతో పార్లమెంట్ ఎన్నికల్లో దూసుకెళ్తుంది. ఇక భారతీయ జనతా పార్టీ మూడోసారి అధికారంలోకి రావాలని ముందుకు సాగుతోంది. మొత్తానికి తెలంగాణ రాష్ట్రంలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో అధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందనే అభిప్రాయాలు కనిపిస్తుండగా రెండో స్థానంలో భారతీయ జనతా పార్టీ స్థానాలు గెలుచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక భారత రాష్ట్ర సమితి ఎంఐఎంలు చెరొకటి తన ఖాతాలో వేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 60 ఏళ్ల కొట్లాట, మూడు తరాల ఉద్యమం, చివరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాట్లు. తెలంగాణ ప్రాంతాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విలీనం చేసినప్పటినుండి 1954లో ఫజల్ అలీ కమిషన్ నుండి ప్రారంభమైన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష నిరంతరం కొనసాగుతూనే ఉంది. తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్లో విలీనం చేసినప్పటి నుండి తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని అన్ని వర్గాల ప్రజలు నిరసనలు, నిరాశ నిస్పృహల మధ్య నిరసన గళం వినిపిస్తూనే ఉన్నారు. 1969 లో మొదటిసారి తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎదిగి పడగా అప్పటి ప్రభుత్వం 369 మంది తెలంగాణ ఉద్యమకారులను కాల్చి చంపింది. ఆ తదుపరి తెలంగాణ ఉద్యమం పడిపోయింది. తెలుగు పడి లేచిన కదలి తరంగం తెలంగాణ రాష్ట్ర నినాదంగా మలి విడత ఉద్యమం రాజుకుంది. 19 96లో మారోజు వీరన్న భువనగిరి వేదికగా తెలంగాణ జనసభ పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించడంతో మరొక్కసారి తెలంగాణ ప్రజల్లో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష బయటపడినట్లయింది. ఆ తదుపరి అన్ని రాజకీయ పార్టీలు అవసరం వచ్చినప్పుడల్లా తెలంగాణ వాదాన్ని నినాదన్ని వినిపిస్తూనే ఉన్నాయి 2001లో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష కోసం తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించారు కేసీఆర్. అప్పటినుండి తెలంగాణ వాదం మరోసారి ప్రధాన కావడంతో 2004 సార్వత్రిక ఎన్నికల ముందు దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సందర్భంగా ప్రతి గ్రామాల తెలంగాణ వాదాన్ని వినిపించారు. దీంతో 2004 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్లి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అప్పటి నుండి ప్రధాన రాజకీయ పార్టీలు తెలంగాణ నినాదానికి కట్టుబడి పని చేస్తామని తెలంగాణ ఆవశ్యకత ప్రధానంగా మారింది. ఆ తదుపరి అధికారాన్ని కోల్పోయిన తెలుగుదేశం పార్టీ సైతం తెలంగాణకు అనుకూలంగా ఉందని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఉత్తరం ఇచ్చారు. అధికారంలో ఉన్న పార్టీ తెలంగాణ ఇవ్వట్లేదు అంటూ తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వంలో నుండి బయటకు వచ్చింది. 2009 సార్వత్రిక ఎన్నికల్లో టిఆర్ఎస్ టిడిపితో కలిసి పోటీ చేసి అధికారం రాలేకపోయినా తెలంగాణ వాదం నిలబడింది. 2009లో సీఎం రాజశేఖర్ రెడ్డి ఎలిపాడ్ ప్రమాదంలో మరణించగా ఆ తర్వాత తెలంగాణ వాదం మరింత రాజుకుంది. 2009 నవంబర్ 28వ తారీఖు నాడు తెలంగాణ ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందంటూ కేసీఆర్ సిద్దిపేట వేదికగా ఆమర నిరాహార దీక్షకు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఇందులో భాగంగా కేసీర్ ను అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలించారు. అక్కడ దీక్ష విరమించడానికి నిమ్మరసం తాగడంతో ఉస్మానియా యూనివర్సిటీ త పాటు కాకతీయ ఇతర యూనివర్సిటీలో విద్యార్థులంతా నిరసన గళాన్ని వినిపిస్తూ కేసీఆర్ దీక్ష కొనసాగించాలని ప్రకటించారు దీంతో కేసీఆర్ తన దీక్షను విరమించడం లేదంటూ ప్రకటన చేసి భీష్మించి కూర్చున్నారు. ఆయననుఅప్పటి సమైక్య ప్రభుత్వం నిమ్స్ కు తరలించింది. నిమ్స్ లో తెలంగాణ ఇచ్చేంతవరకు తాను దీక్ష విరమించబడునని కేసీఆర్ మొండి పట్టుతో ఉండడంతో కేంద్ర ప్రభుత్వ పెద్దలు డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అప్పటి కేంద్ర హోం మంత్రి చిదంబరం ప్రకటించారు. దీంతో సీమాంధ్ర ప్రాంతంలో వ్యతిరేకిస్తూ నిరసనలకు దిగింది. కేంద్ర ప్రభుత్వం సమైక్యవాదుల డిమాండ్ ను తలగుతూ డిసెంబర్ 23వ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రకటన వెనక్కి తీసుకుంది. అప్పటి నుండి తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకమై ప్రొఫెసర్ జయశంకర్ సార్ నేతృత్వంలో ప్రొఫెసర్ గా పని చేస్తున్న ప్రొఫెసర్ కోదండరాంలో తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా నియమించారు అప్పటినుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు ఆందోళనకు శ్రీకారం చుట్టింది జేఏసీ. గ్రామ గ్రామాన జేఏసీలుగా ఏర్పడి రిలే నిరాహార దీక్షలు, నిరసనలు వంటావార్పు జేఏసీ పిలుపునిచ్చిన సాగర హారం, సమర దీక్ష, సహాయ నిరాకర లాంటి కార్యక్రమాలు చేపట్టారు. ఒకవైపు ఉద్యమం జరుగుతుండగానే కేంద్ర ప్రభుత్వం శ్రీకృష్ణ కమిటీని వేసి తెలంగాణ సీమాంధ్ర ప్రాంతాల్లో అభిప్రాయ సేకరణకు శ్రీకార చుట్టింది. శ్రీకృష్ణ కమిటీ రిపోర్టు ద్వారా 2009 ఆఖరు పార్లమెంటు సమావేశాల్లో మూజువాని ఓటుతో తెలంగాణ బిల్లు ఆమోదం తెలపడంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటయింది. 2014 జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఫక్తు రాజకీయ పార్టీ అంటూ సీఎం కేసీఆర్ ఉద్యమకారులను పక్కనపెట్టి ఇతర పార్టీ గెలుపొందిన వారిని టిఆర్ఎస్ పార్టీలోకి తీసుకొని ఉద్యమ ద్రోహులకు అందరం ఎక్కించారని ఆరోపణలు ఎదుర్కొన్నారు. మరోసారి ముందస్తు ఎన్నికలకు వెళ్లి అధికారం కైవసం చేసుకున్న తర్వాత ప్రతిపక్షాల పైన తీవ్ర ఒత్తిడి పెంచి, ఫోన్ ట్యాపింగ్ చేసిన ఘటనలకు పాల్పడిన ఉదంతం బయటపడింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయి 39 సీట్లు గెలుపొందినప్పటికీ పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం ఒక సీటు కూడా గెలుపొందలేదు. మరోవైపు కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా గెలుపొందిన లాస్య నందిత అభ్యర్థి రోడ్డు ప్రమాదంలో మరణించగా ఉప ఎన్నికల్లో కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గణేష్ గెలుపొందడంతో ఆ సీటు సైతం కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్ళింది. ఉద్యమ పార్టీతో రంగ ప్రవేశం చేసి ప్రజల ఆకాంక్షలకు లోబడి పని చేయకపోవడం వల్లనే భారత రాష్ట్ర సమితికి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారం కోల్పోవడం, ప్రస్తుతం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ స్థానాలు ఒకటికి రాకపోగా తమ ఖాతాలో ఉన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యేలు కోల్పోవడం బిఆర్ఎస్ పరాభం అని చెప్పక తప్పదు.

# ఇన్నాళ్ల ఉత్కంఠకు తెరపడింది

● దేశ పాలకులు ఎవరో తేలిపోయింది ● 64.2 కోట్ల ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకొన్న వైనం
● ప్రపంచ దేశాలకి ది కచ్చితంగా ఆదర్శం ● ఎన్డీఏ కూటమి కి ఎన్నికల్లో ఎదురు దెబ్బ
● ఈ ప్రజా తీర్పు జన చైతన్యస్ఫూర్తి కి ఋజువు

**పాశాల శంకర్ గౌడ్.**
**9848377734.**



ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశంలో జరిగిన ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో అని ప్రపంచం మొత్తం ఎదురు చూసింది.18వ లోక్ సభకు జరిగిన ఈ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 64.2 కోట్ల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొని చరిత్ర సృష్టించారు. సుదీర్ఘంగా 81 రోజులు సాగిన ఈ ఎన్నికల ప్రక్రియ, కేంద్రంలో మళ్లీ కమల వికాసమా లేక హస్తవాసియా అనే ఉత్కంఠ నేటితో తెరపడ్డది. ఓటర్లు చారిత్రాత్మక తీర్పునిచ్చారు.భారతదేశ ప్రజలు చైతన్యస్ఫూర్తి నీ తమ ప్రజా తీర్పు ద్వారా ఋజువుచేసారు. అబ్ కి బార్ చార్ సవ్ పార్ అనే నినాదంతో మూడోసారి అత్యధిక మెజార్టీతో అధికారంలోకి రావాలనుకున్న ఎన్డీఏ కూటమి కి ఎన్నికల్లో ఎదురు దెబ్బ తగిలింది. వారు ఊహించిన ఫలితాలు రాలేవు. గత పది ఏండ్ల కాలంలో మోడీ నేతృత్వంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరుగుదల వంటి అంశాలు ప్రజల్లో బిజెపి పై నమ్మకం తగ్గేలా చేసాయి.కుల, మతాల పేరుతో ప్రజలను చీల్చి ఎన్నికల్లో లబ్ది పొందాలని కలలు కన్న కమలనాథుల కలలు కల్లలు అయ్యాయి, చార్ సవ్ పార్ లక్ష్యానికి దూరమైంది.అయోధ్య రాముణ్ణి ఎన్నికల్లో వాడుకొని లబ్ది పొందాలని భావించినా కూడా ఆశించిన స్థాయిలో లబ్ది పొందలేదు. ప్రతిపక్ష ఇండియా కూటమి మోడీ ప్రభుత్వానికి వ్యతిరేక ప్రజా ఉద్యమంలో ప్రజలను చైతన్య పరచడంలో కొంత వరకు సఫలం అయిందని చెప్పవచ్చు.మోడీ 3.0 మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం మారుస్తారు అనే అంశం ప్రజల్లోకి బాగా వెళ్ళి, బిజెపి ఓటు బ్యాంకు కి గండి కొట్టింది.దేశంలో ఏ రాజకీయ పార్టీ దూద్ కా దులా కాదని గ్రహించిన ప్రజలు దేశ భవిష్యత్తు కోసం చారిత్రాత్మక తీర్పుని ఇవ్వడం ద్వారా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ జరిగినట్టుగా మనం భావించవచ్చు. ప్రతిపక్షానికి కావలసినంత బలాన్ని ఇచ్చారు. విధానపర నిర్ణయాలలో అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. ఎగ్జిట్ పోల్ లో వచ్చిన ఫలితాలే ఎగ్జాక్ట్ పోల్ లో వస్తాయని భావించిన భారతీయ స్టాక్ మార్కెట్లు ఆశించిన రీతిలో ఫలితాలు రాకపోవడంతో కుప్పకూలాయి. లక్షల కోట్ల సంపద ఒక్కరోజులో ఆవిరైపోయింది. సామాన్య మదుపరులు చాలా నష్ట పోయారు. మోడీ 3.0 కి పూర్తిస్థాయి మెజారిటీ రాకపోవడం తో ఆర్థిక సంస్కరణలు ప్రాధాన్యాలు కొనసాగించడం లో ఇబ్బందులు ఎదురవుతాయని స్టాక్ మార్కెట్లు భావించాయి. ఈసారి ఎన్నికల్లో సోషల్ మీడియా ప్రభావం ముఖ్యంగా యూట్యూబర్లు ధృవ్ రాఠి,రావిష్ కుమార్,తులసి చందు వంటి వారు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచడంలో కీలకమైన పాత్ర పోషించారు. కేవలం ధ్రువ్ రాఠి వీడియోలను 69 కోట్ల మంది ప్రజలు వీక్షిం చారంటే వారి ప్రభావాన్ని మనం అర్థం చేసుకోవచ్చు. ఉత్తర భారత దేశంలో గ్రామీ ణ ప్రాంతాల్లో ప్రొజెక్టర్లు పెట్టి మరి ఈ వీడియోలను ప్రజలు వీక్షించారు.వీరి ద్వారా దాదాపుగా 20%–25% ఓటర్లు ప్రభావితం అయ్యారని ఒక అంచనా. మరోవైపు ప్రపంచంలోనే అత్యధికంగా సోషల్ మీడియా వినియోగంలో ఉన్న బిజెపి పార్టీ తనకు అనుకూల మీడియా ద్వారా అత్యధికంగా ప్రచారం చేసింది.కానీ బిజెపి అను బంధ సోషల్ మీడియా వీక్షకులు ధ్రువరాఠి వంటి వారితో పోల్చుకుంటే చాలా తక్కువగా ఉన్నారు. ఉత్తర భారత దేశంలో బిజెపి ప్రాభవం తగ్గుతూ ఉంటే దానికి భిన్నంగా దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో బిజెపి కూటమికి ప్రజలు పట్టంకట్టారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో కమల వికాసం జరిగింది. ఆరు నెలల కింద జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో అధికారంలోకి వచ్చి న కాంగ్రెస్ పార్టీ ప్రభావం ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కొంతవరకు తగ్గింది. తెలం గాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి తన పరిపాలనపై ఈ ఎన్నికలను రెఫరెండంగా చెప్పారు ఈ ఫలితాలను పరిశీలిస్తే ఆరు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత ఏర్పడిందని,ప్రజలు వారి పాలన పై 50% మాత్రమే సంతృప్తి తో ఉన్నారని మనకు అవగతం అవుతుంది.కాంగ్రెస్ పార్టీపై ఏర్పడిన వ్యతిరేకత,మోడీ మానియా, బిఆర్ఎస్ ఓటు బ్యాంక్ లు బిజెపి వైపు టర్న్ అవుట్ అయినట్టుగా ఎన్నికల ఫలితాలను చూస్తే మనకు అర్థమవుతుంది. తద్వారా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి తన ఓటు బ్యాంకు ని గణనీయంగా పెంచుకోగలిగింది. ఈ ఆరు నెలల కాలంలో బిఆర్ఎస్ పై ప్రజల్లో వ్యతిరేకత పెంచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా సఫలమైంది. కాళేశ్వరం ప్రాజెక్ట్, ఫోన్ టాపింగ్ వంటి అంశాలు విస్తృత స్థాయిలో ప్రజల్లో చర్చించడం ద్వారా బిఆర్ఎస్ నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లేలాచేసింది. దాని ఫలితమే బిఆర్ఎస్ ఓట్ షేరింగ్ పడిపోవడానికి కారణమైంది. పాలకులు ప్రజా అభీష్టం మేరకు పని చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని, నియతృత్వ పోకడలను ప్రజలు సహించరని మొన్నటి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నేటి పార్లమెంట్ మరియు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేసాయి. ఎన్నికల ఫలితాల ద్వారానైనా రాజకీయ పార్టీల వైఖరిలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యాలుగా పాలకులు పనిచేయాలని రాజకీయంగా లబ్ది లబ్ధికి కులమతాలను వాడుకోకూడదని వారికి అర్థం కావాలి. అధికార, అర్థబలాలే కాకుండా ప్రజాబలం ఉంటేనే ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల మనగడ సాధ్యమవుతుంది. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగే విధంగా పాలకులు నిర్ణయాలు తీసుకుని, ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందిస్తూ నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ, కార్మికుల కర్షకుల సంక్షేమానికి పాటుపడుతూ, మహిళా సాధికారత సాధిస్తూ, భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి కృషి చేస్తారని ఆశిద్దాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఇది రేవంత్‌కు షాక్

● నమ్ముకున్న నాలుగు సీట్లు బీజేపీ వశం
● మహబూబ్‌నగర్, చేవెళ్ల, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎంపీ సీట్లు బీజేపీ వశమయ్యాయి. మల్కాజిగిరి, సికింద్రాబాద్, చేవెళ్ల, మహబూబ్నగర్ లోక్సభ స్థానాల్లో ఓటమి పాలు కావడం జీర్ణించుకోలేని అంశమే. అలాగే సొంత జిల్లాలో రేవంత్ రెడ్డికి మరోసారి పరాభవం ఎదురయింది. రెండు రోజుల క్రితం స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి చేతిలో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి పరాజయం పాలయ్యాడు. అది మరవక ముందే ఈ రోజు వెల్లడయిన లోక్ సభ ఫలితాలలో బీజేపీ అభ్యర్థి డీకె అరుణ 3636 ఓట్ల తేడాతో విజయం సాధించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహబూబ్నగర్ లోక్సభ స్థానంలో ఓటమి పాలు కావడం జీర్ణించుకోలేని అంశమే. మహబూబ్ నగర్లో విజయం సాధించడం కోసం రేవంత్ ఎనిమిది సార్లు పర్యటించి బహిరంగసభలు నిర్వహించారు. మాజీ ఎంపీ జితేందర్ రెడ్డిని పార్టీలోకి తీసుకుని క్యాబినెట్ స్థాయి పదవులు కూడా కట్టబెట్టినా ఇక్కడ పరాభవం తప్పలేదు. మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్ పార్టీకి చెందినవారే ఉండటం గమనార్హం. 5 మంది ఎమ్మెల్యేలు మాత్రమే నాగర్ కర్నూలు లోక్ సభ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి దాదాపు 94,361 ఓట్ల తేడాతో విజయం సాధించాడు.
కానీ సీఎం సొంత నియోజకవర్గంలో పరాభవం ఎదురుకావడం గమనార్హం. మరో వైపు రేవంత్ సిట్టింగ్ స్థానం మల్కాజ్ గిరిలోనూ బీజేపీ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించడం రేవంత్ కు ఇబ్బంది కలిగించే అంశమే.



# మోడీకి ముస్లింల సెగ

● మరింత అంతరాన్ని పెంచిన ఆర్టికల్ 370
● ముస్లిం ఓట్లన్నీ గంపగుత్తగా విపక్షాలకు పడేలా చేసిన త్రిబుల్ తలాక్ ● ఓట్లు కురిపించని మోడీ మటన్, మచిలీ, మంగళ్ సూత్రా నినాదాలు ● ఎన్నికలకు ముందు ముస్లిం వ్యతిరేక వ్యాఖ్యలు చేసినా కలసిరాని వైనం

(సూర్య-పొలిటికల్ బ్యూరో) అబ్ కీ బార్ 400 పార్ అన్న మోడీ నినాదానికి దేశంలో ఉన్న మరో అతిపెద్ద ముస్లిం ఓటు బ్యాంకు పెద్ద దెబ్బతీసింది. మొన్నటి వరకు బీజేపీతోట సహా వివిధ పార్టీ మధ్య చీలే ముస్లిం ఓట్లు ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో మాత్రం గంపగుత్తగా బీజేపీ యేతర పక్షాలకు పడ్డాయి. ఇందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలతోపాటు ఆర్టికల్ 370 రద్దు, త్రిబుల్ తలాక్ రద్దు, మాటన్ మచిలీ మంగళ్ సూత్ర్ వ్యాఖ్యలే కారణంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈసారి దేశవ్యాప్తంగా జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి చుక్కలు కనిపిస్తున్నాయి. ఇవాళ జరుగుతున్న ఓట్ల లెక్కింపులో పలు రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమికి విపక్ష ఇండియా కూటమి గట్టి పోటీ ఇస్తోంది. ఎగ్జిట్ పోల్ అంచనాలను తారుమారు చేస్తూ యూపీ వంటి రాష్ట్రాల్లో సైతం ఇండియా కూటమి ఆధిక్యాన్ని కొనసాగిస్తోంది. దీంతో కేంద్రంలో ఈసారి లెక్కలు మారినట్లే కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో టీడీపీ, జేడీయూతో పాటు పలు ఎన్డీయే కూటమి పార్టీలు కీలకంగా మారే అవకాశముంది. ఈసారి లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపులో ఎన్డీయే కూటమి ఆధిక్యం కొనసాగుతున్నప్పటికీ ఇండియా కూటమి దూకుడును విస్మరించలేని పరిస్థితి. ముఖ్యంగా ఎగ్జిట్ పోల్ అంచనాలను తారుమారు చేస్తూ 200కు పైగా సీట్లలో ఇండియా కూటమి ఆధిక్యం కొనసాగిస్తోంది. ఎన్డీయే కూటమి అధికారానికి అవసరమైన 272 సీట్ల మ్యాజిక్ మార్క్ ను దాటింది. అయితే బీజేపీ మాత్రం ఒంటరిగా మెజార్టీ సాధించే అవకాశం లేదని తేలిపోతోంది. మిత్రపక్షాల సాయంతో మాత్రమే బీజేపీ అధికారం చేజిక్కించుకోనుంది.
ఇదిలావుంటే 2014లో ఎన్డీయే కూటమిగా ఎన్నికలకు బీజేపీ వెళ్లినా నరేంద్ర మోడీ నాయకత్వంలో సొంతంగా కమలం పార్టీకి నాడు మ్యాజిక్ ఫిగర్ వచ్చింది. ఇక 2019లోనూ బీజేపీకి సొంతంగా 303 సీట్లతో నరేంద్రమోడీ మరోసారి పీఎం అయ్యారు. ఈ సారి ఎన్నికల్లో అబ్ కి బార్ చార్ సవ్ పార్ అన్న నినాదంతో అంటే బీజేపీ సొంతంగా 400 సీట్లు సాధిస్తుందన్న నమ్మకంతో నరేంద్ర మోడీ ఎన్నికలకు వెళ్లారు. రామ మందిరం అంశం, ఆర్టికల్ 370 రద్దు, త్రిబుల్ తలాక్ రద్దు వంటి చట్టాలను తీసుకొచ్చింది. రామ మందిరం, కాశ్మీర్ లోని ఆర్టికల్ 370 రద్దు కోరుకొనే వారు తమ వైపు ఎక్కువగా మొగ్గుచూపుతారని మోడీ ఆశించారు. త్రిబుల్ తలాక్ కారణంగా బాధింపబడుతున్న ముస్లిం కుటుంబాలు, త్రిబుల్ తలాక్ వద్దనుకొనే ముస్లిం వర్గం తమ వైపు చూస్తుందని, వారి ఓట్లు కూడా తమకు దక్కుతాయని నరేంద్ర మోడీ ఆశించారు. కానీ ఆ అంచనాలు తలకిందులయ్యాయి. పైగా త్రిబుల్ తలాక్, ఆర్టికల్ 370 వంటి చట్టాలతోపాటు మటన్, మచిలీ, మంగళ్ సూత్ర్ వంటి వ్యాఖ్యలతో తమను మోడీ కార్నర్ చేస్తున్నారన్న కారణంతో తమ ఓట్లు ఏ మాత్రం వివిధ పక్షాలకు చేరి చీలకుండా మోడీకి వ్యతిరేకంగా ముస్లింలు ఇండియా కూటమికే ఓటువేశారని, ఇది కూడా ఎన్డీయే మెజార్టీ తగ్గడానికి ప్రధాన కారణంగా రాజకీయ విశ్లేషకులు స్పష్టంచేస్తున్నారు. ఇదే విషయాన్ని బీజేపీ నేతలు సైతం అంతర్గతంగా అంగీకరిస్తున్నారు.
ఇదిలావుంటే జమ్ముకశ్మీర్కు స్వయం ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370 రద్దు కావడంతో దేశ రాజకీయాల్లో పెద్ద దుమారమే రేగింది. మెజార్టీ ప్రజలు ఆర్టికల్ 370 స్వాగతిస్తారని బీజేపీ ఆశించింది. ఇలా హిందూ ఓటు బ్యాంకు గంపగుత్తగా తమకు సమర్థిస్తుందని నరేంద్ర మోడీ ఆశించారు. ఆర్టికల్ 370 ప్రకారం.. జమ్మూకశ్మీర్ పౌరులకు ఇప్పటివరకూ ద్వంద్వ పౌరసత్వం ఉంది. కానీ ఈ ఆర్టికల్ రద్దుతో అందరికీ ఒకే పౌరసత్వం. వీటి రద్దును దేశంలోని హిందూ ఓటర్లు పెద్దగా పట్టించుకోలేదు. ఇది తమకు సబంధించిన అంశం కాదని కేవలం కాశ్మీర్ కు చెందిన అంశంగానే దేశంలోని ఓటర్లు భావించారు. ఇది కూడా బీజేపీకి పెద్దగా కలిసిరాలేదు. అదే సందర్భంలో ఈ సారి తమ టార్గెట్ చేరుకొనేందుకు రాజస్తాన్‌లోని బాంస్వాడాలో ఏప్రిల్ 21న ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగం పెద్ద చర్చాంశనీయంగా మారింది. గతంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన ఓ ప్రసంగాన్ని ఆధారంగా చేసుకుని ప్రధాని మోదీ ముస్లింలపై కామెంట్స్ చేశారు. వారిని 'చొరబాటుదారులు'గానూ, 'ఎక్కువ మంది పిల్లలను కనేవారు'గానూ పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువుల ఆస్తుల, మహిళల తాళీబొట్లు సైతం గుస్ బైటో కో(చొరబాటుదారులకు) ఇచ్చేస్తారని ముస్లింలను టార్గెట్ చేస్తూ నరేంద్రమోడీ వ్యాఖ్యాలు చేశారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా పెద్ద దుమారం రేపాయి. ఈ దుమారాన్ని కొరుకొన్న నరేంద్రమోడీ వీటి ద్వారా మెజార్టీ హిందూ ఓటర్లను ప్రభావితం చేయవచ్చని భావించారు. కానీ అది వర్కౌట్ కాలేదు. ఇలా కేంద్రంలో నరేంద్రమోడీ నాయకత్వంలో ఎన్నికలకు వెళ్లిన బీజేపీ బోటాబోటీ మెజార్టీ సాధించేందుకు కారణమైంది.

# వారణాసిలో ప్రధాని మోడీ హ్యాట్రిక్



వారణాసి : లోక్సభ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ విజయ ఢంకా మోగించారు. ఉత్తర్రప్రదేశ్లోని వారణాసిలో హ్యాట్రిక్ విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్పై 1,52,513 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అయితే, మోదీపై అజయ్ రాయ్ పోటీ చేయడం వరుసగా మూడోసారి. 2014లో ప్రధాని తొలిసారి ఇక్కడ పోటీ చేయగా, 56 శాతం ఓట్లతో విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అజయ్ రాయ్కు కేవలం 75వేల ఓట్లు దక్కాయి. ఆమ్ ఆద్మీ తరపున అరవింద్ కేజ్రీవాల్ రెండో స్థానంలో నిలిచారు. ఇక, 2019 ఎన్నికల్లో ప్రధానికి 63 శాతం ఓట్లు రాగా, అజయ్రాయ్కు 14శాతం ఓట్లు దక్కాయి.

# రాహుల్ గాంధీ జోరు..

● లోక్‌సభ ఎన్నికల్లో రాయబరేలీ, వయనాడ్‌ల నుంచి పోటీ ● రెండుచోట్లా విజయఢంకా



న్యూఢిల్లీ : లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సత్తా చాటారు. పోటీ చేసిన రెండు చోట్లా ఆయన విజయఢంకా మోగించారు. ఉత్తర్రప్రదేశ్లో హస్తం పార్టీ కంచుకోట అయిన 'రాయ్బరేలీ )' నుంచి తన సమీప ప్రత్యర్థి, భాజపా నేత దినేశ్ ప్రతాప్ సింగ్పై 3.88 లక్షల ఓట్ల మెజారిటీ సాధించారు. 2019లో ఇదే స్థానంలో తన తల్లి సోనియాగాంధీ సాధించిన మెజారిటీని రాహుల్ అధిగమించడం విశేషం. తన సిట్టింగ్ స్థానమైన కేరళలోని వయనాడ్లో వరుసగా రెండోసారి జయకేతనం ఎగురవేశారు. సీపీఐ అభ్యర్థి అనీ రాజాపై 3.64 లక్షల ఓట్ల ఆధిక్యం సాధించారు. భాజపా అభ్యర్థి కె.సురేంద్రన్ మూడోస్థానానికే పరిమితమయ్యారు.
తాజా ఫలితాలతో రాయ్బరేలీ కాంగ్రెస్ కంచుకోటగా మరోసారి నిరూపితమైంది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఇక్కడినుంచి మూడుసార్లు, అంతకుముందు ఆమె భర్త ఫిరోజ్గాంధీ రెండుసార్లు విజయం సాధించారు. 2004 నుంచి 2019 వరకు సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహించారు. ఆమె రాజ్యసభకు వెళ్లడంతో.. చివరి క్షణంలో రాహుల్ అభ్యర్థిత్వం ఖరారైంది. ఈ క్రమంలోనే పార్టీ విజయపరంపరను ఆయన కొనసాగించారు. వయనాడ్లోనూ వరుసగా రెండోసారి గెలుపొందారు. దీంతో ఆయన ఏ స్థానాన్ని వదులుకుంటారోనన్న అంశం ఆసక్తిగా మారింది. మరోవైపు.. అమేఠీలో కాంగ్రెస్ అభ్యర్థి కిశోరీ లాల్.. గాంధీల నమ్మకాన్ని వమ్ముచేయలేదు. కేంద్ర మంత్రి స్మృతి ఇరానీపై 1.31 లక్షల ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.

# తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ 50-50

● కాంగ్రెస్, బీజేపీ చెరో 8 ఎంపీ సీట్లు ● హైదరాబద్ సీటు పై మరోసారి ఎంఐఎం ● ఎక్కడా ప్రభావం చూపని బీఆర్ఎస్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణ లోక్సభ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్-బీజేపీ మధ్య టైట్ ఫైట్ నడిచింది. మొత్తం 17 లోక్సభ స్థానాల్లో అనూహ్య ఫలితాలు వచ్చాయి. కాంగ్రెస్- బీజేపీ మధ్య చివరి వరకూ హోరాహోరీ నడిచింది. చెరో 8 స్థానాలను కైవసం చేసుకున్నాయి. ఇక ఎప్పటిలాగే మజ్లిస్ కంచుకోట హైదరాబాద్ను ఎంఐఎం దక్కించుకుంది. ఇక్కడ ఆశ్చర్యపోయే విషయం ఏంటంటే.. విపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎక్కడా ప్రభావం చూపకపోవడం గులాబీశ్రేణులను తీవ్రనిరాశలోకి నెట్టేసింది.
తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ మొత్తం 8 స్థానాల్లో విజయకేతనం ఎగురవేసింది. అందులో పెద్దపల్లి, జహీరాబాద్, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, భువనగిరి, నల్గొండ, నాగర్కర్నూలులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. ఇక తెలంగాణలో కాషాయం పార్టీ గతంలో కన్నా మెరుగైన స్థానాలను చేజిక్కించుకుంది. 2019లో కేవలం నాలుగు ఎంపీ స్థానాలు గెలుచుకున్న బీజేపీ, ఈసారి 8 స్థానాలను కైవసం చేసుకుంది. కరీంనగర్, మల్కాజ్గిరి, సికింద్రాబాద్, చేవెళ్ల, మహబూబ్నగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. తెలంగాణ పార్లమెంట్ స్థానాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ డబుల్ డిజిట్ సాధించాలన్న ప్రయత్నాలను..మోదీ వేవ్తో కమలం పార్టీ దెబ్బకొట్టింది. అనూహ్యంగా సీట్ల సంఖ్యను పెంచుకుంది బీజేపీ. గతంలో జంటనగరాలు, రంగారెడ్డిజిల్లాలో సికింద్రాబాద్ ఎంపీ స్థానాన్ని మాత్రమే గెలుచుకున్న బీజేపీ.. ఈసారి సికింద్రాబాద్తో పాటు మల్కాజ్గిరి, చేవెళ్ల స్థానాలను సైతం కైవసం చేసుకుంది. ఇక హైదరాబాద్లో గట్టి అభ్యర్థిని బరిలో నిలిపినా%ఔ% ఎప్పటిలానే %వీ×వీ% తన పట్టు నిలుపుకుంది. కాగా, తెలంగాణలోని పార్లమెంట్ స్థానాల ఫలితాలను చూస్తే కాంగ్రెస్కు 40.5%, బీజేపీకి 34.5%, బీఆర్ఎస్కు 17.4% ఓట్ల శాతం దక్కినట్లు విశ్లేషకులు అంచనా వేశారు.

**ఏ స్థానంలో ఎవరు గెలిచారంటే.?**

ఆదిలాబాద్లో బీజేపీ అభ్యర్థి గోడం నగేష్ 78వేలకు పైగా ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.
నల్గొండలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి 5.51లక్షలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు.
ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి 4.56లక్షలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు.
వరంగల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య 2.02లక్షల ఓట్లకు పైగా మెజార్టీతో గెలుపొందారు.
మహబూబాబాద్లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ 3.24లక్షల మెజార్టీతో విజయకేతనం ఎగురవేశారు.
జహీరాబాద్లో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ 45వేలకు పైగా ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.
భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్కుమార్ రెడ్డి 1.95లక్షలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు.
నాగర్కర్నూలులో కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి 85వేలకు పైగా మెజార్టీతో గెలుపొందారు.
నిజామాబాద్లో బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ 1, 27, 769 ఓట్లతో మెజార్టీ విజయం సాధించారు.
కరీంనగర్ లోక్సభ సీటు నుంచి బీజేపీ నేత బండి సంజయ్ 2.12లక్షలకు పైగా ఓట్ల తేడాతో గెలుపొందారు.
పెద్దపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ 1.31లక్షలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు.
హైదరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి మాధవీలతపై 2,97,031 ఓట్ల తేడాతో అసదుద్దీన్ ఓవైసీ ఘనవిజయం సాధించారు.
మెదక్ జిల్లాలో కాషాయ జెండా ఎగిరింది. రఘునందన్ రావు సమీప అభ్యర్థిపై అద్భుత విజయం సాధించారు.
మహబూబ్నగర్ జిల్లాలో బీజేపీ అభ్యర్థి డీకే అరుణ సుమారు 3 వేల మెజార్టీతో విజయం సాధించారు.
చేవెళ్లలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి లక్షా 50 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.
మల్కాజిగిరి నియోజకవర్గంలో ఈటెల రాజేందర్ విజయకేతనం ఎగురవేశారు.
సికింద్రాబాద్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కిషన్ రెడ్డి విజయం సాధించారు

# మోడీజీ ఇక సర్దుకుని హిమాలయాలకు వెళ్లిపోండి

● కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ సెటైర్లు
● 2016లో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలనే కోట్ చేస్తూ విమర్శలు



న్యూఢిల్లీ.... ఎన్‌డిఏ కూటమి 300 మార్క్ దాటేందుకే కష్టపడుతున్న సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత ప్రధాని మోదీపై సెటైర్లు వేశారు. బ్యాగ్ సర్దుకుని హిమాలయాలకు వెళ్లిపోండి అంటూ చురకలు అంటించారు. 2016లో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలనే కోట్ చేస్తూ విమర్శించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. ఆలస్యం చేయకుండా సంచి సర్దుకోవాలని అన్నారు.
"2016లో మొరాదాబాద్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఏమన్నారో గుర్తుందా..? నన్నేం చేయగలరండి..? నేనో పేదవాడిని. అనుకోనిది ఏదైనా జరిగితే బ్యాగ్ సర్దుకుని హిమాలయాలకు వెళ్లిపోతాను అని మోదీ అన్నారు. ప్రధాని మోదీజీ ఈ వ్యాఖ్యలు మీకు గుర్తున్నాయా..? మీ బ్యాగ్ సిద్ధం చేసుకోండి. హిమాలయాలకు వెళ్లిపోండి" అని జైరాం రమేశ్, కాంగ్రెస్ సీనియర్ నేత అన్నారు.
అందరికీ షాక్ ఇచ్చిన విషయం ఏంటంటే వారణాసిలో ఓట్ల లెక్కింపు మొదలైన కాసేపటికే మోదీ వెనకంజలో ఉన్నారు. దాదాపు 7 వేల ఓట్ల తేడాతో వెనకబడిపోయారు. కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్ లీడ్‌లో ఉన్నారు. ఆ తరవాత మళ్లీ మోదీ లీడ్‌లోకి వచ్చారు. కానీ వెనకబడిన ఆ కాసేపు బీజేపీ శ్రేణులు టెన్షన్ పడ్డాయి. తరవాత లక్ష మెజార్టీతో దూసుకుపోయారు. కానీ...మొత్తంగా ఫలితాల ట్రెండ్‌ని చూస్తుంటే...బీజేపీకి 400 సీట్‌లు రావడం కష్టంగానే ఉంది. ఎన్‌డిఏతో పోటాపోటీగా ఇండీ కూటమి దూసుకుపోతోంది. యూపీ, మహారాష్ట్రతో పాటు తమిళనాడులోనూ కూటమి ప్రభావం గట్టిగా కనిపిస్తోంది.

# కొత్త ప్రధాని ప్రమాణ స్వీకారానికి అంతా రెడీ

● రాష్ట్రపతి భవన్‌లో చకచకా ఏర్పాట్లు ● జూన్ 9 లేదా 10వ తేదీన కొత్త ప్రధానిగా బాధ్యతలు చేపట్టే అవకాశం
● ప్రమాణ స్వీకార భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఢిల్లీ పోలీసులు, భద్రతా సంస్థలు



న్యూఢిల్లీ : జూన్ 9 లేదా 10వ తేదీన కొత్తగా ఎన్నికైన ప్రధాని ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ వారాంతంలో రాష్ట్రపతి భవన్లో జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భద్రతా ఏర్పాట్లను ఢిల్లీ పోలీసులు, భద్రతా సంస్థలు పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం. ప్రమాణ స్వీకార కార్యక్రమం భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన సమావేశం జరిగిందని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. కేంద్ర భద్రతా సంస్థలు, ఢిల్లీ పోలీసులు ప్రమాణ స్వీకారానికి పటిష్ఠ భద్రత, ట్రాఫిక్ ఏర్పాట్లను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.

**దాదాపు 10వేల మంది హాజరు**

రాష్ట్రపతి భవన్లో కొత్తగా ఎన్నికైన ప్రధానమంత్రి ప్రమాణ స్వీకారోత్సవం జరగాల్సి ఉందని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశామని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఒకవేళ కార్యక్రమం వేదిక మారితే అందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. 12 మంది విదేశీ ప్రముఖులతో సహా దాదాపు 10,000 మంది కొత్త ప్రధాని ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకానున్నట్లు తెలుస్తోంది.

**ఎన్డీఏ వైపు ఎగ్జిట్ పోల్స్ మొగ్గు**

అయితే జూన్ 1న వెలువడిన లోక్ సభ ఎగ్జిట్ పోల్స్ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని అంచనా వేశాయి. భారీ మెజార్టీతో ఎన్డీఏ సర్కార్ కేంద్రంలో వరుసగా మూడోసారి ఏర్పాటు చేస్తుందని తెలిపాయి.

**సంబరాలకు మహిళలు సిద్ధం**

ఉత్తర్రప్రదేశ్ వారణాసి నియోజకవర్గంలో ప్రధాని నరేంద్ర మోదీ గెలుస్తురన్న అంచనాల నేపథ్యంలో విజయోత్సవాలకు ముస్లిం మహిళలు సిద్ధమయ్యారు. లాంహీలోని సుభాష్ భవన్లో ముస్లిం మహిళలు హిందువులతో కలిసి పాటలు పాడుతూ లడ్డూలను తయారు చేశారు. 400 దీపాలను వెలిగించి బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పోస్టర్లతో గీతాలు ఆలపించారు. మోదీ, అమిత్ షా తలపై విజయ కిరీటాన్ని ఉంచి, నరేంద్ర మోదీకి హారతి ఇచ్చారు. బీజేపీకి, ప్రధాని మోదీకి మద్దతుగా నినాదాలు చేశారు. ఈసారి మోదీ ప్రభుత్వం గెలిస్తే సోదరీమణులకు మరిన్ని హక్కులు వస్తాయని, తాము సరిహద్దును దాటుతామని నినదించారు.
'ముస్లిం మహిళలకు మోదీ గెలుపు చాలా ముఖ్యం. యూనిఫాం సివిల్ కోడ్ అమలులోకి వచ్చిన తర్వాతే ముస్లిం మహిళలకు ఊరట లభిస్తుంది' అని ముస్లిం మహిళా ఫౌండేషన్ జాతీయ అధ్యక్షురాలు నజ్నీన్ అన్సారీ తెలిపారు. 'మోదీని ద్వేషించే వాళ్లకు దేశ ప్రజలే సమాధానం ఇస్తున్నారని అన్నారు . ప్రతి ఇంట్లో మోదీకి గౌరవం లభిస్తోంది. ఓటు వేసేటప్పుడు ప్రజలు మోదీ ముఖాన్ని మాత్రమే చూశారు. మోదీ మమ్మల్ని నమ్మారు. మేము ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం' అని మోదీపై పీహెచ్డీ చేసిన డాక్టర్ నజ్మా పర్వీన్ తెలిపారు.

# ఉప ప్రధానిగా నీతీశ్ కుమార్!



**ఒప్పించేందుకు ప్రయత్నాలు ముమ్మరం!**

న్యూఢిల్లీ : ఎన్డీఏ కూటమిలో భాగమైన జేడీయూ అధినేత నీతీశ్ కుమార్కు ఇండియా కూటమి డిప్యూటీ ప్రధాని పదవిని ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయవర్గాల సమాచారాన్ని ఉటంకిస్తూ జాతీయ మీడియాలో వార్తలు వెలువడుతున్నాయి. అయితే దీనిపై ఇప్పటి వరకు 'ఇండియా' కూటమి నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కాగా, ఎన్డీఏ కూటమిలో బీజేపీ తర్వాత మూడో అతిపెద్ద పార్టీగా జేడీయూ నిలిచింది. ప్రభుత్వం ఏర్పాటు చేయడంలోనూ జేడీయూ కీలకంగా వ్యవహరించనుంది. ఈ నేపథ్యంలో నీతీశ్ను తమ వైపునకు తిప్పుకునేందుకు 'ఇండియా' ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. బిహార్ డిప్యూటీ సీం సమ్రాట్ చౌదరి, నీతీశ్ను కలిసేందుకు ఆయన నివాసానికి చేరుకున్నారు. ఈ క్రమంలో స్పందించిన జేడీయూ నేత కేజీ త్యాగి ఈ వార్తలను ఖండించారు. తాము ఇప్పుడు, ఎప్పటికీ ఎన్డీఏలోనే ఉంటామని, ఇలాంటి రూమర్లకు ఇప్పటికైనా తెరపడాలని స్పష్టంచేశారు.

# ఉత్కంఠ మధ్య కమలం విజయం

● మరోసారి కమలానిదే అదిలాబాద్ పీఠం ● కాంగ్రెస్ బిఆర్ఎస్‌కు తప్పని ఓటమి ● పరువు కాపాడుకున్న కాంగ్రెస్ పార్టీ

అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, జూన్ 4 ,సూర్య మేజర్ న్యూస్: 20 రోజులకు పైగా ఫలితాల కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు మంగళవారం విడుదలైన ఫలితాలు ఉత్కంఠత మధ్య అదిలాబాద్ పీఠాన్ని మరోసారి కమలం పార్టీ అభ్యర్థి గోడం నగేష్ కైవసం చేసుకున్నారు. గత నెల 13న ఎన్నికలు జరగగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా గోడం నగేష్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆత్రం సుగుణ, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఆత్రం సక్కు అదిలాబాద్ పార్లమెంటు పరిధిలో విస్తృతంగా పర్యటించి ప్రచారాన్ని కొనసాగించారు. ప్రధాన జాతీయ పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం కేంద్రస్థాయి నాయకులు సైతం సమావేశాలలో పాల్గొని అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారు. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సైతం జాతీయ పార్టీల నాయకులపై విమర్శనాస్త్రాలను ప్రయోగించినప్పటికీ వెలువడిన ఫలితాలలో మూడవ స్థానంలోకి జారుకున్నారు. ఉదయము నుండి ఓట్ల లెక్కింపు కొనసాగుతుండగా ప్రధానంగా భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మధ్యనే రసవత్తరంగా పోరు సాగింది. అదిలాబాద్ పార్లమెంటు పరిధిలో అదిలాబాద్, బోథ్ ,నిర్మల్, ముధోల్ ,ఖానాపూర్ ,కొమరం భీమ్ ఆసిఫాబాద్, సిర్పూర్ ఏడు అసెంబ్లీ ఎన్నికల ఉన్నాయి. ఏడు నియోజకవర్గాలలో పోలైన మొత్తం ఓట్ల సంఖ్య 11 లక్షల 65 వేల 683. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గోడం నగేష్ కు ఐదు లక్షల 58 వేల ఒక వంద మూడు ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణకు నాలుగు లక్షల 71 వేల రెండు వందల ఇరవై ఓట్లు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఒక లక్ష 36,380 ఓట్లు వచ్చాయి. 90 వేల 932 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ పై భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గోడం నగేష్ విజయం సాధించారు.



ఈ గెలుపుతో అదిలాబాద్ పార్లమెంటు స్థానాన్ని మరోసారి కమలం పార్టీ కైవసం చేసుకుంది. గతంలో కమలం పార్టీలో నుండి గెలుపొందిన సోయం బాపూరావును కాదని ఈసారి గోడం నగేష్ కు టికెట్ కేటాయించడంతో అటు కాంగ్రెస్ నాయకులు, బీ ఆర్ఎస్ నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేసుకుని విజయము తమదేనంటే తమదేనని ప్రచారాన్ని చేసుకున్నారు. కానీ వారి ప్రచారాలను విస్మయానికి గురి చేసేలా ప్రజలు మరోసారి కమలం పార్టీకి చెందిన అభ్యర్థికే పట్టం కట్టారు.

# రఘువీర్ రికార్డు విక్టరీ..



సూర్య ప్రతినిధి, హైదరాబాద్ తెలుగు రాష్ట్రాల ఎన్నికల చరిత్రలో ఏ అభ్యర్థి సాధించని ఘన విజయాన్ని లోక్ సభ ఎన్నికల్లో నల్లగొండ స్థానం నుంచి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి కైవశం చేసుకున్నారు. మంగళవారం వెలువడిన లోక్ సభ ఎన్నికల ఫలితాలలో రఘువీర్ రెడ్డి బీజేపీ తరపున బరిలోకి దిగిన శానంపూడి సైదిరెడ్డిపై 5, 59,906 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొంది చరిత్ర సష్టించారు. గతంలో ఈ రికార్డు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేరున ఉండేది. 2011లో కడప లోక్ సభ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేసిన జగన్మోహన్ రెడ్డి 5.43 లక్షల మెజార్టీతో విజయం సాధించారు. ఆ రికార్డును రఘువీర్ రెడ్డి ఇప్పుడు తిరగ రాశారు. రఘువీర్ రెడ్డికి ఈ ఎన్నికల్లో భారీగా ఓట్లు పోలయ్యాయి. పోలైన మొత్తం ఓట్లలో ఆయనకు 5,59,906 దక్కాయి. బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు కేవలం 2,19,344, 2,16,050 ఓట్లు పడ్డాయి.




## మాధవీలతపై అసదుద్దీన్ ఘన విజయం..

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో పోరు హోరా హోరీగా సాగుతోంది. ముఖ్యంగా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీకు, బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత ఇద్దరూ బరిలో నిలిచారు. అయితే ఇప్పటి వరకూ జరిగిన కౌంటింగ్లో రెండు సార్లు మాధవీలత అసదుద్దీన్ పై ఆధిక్యల్లోకి రావడం విశేషం. 12 రౌండు ముగిసే సమయానికి మాధవీలత కంటే అసదుద్దీన్ అధిక్యంలో కొనసాగారు. చివరి వరకు ఫలితం ఉత్కంఠగా సాగింది. ఒకానొక సమయంలో 33వేల ఓట్ల మెజార్టీతో అసదుద్దీన్ కు ఓట్లకు కాస్త దగ్గరగా వచ్చారు మాధవీలత. కానీ చివరి రౌండులో అసదుద్దీన్ విజయం సాధించారు. ఇక అసదుద్దీన్ రాజకీయ నేపథ్యం చూస్తే.. హైదరాబాద్ నియోజకవర్గంలో 1984 నుండి ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అధికంగా ఉన్నారు. అసదుద్దీన్ తండ్రి సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ వరుసగా 6 సార్లు ఈ స్థానంలో గెలుపొందారు. 1996లో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు బీజేపీ తరపున పోటీ చేసి సలావుద్దీన్ చేతిలో 73 వేల ఓట్లతో ఓడిపోయారు.

తండ్రి ప్రస్థానం ముగిశాక 2004, 2009, 2014, 2019 లోక్సభ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి వరుసగా నాలుగోసారి విజయం సాధించారు అసదుద్దీన్ ఓవైసీ. అయితే బీజేపీ నుంచి భగవంత రావు, బీఆర్ఎస్ నుంచి పుస్తె శ్రీకాంత్, కాంగ్రెస్ నుంచి ఫిరోజ్ ఖాన్ పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2024లో ఇదే హైదరాబాద్ నియోజకవర్గం నుంచి ఎంపీగా అసదుద్దీన్ ఒవైసీ పోటీ చేశారు. అయితే ఎప్పుడూ లేనంత టఫ్ ఫైట్?ను ఎదుర్కొన్నారు. బీజేపీ తరపున విరించి హాస్పిటల్ మాజీ ఛైర్మన్ మాధవి లత పోటీ చేశారు.

# ఎగ్జిట్ పోల్స్ అంచనాలన్నీ తారుమారు

● అతికష్టం మీద గట్టెక్కనున్న ఎన్డీఏ కూటమి ● బీజేపీని డీలాపడేసిన పలు రాష్ట్రాలు




తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః లోక్సభ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భారతీయ జనతా పార్టీకి ఆశ్చర్యకరమైన పోకడలు వెలువడుతున్నాయి. 10 రాష్ట్రాల ట్రెండ్స్లో ఆ పార్టీ చాలా స్థానాల్లో వెనుకంజలో ఉంది. రెండు రాష్ట్రాల్లో రిలీఫ్ దొరికినప్పటికీ, అక్కడ స్థానిక పార్టీల పట్టు బలంగా కనిపిస్తోంది. మహారాష్ట్రలో ఇండియా కూటమి ఆధిక్యం బీజేపీ కొంపముంచింది. శివసేన ఉద్ధవ్ వర్గం తమదే అసలైన శివసేన నిరూపించుకుంది. ఉత్తరాది రాష్ట్రాల్లో రైతుల ఆందోళనలు బీజేపీ కొంపముంచినట్టు ఎన్నికల ఫలితాలు చెబుతున్నాయి. పంజాబ్ , హర్యానా , యూపీ , రాజస్థాన్లో బీజేపీ గ్రాఫ్ తగ్గడానికి రైతుల వ్యతిరేకతే ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటులో చంద్రబాబు , నితీష్కుమార్ కీలకం కాబోతున్నారు. ట్రెండ్స్ పరంగా చూస్తే, అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్లో బీజేపీ గాలి తగ్గినట్లు కనిపిస్తోంది. అదే సమయంలో, హర్యానా, బెంగాల్లో కూడా బీజేపీ అభ్యర్థులు వెనుకబడి ఉన్నారు. ఉత్తరప్రదేశ్లోని ప్రముఖ సీటు అమేథీలో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ భారీ ఓట్ల తేడాతో వెనుకంజలో ఉన్నారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి కిషోరి లాల్ శర్మ ముందంజలో ఉన్నారు. ఉత్తరప్రదేశ్లో బీజేపీ 34 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, సమాజ్వాదీ పార్టీ 35 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. అదే సమయంలో కాంగ్రెస్ ఏడు స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. దీని ప్రకారం రాష్ట్రంలోని 80 స్థానాల్లో 44 స్థానాల్లో భారత కూటమి ఆధిక్యంలో ఉంది. అదే సమయంలో ఎన్డీయే 35 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. 2019లో ఉత్తరప్రదేశ్లో బీజేపీ 62 సీట్లు గెలుచుకోగా, 2014తో పోలిస్తే 9 సీట్లు తగ్గాయి. అయితే, ఎగ్జిట్ పోల్ ఫలితాల్లో, పార్టీకి ఈసారి 70 కంటే ఎక్కువ సీట్లు వస్తాయని అంచనా వేసినప్పటికీ, పోకడలు పూర్తిగా వ్యతిరేకంగా కనిపిస్తున్నాయి. ఇదే జోరు కొనసాగితే గతంతో పోలిస్తే బీజేపీ సగం సీట్లు కోల్పోవచ్చు. 40 లోక్సభ స్థానాలు ఉన్న బీహార్లో ఎన్డీఏ 34 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, భారత కూటమి 4 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఇతర పార్టీలు రెండు స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. 2019 ఎన్నికల్లో బీజేపీ 17 సీట్లు గెలుచుకోగా, 16 జనతాదళ్ (యునైటెడ్)కి వచ్చాయి. అంటే ఎన్డీయే పక్షాన 33 సీట్లు వచ్చాయి. ఈసారి కూటమి 34 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, బీజేపీ 13 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. అంటే ఇదే ట్రెండ్ కొనసాగితే ఆ పార్టీకి 4 సీట్లు తగ్గే అవకాశం ఉంది. ట్రెండ్స్ ప్రకారం హర్యానాలో బీజేపీ 5 సీట్లు కోల్పోవచ్చు. 10 లోక్సభ స్థానాల్లో బీజేపీ 5, కాంగ్రెస్ 5 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. గత ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే.. రాష్ట్రంలోని 10కి 10 సీట్లు బీజేపీ గెలుచుకుంది. పశ్చిమ బెంగాల్లో మరోసారి మమతా బెనర్జీ మాయాజాలం ఫలించేలా కనిపిస్తోంది.

అధికార కాంగ్రెస్ 30 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, బీజేపీ 11 స్థానాల్లో మాత్రమే ఆధిక్యంలో ఉంది. అంటే ఆ పార్టీ 7 స్థానాల్లో వెనుకబడినట్లు కనిపిస్తోంది. మణిపూర్లోని రెండు లోక్సభ స్థానాల్లో కూడా కాంగ్రెస్ ఆధిక్యంలో ఉంది.

2019లో మణిపూర్లో బీజేపీ ఒక్క సీటు గెలుచుకుంది. గుజరాత్లోని 26 లోక్సభ స్థానాల్లో ఒకదానిలో కాంగ్రెస్ ఆధిక్యంలో ఉంది. 2019లో 26 స్థానాలకు గానూ ఆ పార్టీ 26 సీట్లు గెలుచుకుంది. రాజస్థాన్లో కూడా బీజేపీ 10 సీట్లు కోల్పోవచ్చు. ట్రెండ్స్లో బీజేపీ అభ్యర్థులు 14 స్థానాల్లో మాత్రమే ఆధిక్యంలో ఉండగా, కాంగ్రెస్ 8 స్థానాల్లో, ఇతర పార్టీలు 3 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. 2019లో రాజస్థాన్లోని 25 స్థానాలకు గాను 14 స్థానాలను బీజేపీ గెలుచుకుంది. కర్ణాటకలోని 28 లోక్సభ స్థానాలపై వెలువడిన ట్రెండ్స్లో బీజేపీ 16 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, 2019లో ఆ పార్టీ 25 స్థానాల్లో విజయం సాధించింది. అదే సమయంలో కాంగ్రెస్కు 9 సీట్లు వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఆ పార్టీ 10 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్కు 1 సీటు రాగా, ఒక సీటు జనతాదళ్ (సెక్యులర్)కి దక్కింది. ఈసారి జేడీఎస్ ఒక స్థానంలో ఆధిక్యంలో ఉంది. పంజాబ్లో బీజేపీ తుడిచిపెట్టుకుపోవచ్చనిపిస్తోంది.

ఎందుకంటే ట్రెండ్స్లో ఆ పార్టీ ఒక్క స్థానంలో కూడా ఆధిక్యంలో లేదు. రాష్ట్రంలోని 13 స్థానాల్లో కాంగ్రెస్ 7, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) మూడు స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, శిరోమణి అకాలీదళ్ అభ్యర్థి ఒక చో ఆధిక్యంలో ఉన్నారు. 2019లో పంజాబ్లో బీజేపీ రెండు సీట్లు గెలుచుకుంది. తెలంగాణ, ఒడిశాలో బీజేపీకి ఊరట లభించింది. ఒడిశాలోని 21 స్థానాలకు గాను 18, తెలంగాణలోని 17కి 8 స్థానాల్లో బీజేపీ ఆధిక్యంలో ఉంది. 2019లో ఆ పార్టీ ఒడిశాలో 8 సీట్లు, తెలంగాణలో 4 సీట్లు గెలుచుకుంది.

ట్రెండ్స్ ప్రకారం ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీ సీట్లు రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. ఇక ఆంధ్రప్రదేశ్ ఓట్ల లెక్కింపులో ఎన్డీయే కూటమి భారీ ఆధిక్యంతో దూసుకుపోతోంది. మొత్తం 25 స్థానాల్లో టీడీపీ 16, బీజేపీ 3, జనసేన 2 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. కాంగ్రెస్ మాత్రం ఈ ఎన్నికల్లో అనూహ్యంగా పుంజుకుంది. 2024 ఎన్నికల తరువాత 100 సీట్లకు చేరువలో కాంగ్రెస్ ఉంది. రాహుల్గాంధీ, ప్రియాంకాగాంధీ దేశవ్యాప్త ప్రచారం పార్టీకి బాగా కలిసివచ్చింది. గతంలో పోలిస్తే మైనారిటీ ఓట్లను తమవైపు తిప్పుకోవడంలో కాంగ్రెస్ నేతలు సక్సెసయ్యారు. ముఖ్యంగా బీజేపీ అధికారం లోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారన్న ప్రచారం బాగా కలిసి వచ్చింది

# సత్తాచాటిన కాంగ్రెస్, బీజేపీ

● తూర్పున హస్తం, పడమర కమలం విజయం ● పార్లమెంట్ సీట్లను పంచుకున్న జాతీయ పార్టీలు ● కనీసం ఖాతా తెరవని బీఆర్ఎస్

● పార్టీలు మారిన రంజిత్ రెడ్డి, సునితారెడ్డి, దానం, నీలంలకు తప్పని పరాజయం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా... తెలంగాణలోని 17 స్థానాల్లో కాంగ్రెస్, బీజేపీలు చెరిగసం (ఎనిమిదేసి) సీట్లు కైవసం చేసుకున్నాయి. శరామామూలుగా హైదరాబాద్లో మరోసారి ఎంఐఎం తన ప్రభావాన్ని నిలుపుకున్నది. అయితే మంగళవారం నాడు వెలువడిన ఫలితాల్లో రెండు జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు యాదృశ్చికంగా తూర్పు, పడమరలను సమానంగా పంచుకున్నాయి. తెలంగాణాకు పరమర భాగంలో ఉన్నఆదిలాబాద్ నుంచి మొదలుకొని జహీరాబాద్ మినహా... నిజామాబాద్, కరీంనగర్, మెదక్, చేవెళ్ల, సికింద్రాబాద్, మల్కాజ్గిరి, మహబూబ్నగర్ నియోజవర్గాల్లో బీజేపీ విజయం సాధించగా... తూర్పు భాగంలో ఉన్న పెద్దపల్లి, మహబూబాబాద్, వరంగల్, ఖమ్మం, భోనగిరి, నల్లగొండ, నాగర్కర్నూల్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పాగా వేసింది. ఇక తెలంగాణ మధ్యభాగమైన హైదరాబాద్లో శరామామూలుగానే ఎంఐఎం తన ప్రభావాన్ని నిలుపుకుంది.

ఖాతా తెరవని బీఆర్ఎస్


ఉద్యమ పార్టీగా తెలంగాణ సాధించిన పార్టీగా గత ఐదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ 2024 సార్వత్రిక ఎన్నికల్లో కనీసం ఖాతా తెరువలేకపోయింది. పోటీ చేసిన 17 స్థానాలకు గాను 17 స్థానాల్లో పరాజయం మూటగట్టుకుంది. తొమ్మిది మంది సిట్టింగ్ ఎంపీ స్థానాలు కలిగిఉన్న బీఆర్ఎస్ తాజా సార్వత్రిక ఎన్నికల్లో కనీసం పోటీ ఇవ్వలేకపోయింది కదా.. కనీసం రెండో స్థానంలో కూడా నిలువలేక చతికిల పడింది.

పార్టీ మారి పరాజయం చెంది.?

సార్వత్రిక ఎన్నికలకు ముందు చోటు చేసుకున్న అనేక సమీకరణాల్లో భాగంగా పార్టీలు మారిన నేతలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. టిక్కెట్ల వేటలో పార్టీలు మారిన పట్నం సునితారెడ్డి, గడ్డం రంజిత్రెడ్డి, దానం నాగేందర్, నీలం మధు, ఆర్మూరి రమేష్, బీబీ పాటిల్, ఆర్.ఎస్.ప్రవీణ్కుమార్, నోముల భరత్ తదితరులందరూ పరాజయం పాలయ్యారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన కడియం కావ్య ఇందుకు విరుద్ధంగా విజయం సాధించింది.

# రాహుల్ దెబ్బ అదిరిందా!

● బీజేపీ రిజర్వేషన్లను తొలగిస్తుందన్న రాహుల్ మాటలను నమ్మిన జనం ● జనగణనలో కుల గణనకు ఓకే అన్న కాంగ్రెస్ ● కమలం పార్టీకి ఊహించని షాక్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: 2024 ఎన్నికల పోరులో కాంగ్రెస్ భారీ విజయాన్ని అందుకుంటోంది. గత 10 ఏళ్లలో పార్టీ అత్యుత్తమ పనితీరు కనబరుస్తోంది. ఎందుకంటే ఓట్ల లెక్కింపు కొనసాగుతున్న తరుణంలో అధికార ఎన్డీయే, ప్రతిపక్ష ఇండియా కూటమి మధ్య తీవ్ర పోటీ నెలకొంది. అయితే ఈసారి కూడా బీజేపీ ఆధిక్యంలో ఉంది. దాదాపు 4 గంటల కౌంటింగ్ తర్వాత ఎన్నికల కమిషన్ డేటాను పరిశీలిస్తే, బీజేపీ 234 స్థానాలను కైవసం చేసుకునేలా కనిపిస్తోంది. కాంగ్రెస్ 94 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఈ విధంగా చూస్తే కాంగ్రెస్ గత పదేళ్లలో అత్యంత పటిష్టమైన పనితీరు కనబరిచినట్లుగా తెలుస్తోంది. కాంగ్రెస్ పనితీరు చూస్తుంటే రాహుల్ గాంధీ ట్రిక్ ఫలించిందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిజానికి లోక్సభ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. ఇది చాలా చర్చనీయాంశమైంది. రాహుల్ గాంధీ మొదటి రోజు నుంచే సేవలను అందజేస్తామని హామీ ఇచ్చేందుకు ఈ పదాన్ని ఉపయోగించారు. కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతినెలా డబ్బులు ఇస్తామని రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీలో చెప్పారు. రాహుల్ గాంధీ చేసిన ఈ వ్యాఖ్య ఎన్నికల సమయంలో వార్తల్లో నిలిచిపోయింది. ఎన్నికల కౌంటింగ్ లో వస్తోన్న ఫలితాలు చూస్తుంటే.. కాంగ్రెస్ పనితీరు మెరుగుపడిందనే దానిపై చర్చ జరుగుతోంది. రాహుల్ గాంధీ ట్రిక్ ఫలించిందని అంటున్నారు. ఎందుకంటే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 మార్కును టచ్ చేసేలా కనిపిస్తోంది. గతంలో 2014 లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 44 సీట్లు గెలుచుకుంది. 2019లో దాని పేరు మీద 52 సీట్లు వచ్చాయి. దీంతో ఈసారి కాంగ్రెస్ పనితీరు బాగానే ఉంది. పగటిపూట 11 గంటల వరకు ట్రెండ్స్ను పరిశీలిస్తే, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకు 299 సీట్లు రాగా, భారత కూటమికి 221 సీట్లు వచ్చాయి. ఎన్నికల సంఘం గణాంకాలను పరిశీలిస్తే, బీజేపీ 237 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, ఒక స్థానంలో విజయం సాధించింది. మరోవైపు కాంగ్రెస్కు 97 సీట్లు వచ్చాయి. యూపీలో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. యూపీలో బీజేపీ 36 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. సమాజ్వాదీ పార్టీకి 34, కాంగ్రెస్కు 7 సీట్లు వచ్చాయి.

# 7 నుంచి టీచర్ల బదిలీలు

విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో గత విద్యా సంవత్సరంలో అర్ధాంతరంగా ఆగిపోయిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ఈనెల 7వ తేదీ నుంచి తిరిగి మొదలవుతుందని, అందుకు కాలపట్టికను జారీచేస్తామని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం వెల్లడించారు. ఆ ప్రక్రియను ఈ నెల 20వ తేదీ నాటికి పూర్తి చేయాలనుకుంటున్నామన్నారు. పాలిసెట్ ఫలితాల విడుదల అనంతరం ఆయన సోమవారం విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఈనెల 6 నుంచి బడిబాట కార్యక్రమాన్ని సీఎం రేవంత్రెడ్డి ప్రారంభిస్తారని, ఆయనతోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు పలు పాఠశాలలను కూడా సందర్శిస్తారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజు నియంత్రణకు విధి విధానాల దస్త్రాన్ని ముఖ్యమంత్రికి పంపామని, ఆమోదం లభించిన అనంతరం 317 జీవో, డీఎస్సీ 2008పై మంత్రి శ్రీధర్బాబు ఛైర్మన్గా ఉన్న మంత్రివర్గ ఉప సంఘానికి పంపిస్తామని చెప్పారు. ఆ కమిటీ చర్చించిన అనంతరం ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని, మొత్తానికి 2025-26 విద్యా సంవత్సరంలో ఫీజుల నియంత్రణ చట్టం అమల్లోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నెల 15వ తేదీ నాటికి 9 వర్సిటీలకు శాశ్వత ఉపకులపతులను (వీసీలను) నియమించాలని గడువు నిర్దేశించామని, ఆలోపు పూర్తికావొచ్చని చెప్పారు. అన్వేషణ కమిటీల సమావేశాలపై రెండు మూడు రోజుల్లో స్పష్టత వస్తుందన్నారు. ఈనెల 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్నందున చిన్న చిన్న మరమ్మతుల పనులన్నీ పూర్తిచేస్తున్నట్లు చెప్పారు. కొత్త పంచాయతీల్లో ప్రారంభిస్తున్న పాఠశాలల కోసం విద్యావాలంటీర్లు అవసరం లేదని, ఇప్పటికే ఉన్న ఉపాధ్యాయులను వినియోగించుకుంటామని తెలిపారు. ప్రాథమికోన్నత పాఠశాల(యూపీఎస్)ల్లో చాలాచోట్ల 6, 7 తరగతుల విద్యార్థులు లేరని, యూపీఎస్ వ్యవస్థను తొలగించి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విధానాన్ని కొనసాగించవచ్చు కదా అన్న ప్రశ్నకు దానిపై సమీక్షించి నిర్ణయం తీసుకుంటామన్నారు. నూతన విద్యావిధానాన్ని (ఎన్ఈపీ) దేశంలో 7 రాష్ట్రాలు వ్యతిరేకించాయని, అందులో తెలంగాణ కూడా ఉందని చెప్పారు. దానిపై ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. 6, 7 తరగతులకు గణితాన్ని.. గణిత, భౌతికశాస్త్రం ఉపాధ్యాయుల్లో ఎవరు బోధించాలన్న దానిపై వివాదం కొనసాగుతున్నందున రాష్ట్రస్థాయిలో ఒకటే విధానం కాకుండా ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న భౌతికశాస్త్రం, గణిత ఉపాధ్యాయులకు సమానంగా పీరియడ్లు వచ్చేలా పాఠశాలల వారీగా అమలు చేస్తామన్నారు.

# చరిత్ర తిరగరాసిన కాంగ్రెస్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ పనైపోయిందని అన్నారు. అదొక చచ్చిన పాములాంటిదని హేళన చేశారు. ఆ పార్టీ ఇంకెప్పుడూ కేంద్రంలో అధికారంలోకి రాదని.. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అసలు 2024 ఎన్నికల తర్వాత కాంగ్రెస్ అస్థిత్వమే ఉండదని పేర్కొన్నారు. కానీ.. పడి లేచిన కెరటంలా కాంగ్రెస్ అనూహ్యంగా పునరాగమనం ఇచ్చింది. తన పని అయిపోలేదని, అసలు కథ మొదలైందంటూ భారీగా పుంజుకుంది. 'అప్ కీ బార్ 400' అనే నినాదంతో బరిలోకి దిగిన బీజేపీకి దిమ్మతిరిగేలా షాకిచ్చింది. గత పదేళ్లుగా సాధ్యం కాని 100 సీట్ల మార్కు దాటేసి చరిత్ర తిరగరాసింది. మంగళవారం జరుగుతున్న ఓట్ల లెక్కింపులో భాగంగా.. కాంగ్రెస్ పార్టీ ఈసారి 100 సీట్లు గెలుస్తుందని ఎలక్షన్ కమిషన్ తన వెబ్సైట్లో పేర్కొంది. 2014 తర్వాత కాంగ్రెస్ పార్టీ ఈ రిమార్కబుల్ ఫీట్ని అందుకోవడం ఇదే మొదటిసారి. 2014 లోక్సభ ఎన్నికల్లో మొత్తం 464 సీట్లలో పోటీ చేసిన కాంగ్రెస్.. కేవలం 44 సీట్లు మాత్రమే కైవసం చేసుకుంది. అనంతరం 2019 ఎన్నికల్లో 421 సీట్లలో పోటీ చేయగా.. 52 స్థానాల్లోనే నెగ్గింది. కానీ.. మల్లికార్జున అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ఈసారి భారీగా పుంజుకుంది. ఏకంగా 100 స్థానాల్లో ఆధిక్యం సాధించింది. మల్లికార్జున ఖర్గే వేసిన రాజకీయ వ్యూహాలు, రాహుల్ గాంధీ చేసిన పాదయాత్ర కష్టమే.. ఈ ఫలితానికి కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.

2009లో యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ లీడ్గా కాంగ్రెస్ పార్టీ 206 సీట్లను సొంతం చేసుకుంది. కానీ.. ఆ తర్వాత క్రమంగా లెక్కలు మారుతూ వచ్చాయి. కాంగ్రెస్పై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు రావడం, అదే సమయంలో మోదీ పేరు మార్మోగిపోవడంతో.. కాంగ్రెస్ పతనం మొదలైంది. 2014 ఎన్నికల్లో ఆ పార్టీ 206 నుంచి 44 సీట్లకు పడిపోయింది. అంటే.. 162 సీట్లు కోల్పోయింది. ఓట్ల పరంగా చూసుకుంటే.. 9.3 శాతం ఓట్లు కోల్పోయింది. ఆ ఎన్నికల్లో ఎన్డీఏ 543 సీట్లలోని 336 సీట్లు గెలుచుకోగా.. బీజేపీ సొంతంగా 282 సీట్లు కైవసం చేసుకుంది. కొన్ని రాష్ట్రాల్లో క్లీన్ స్వీప్ చేసి.. అతిపెద్ద సింగిల్ పార్టీగా అవతరించింది. ఇక 2019 విషయానికొస్తే.. బీజేపీ మరింత విజృంభించింది. సొంతంగా 303 సీట్లు కైవసం చేసుకున్న ఆ పార్టీ.. మిత్రపక్షాలతో కలిసి 353 సీట్లు గెలుచుకుంది. ఆ రెండు ఎన్నికల్లో తాము సృష్టించిన సునామీ చూసి.. ఈసారి అంతకుమించి ప్రభంజనం సృష్టించబోతున్నామని బీజేపీ భావించింది. అయోధ్యలోని రామమందిర అంశం కూడా కలిసొస్తుందనుకొని.. అప్కీ బార్ 400 పార్ అనే నినాదాన్ని పదే పదే రిపీట్ చేస్తూ వచ్చింది. అసలు కాంగ్రెస్ ఉనికే లేకుండా పోతుందని బీజేపీ నేతలు చెప్తూ వచ్చారు. కానీ.. వాళ్లందరినీ సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తూ కాంగ్రెస్ ఈసారి సెంచరీ కొట్టేసింది.

# బీఆర్ఎస్ ఫినిక్స్ పక్షిలాంటిది


మళ్లీ పుంజుకుని ప్రజల పక్షాన నిలబడతాం : కేటీఆర్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిఃఎ బీఆర్ఎస్ పార్టీ ఫినిక్స్ పక్షిలాంటిది అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. లోక్సభ ఎన్నికల్లో ఓటమి నిరాశ కలిగించేదే అయినప్పటికీ.. తిరిగి పుంజుకుని ఎప్పటిలాగే ప్రజల పక్షాన నిలబడతామని స్పష్టం చేశారు. లోక్సభ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ట్విట్టర్ (ఎక్స్) వేదికగా కేటీఆర్ స్పందించారు. టీఆర్ఎస్ పార్టీ స్థాపించినప్పటి నుంచి గడిచిన 24 ఎన్నికల్లో ఎన్నో ఉత్థానపతనాలు చూశామని కేటీఆర్ అన్నారు. ఇందులో తెలంగాణ సాధననే తమకు అతిపెద్ద కీర్తి అని చెప్పారు. వరుసగా రెండు అసెంబ్లీ ఎన్నికల్లో తమకు పట్టం కట్టారని అన్నారు. ఇప్పుడు 1/3 సీట్లతో ప్రతిపక్షంగా ఉన్నామన్నారు. అయితే ఇవాల్టి లోక్సభ ఎన్నికల ఫలితాలు తమకు నిరాశ కలిగించాయని.. అయినప్పటికీ తిరిగి పుంజుకుని ప్రజల పక్షాన నిలబడతామని తెలిపారు.

# కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో శ్రీగణేశ విజయం


9,725 ఓట్ల మెజార్టీతో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి శ్రీగణేశ్ గెలుపొందారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి శ్రీగణేశ్, బీజేపీ నుంచి వంశతిలక్, బీఆర్ఎస్ నుంచి నివేదిత సాయన్న పోటీ చేశారు. సమీప బీఆర్ఎస్ అభ్యర్థిపై శ్రీగణేశ్ 9,725 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. శ్రీగణేశ్ 2018, 2023లలో బీజేపీ నుంచి పోటీ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి టిక్కెట్ దక్కించుకున్నారు.

# నితీష్ కుమార్, చంద్రబాబు ఎన్డీయే కూటమిలో ఉండేనా?

కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో బీజేపీకీ.. బాబూ, నితీష్ కుమార్ కీలకమే



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటిమికి ఆశించిన ఫలితాలు దక్కలేదు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కేంద్రప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా మారారు. ప్రస్తుతం ఎన్డీయే కూటిమిలో కొనసాగుతున్న ఈ ఇరువురు నేతలు మోడీకి మద్దతు ఇస్తారా..లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికలకు ముందు 400 దాటాలని ప్రధాని నరేంద్ర మోడీ నినాదాలు చేశారు. అయితే నేడు దేశవ్యాప్తంగా ఈవీఎంలు తెరుచుకునే సరికి బీజేపీ 250 సీట్లలోపే ఇరుక్కుపోయిందని అన్నారు. అటువంటి పరిస్థితిలో, బిజెపి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయదు. మ్యాజిక్ ఫిగర్ 272 కి చేరుకోవడానికి మిత్రపక్షాలు అవసరం. ఇలాంటి పరిస్థితుల్లో బీహార్ సీఎం నితీష్ కుమార్, ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు నాయుడు బీజేపీకి మద్దతుగా మారారు. బీహార్లో మొత్తం 15 స్థానాల్లో జేడీయూ, ఆంధ్రాలో టీడీపీ 16 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. ఇదొక్కటే కాదు, ఆంధ్రాలో చంద్రబాబు నాయుడు, బీజేపీ కూటమి దాదాపు 150 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఈ విధంగా చంద్రబాబు నాయుడుకు లాటరీ తగిలింది. రాష్ట్రానికి సీఎం కావాలంటే కేంద్ర ప్రభుత్వంలో కూడా జోక్యం చేసుకుంటారు. ఇంతకుముందు కూడా ఇద్దరు నాయకులు కింగ్మేకర్లుగా ఉన్నారు.అటల్ బిహారీ వాజ్పేయి హయాంలో ప్రభుత్వంలో భాగంగా ఉన్నారు. ఈ విధంగా చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్లకు మరోసారి పాత దశ తిరిగి వచ్చింది. కేవలం 17 స్థానాల్లో పోటీ చేసి 16 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నందున ఇది చంద్రబాబు నాయుడికి పెద్ద విజయం. బీజేపీకి టీడీపీకి 16 సీట్లు, జేడీయూకి 14 సీట్లు వస్తే, దాదాపు 245 సీట్లతో ఆ పార్టీ 275 క్లెయిమ్తో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదు. దీంతో పాటు ఏక్నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన కూడా 7 సీట్లు గెలుచుకునే అవకాశం ఉంది. 280 కంటే ఎక్కువ సంఖ్య సులభంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. చంద్రబాబు నాయుడు కూడా 2014, 2019లో బీజేపీలో ఉండి ఆ తర్వాత కాంగ్రెస్లో చేరారు. ఆ తర్వాత ఈ ఏడాది మార్చిలో తిరిగి ఎన్డీయేలోకి వచ్చారు. ఇది మాత్రమే కాదు, నితీష్ కుమార్ ఇండియా కూటమిని ఏర్పాటు చేసిన నాయకుడు కూడా, కానీ ఎన్నికలకు ముందు బిజెపిలో చేరారు. ఇప్పుడు బీహార్లో రెండు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని నడుపుతున్నాయి. ఆ విధంగా ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్లు బీజేపీలో చేరడం ఆ పార్టీకి బాగా కలిసొచ్చింది. ఇప్పుడు వాటిని నిర్వహించడం ఆయనకు అంత కష్టమేమీ కాదు, ప్రభుత్వాన్ని సులభంగా ఏర్పాటు చేయగలుగుతారు. పవన్ కళ్యాణ్ కూడా ఎన్డీయేలో ఉన్నారు. ఆ పార్టీ రెండు సీట్లు గెలుచుకుంది. ఇది మాత్రమే కాదు, చిరాగ్ పాశ్వాన్ పార్టీ లోక్ జనశక్తి రామ్ విలాస్ కూడా 5 స్థానాల్లో ముందంజలో ఉంది. అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ ఒక స్థానంలో ఆధిక్యంలో ఉంది. ఈ మొత్తం కలిపితే ఎన్డీయే ఖాతా 290 సీట్లకు చేరుకుంటుంది. ఈ విధంగా బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా దూసుకెళ్తుండగా, ఆశించిన మేరకు ఈ సీట్లు చాలా తక్కువ. ఇలా చేస్తే ఎన్డీయే ప్రభుత్వం తన పదవీకాలం అంతా నితీష్ కుమార్, చంద్రబాబు నాయుడులపైనే ఆధారపడాల్సి వస్తుంది.

# మందిర్ మంతర్..జంతర్ మంతర్

● కలిసి రాని రాముడు

● బీజేపీని దారుణంగా దెబ్బతీసిన యూపీ, రాజస్థాన్, మహారాష్ట్ర..



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః బీజేపీ అయోధ్య రామమందిరం కలిసి రాలేదు. మందిర్ మంతర్..జంతర్ మంతర్గా మారింది. ఎగ్జిట్ పోల్స్ చెప్పిన విధంగా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి లాండ్ స్లైడ్ విక్టరీ సాధించ లేదు. గతం పోలిస్తే చాలా స్థానాల్లో బీజేపీకి గట్టి పోటీ ఎదురవుతోంది. ముఖ్యంగా ఢిల్లీలో అధికారం రావాలంటే ఉత్తర్ ప్రదేశ్ చాలా కీలకమైంది. అయితే, చాలా ఏళ్లుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న ఈ రాష్ట్రంలో ఆ పార్టీ ఇబ్బందికర పరిస్థితుల్ని ఎదుర్కొంటోంది. ఉత్తర్ ప్రదేశ్ మాత్రమే కాకుండా రాజస్థాన్, మహారాష్ట్రల్లో కూడా ఇండియా కూటమి సత్తా చాటుతోంది. రామ మందిర నిర్మాణం ఉత్తర్ ప్రదేశ్లో కీలకంగా మారుతుందని అనుకున్నప్పటికీ, సమాజ్వాదీ పార్టీ, కాంగ్రెస్ కూటమి ఈ అంచనాలను తారుమారు చేసింది. 2014, 2019లో బీజేపీకి అధికారాన్ని కట్టబెట్టిన యూపీ, ఈ సారి మాత్రం మార్పు కోరుకుంటున్నట్లు కనిపించింది. మొత్తం 80 ఎంపీ స్థానాలు ఉన్న ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం ఇండియా కూటమి 41 స్థానాల్లో, బీజేపీ 38 స్థానాల్లో మాత్రమే ఆధిక్యతను కొనసాగిస్తోంది. మరోవైపు రాజస్థాన్ రాష్ట్రంలోని 25 ఎంపీ సీట్లలో బీజేపీ 14 స్థానాల్లో, కాంగ్రెస్ కూటమి 10 స్థానాల్లో ఆధిక్యతను ప్రదర్శిస్తున్నాయి. ఐదు నెలల క్రితం రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన బీజేపీకి ఈ ఫలితాలు షాక్ ఇస్తున్నాయి. దీంతో పాటు మహారాష్ట్రలో 17 సీట్లలో ఎన్డీయే కూటమి లీడింగ్లో ఉండగా, 30 స్థానాల్లో ఇండియా కూటమి ఆధిక్యతను కనబరుస్తోంది.



## మరోసారి నిజమైన స్పీకర్ సెంటిమెంట్

అమరావతి : మరోసారి స్పీకర్ సెంటిమెంట్ నిజమైంది. 2019లో కోడెల ఓడిపోవడం, తెదేపా అధికారం కోల్పోవడం జరిగితే ఈ సారి వైకాపా అధికారం కోల్పోవడం తో పాటు స్పీకర్ తమ్మినేని ఓటమి పాలవ్వడం చూడొచ్చు.ఏపీ అసెంబ్లీ ఎన్నికల విషయంలో స్పీకర్ సెంటిమెంట్ మరోసారి నిజమైంది. 2014 నుంచి 2019 వరకు తెదేపా ప్రభుత్వ హయాంలో అసెంబ్లీ స్పీకర్ గా పనిచేసిన కోడెల శివప్రసాదరావు 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం అదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ 2019 నుంచి 2024 వరకు వైకాపా ప్రభుత్వ హయాంలో స్పీకర్ గా పనిచేసిన తమ్మినేని సీతారాం ఈ సారి ఆముదాల వలస నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు.సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి తెదేపా టికెట్ తో రెండో సారి గెలుద్దామనుకున్న కోడెల 2019లో వైకాపా అభ్యర్థి అంబటి రాంబాబు చేతిలో 20 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడిపోయారు. మళ్లీ ఈ సారి కూడా ఆ లెక్క ఏ మాత్రం తప్పలేదు. ఆముదాలవలసలో తెదేపా అభ్యర్థి కూన రవికుమార్ చేతిలో వైకాపా అభ్యర్థిగా పోటీ చేసిన స్పీకర్ తమ్మినేని సీతారామ్ 33 వేల ఓట్ల తేడాతో ఘోరంగా ఓడిపోయారు. దీంతో స్పీకర్ ఓడితే పార్టీ ఓడుతుందన్న సెంటిమెంట్ మళ్లీ నిజమైంది. స్పీకర్ విలువ కాపాడుతున్నారా? అసెంబ్లీ స్పీకర్ అంటే.. ఉన్నత మైన ఆ సభను సజావుగా నడిపే గౌరవ ప్రదమైన పోస్టు కానీ.. ఏళ్లుగా ఈ పదవికి అధికార పక్షం నుంచి ఎన్నికయ్యే క్యాండిడేట్లు న్యాయం చేయట్లేదు. అసెంబ్లీ స్పీకర్ గా ఉత్తమ సాంప్రదాయాలు నెలకొల్పకపోవడం, నిష్పాక్షికంగా కాకుండా ఏకపక్షంగా వ్యవహరించడం, పార్టీ వ్యవహారాల్లో పాలుపంచుకోవడం వంటివి చేయడంతో ఆ పోస్టుకు అపఖ్యాతి తీసుకొచ్చిన సంస్కృతి గత రెండు దఫా ప్రభుత్వాల్లో చూశాం.

# టిడిపి ప్రభంజనం



● 14 అసెంబ్లీ 2 ఎంపీ స్థానాలు కైవసం ● రాష్ట్ర చరిత్రలో ఈ గతంలో ఎన్నడు లేని విధంగా భారీ విజయం ● కూటమికి పట్టం కట్టిన ఉమ్మడి అనంత జిల్లా ప్రజలు ● హామీలే పని చేశాయి అంటూ పెద్ద ఎత్తున హర్షం

అనంతపురం మేజర్ న్యూస్ జూన్ 04 : తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రభంజనాన్ని సృష్టించింది. రాజకీయ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే విధంగా 14 అసెంబ్లీ రెండు పార్లమెంట్ స్థానాలలో తన సత్తాను చాటుకుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కనీసం బోనీ కూడా కొట్టకుండా చేసి తెలుగుదేశం పార్టీ జిల్లా చరిత్రలో తిరుగులేని పార్టీగా ఎదిగింది. కౌంటింగ్ ప్రారంభం నుంచి సాయంత్రం కౌంటింగ్ ముగిసే వరకు కూడా తెలుగుదేశం పార్టీ తన ఆధిక్యతను ప్రదర్శించింది. దీంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో తిరుగులేని పార్టీగా ఎదిగింది. అన్ని నియోజకవర్గాలలోను క్లీన్ స్వీప్ సాధించి జిల్లాలో ప్రత్యేక బలమైన పార్టీగా ఎదిగింది. 14 అసెంబ్లీ స్థానాలు రెండు పార్లమెంట్ స్థానాలలో అఖండ విజయాన్ని సాధించి జిల్లాలో తిరుగులేని పార్టీగా ఎదిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లా చరిత్రలో అఖండ మెజారిటీతో తన సత్తాను చాటింది. ఏకంగా అన్ని నియోజకవర్గాలలోను విజయం సాధించి అనంతపురం జిల్లా అంటే తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని మరోసారి నిరూపించింది. అన్ని నియోజకవర్గాలలోను తెలుగుదేశం పార్టీ విజయం సాధించడంపై ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఇచ్చిన హామీల వల్లనే గెలుపొందామంటూ వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు.

విజయీభవ

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్డీఏ కూటమికి సంబంధించిన 13 టిడిపి అభ్యర్థులు ఒక బిజెపి అభ్యర్థి ఘన విజయాన్ని నమోదు చేశారు. వారితోపాటు రెండు పార్లమెంటు స్థానాలలోనూ వారు విజయం సాధించి తమ సత్తాను చాటారు.

ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో 102046 ఓట్లను పయ్యావుల కేశవ్ దక్కించుకొని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై విశ్వేశ్వర్ రెడ్డి పై 21, 704 ఓట్ల మెజారిటీని సాధించారు.

గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం 101700 ఓట్లను సాధించి సమీప ప్రత్యర్థి వై వెంకట్రామిరెడ్డి పై 6826 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గంలో బాలకృష్ణ 105778 ఓట్లను సాధించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దీపికపై 31602 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

సింగనమల లో బండారు శ్రావణి శ్రీ 6826 మెజార్టీ సాధించారు. కదిరి నియోజకవర్గంలో కందికుంట వెంకటప్రసాద్ 6266, మడకశిరలో 25 ఓట్లతో ఎమ్మెస్ రాజు విజయం సాధించారు. అనంతపురంలో దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ 23023, కళ్యాణదుర్గంలో అమిలినేని సురేంద్రబాబు 37795 ఓట్లతో విజయం సాధించారు. ధర్మవరంలో బిజెపి అభ్యర్థి సత్యకుమార్ 7912 విజయం సాధించారు. తాడిపత్రిలో జెసి అస్మిత్ రెడ్డి 29068, రాప్తాడు లో పరిటాల సునీత 23329 భారీ మెజారిటీతో విజయం సాధించారు. పుట్టపర్తి లో పల్లె సింధూర రెడ్డి 9870 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కదిరిలో కందికుంట వెంకటప్రసాద్ 6266 ఓట్లతో మెజారిటీ సాధించారు. పెనుగొండలో అఖండ విజయంతో సవితమ్మ 33629 ఓట్లతో విజయం సాధించింది.

# తగ్గేదేలేదన్న మమత

● బెంగాల్‌లో పారని మోడీ వ్యూహాలు
● బీజేపీకి తప్పని నిరాశ - సీట్లు పోగొట్టుకున్న వైనం



కోల్కతా : సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రాష్ట్రాల్లో బంగాల్ ఒకటి. అయితే అక్కడ మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ దూకుడును బీజేపీ ఏమాత్రం అడ్డుకోలేక పోతున్నట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలో ఉన్న మొత్తం 42 లోక్‌సభ స్థానాల్లో టీఎంసీ 29 స్థానాల్లో ఆధిక్యం ప్రదర్శించగా , బీజేపీ 12 స్థానాల్లో గెలుపొందింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 22 స్థానాల్లో టీఎంసీ గెలుపొందగా, బీజేపీ 18 స్థానాల్లో విజయం సాధించింది.ఈ సార్వత్రిక ఎన్నికల్లో భాజపా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ ఒకటి. అయితే, ఇక్కడ మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ దూకుడును ఏమాత్రం అడ్డుకోలేక పోతున్నట్లు కనిపిస్తోంది. క్రితం లోక్‌సభ ఎన్నికల్లో 18 స్థానాల్లో విజయం సాధించిన భాజపా.. ఈసారి 10 సీట్లకే పరిమితమైపోతున్నట్లు ఫలితాలను బట్టి తెలుస్తోంది. టీఎంసీ మాత్రం 31 స్థానాల్లో సత్తా చాటుతోంది. ఎన్నికల సంఘం వెల్లడిస్తోన్న సమాచారం ప్రకారం..

రాష్ట్రంలో మొత్తం 42 లోక్‌సభ స్థానాలు ఉండగా.. తృణమూల్ కాంగ్రెస్ 31 స్థానాల్లో ముందంజలో ఉంది. పది స్థానాల్లో మాత్రమే భాజపా లీడ్ కొనసాగుతోంది. కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అధీర్ రంజన్ చౌధరీ గెలుపు దిశగా పయనిస్తున్నారు. ఓట్ల శాతంలోనూ తృణమూల్ కాంగ్రెస్ 47శాతం ఓట్లతో దూసుకెళ్తోంది. భాజపా 37శాతం, కాంగ్రెస్ 4.63శాతం ఓట్లతో తమ ఆధిక్యాలను ప్రదర్శిస్తున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 22 స్థానాల్లో గెలుపొందిన టీఎంసీ.. ఈసారి మరింత బలపడి 31 స్థానాలను కైవసం చేసుకునే దిశగా వెళ్తోంది.

ఫలితాల ధోరణిపై టీఎంసీ స్పందిస్తూ.. రాష్ట్రంలో తాము ఆశించిన రీతిలోనే ఫలితాలు వచ్చాయని పేర్కొంది. భాజపా ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఓటు వేశారని, మమతా బెనర్జీ ప్రభుత్వ విధానాలపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని తాజా ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయని తెలిపింది. ఎగ్జిట్ పోల్స్ కూడా భాజపా అనుకూల మీడియా ఇచ్చిన అంచనాలేనని ఈ ఫలితాలు రుజువు చేస్తున్నాయని అభిప్రాయపడింది.

# చిత్తూరు జిల్లాలో... కూటమిదే హవా



● 14 అసెంబ్లీ స్థానాలకు 13 కూటమి విజయం ● పుంగనూరు స్థానంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధిక్యత ● అయితే కౌంటింగ్ ప్రక్రియ ఆగిపోయింది ● తిరుపతి చిత్తూరు రెండు ఎంపీ స్థానాల్లో తిరుపతి టికెట్ వైసీపీ కైవసం చేసుకోగా చిత్తూరు కూటమిదే పైచేయి ● ప్రజా తీర్పుతో తలకిందులైన వైసిపి ఫలితాలు ● ఆనందోత్సాహాల నడుమ సంబరాలు జరుపుకుంటున్న టిడిపి నేతలు తెలుగు తమ్ముళ్లు మహిళ నేతలు కార్యకర్తలు అభిమానులు

అమరావతి మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లో మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగింది. దీనిలో భాగంగా ఉమ్మడి తిరుపతి చిత్తూరు జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాలకు రెండు ఎంపీ స్థానాలకు గాను 13 అసెంబ్లీ స్థానాల్లో కూటమి విజయం సాధించింది. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధిక్యతలో కొనసాగుతున్నారు. అయితే ఈవీఎంలు తెరిచి ఉండడంతో పుంగనూరులో కౌంటింగ్ ప్రక్రియ ఆగిపోయింది. ఇప్పటికే తిరుపతి జిల్లాలో గూడూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెరుగ మురళీధర్ పై టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ 19015 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సూళ్లూరుపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య పై టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ 28,362 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. వెంకటగిరి నియోజకవర్గ పరిధిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుపల్లి రామ్ కుమార్ రెడ్డి పై టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కురగొండ్ల లక్ష్మీ సాయి ప్రియ 15454 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డి పై టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి 41 ,979 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సత్యవేడు నియోజకవర్గ పరిధిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూక తోటి రాజేష్ పై టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం 3315 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పై టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని 42, 557 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అలాగే తిరుపతి నియోజకవర్గ పరిధిలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ రెడ్డి పై టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. ఇక చిత్తూరు జిల్లాలో . పుంగనూరు నియోజకవర్గంలో. ఈవీఎంలు తెరిచి ఉండడంతో కౌంటింగ్ ఆపివేశారు. ఇక తిరుపతి చిత్తూరు ఉమ్మడిఎంపీ స్థానాల్లో తిరుపతి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గురుమూర్తి ఆధిక్యతలో కొనసాగుతున్నారు. చిత్తూరు ఎంపీ కూటమి అభ్యర్థి దగ్గు మాల ప్రసాద్ రావు గెలుపొందారు. చిత్తూరు జిల్లాలో గంగాధర్ నెల్లూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి పై టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వి ఎం థామస్ విజయం సాధించారు. పూతలపట్టు నియోజకవర్గం పరిధిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ పై టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్ విజయం సాధించారు. నగిరి నియోజకవర్గం పరిధిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఆర్కే రోజాపై టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ గెలుపొందారు. చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం విజయ నంద రెడ్డి పై గురజాల జగన్మోహన్ గెలుపొందారు. పలమనేరు నియోజకవర్గం పరిధిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం వెంకట గౌడ్ పై టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి ఎన్ అమర్నాథరెడ్డి గెలుపొందారు. పుంగనూరు నియోజకవర్గ పరిధిలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల రామచంద్రారెడ్డి పై మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధిక్యతలో ఉన్నారు. అయితే ఈవీఎం లు తెరిచి ఉండడంతో ప్రత్యర్థి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో పుంగనూరులో కౌంటింగ్ ప్రక్రియ ఆగిపోయింది. ఇక కుప్పంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కె ఆర్ జె భరత్ పై మాజీ ముఖ్యమంత్రి కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థి నారా చంద్రబాబు నాయుడు విజయం సాధించారు.మొత్తం మీద ఉమ్మడి తిరుపతి చిత్తూరు జిల్లాలో 14వ అసెంబ్లీ స్థానాలకు 13 అసెంబ్లీ స్థానాలు కూటమిదే పై చేయి అయింది. తిరుపతి జిల్లా పూర్తిస్థాయిలో అసెంబ్లీ స్థానాలను కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నారు.

దీంతో తిరుపతి చిత్తూరు ఉమ్మడి జిల్లాలో తెలుగు తమ్ముళ్లు టిడిపి నేతలు కార్యకర్తలు మహిళ నేతలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకుంటున్నారు. జగన్ కి రాష్ట్ర ప్రజలు ప్రధానంగా తిరుపతి చిత్తూరు జిల్లా ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, ఇక భవిష్యత్తులో వైకాపా పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశం తిరుపతి చిత్తూరు జిల్లాలో ఉంటుందని తెలుస్తోంది.

# కరీంనగర్ రికార్డు బద్దలు కొట్టిన బండి సంజయ్

● భారీ మెజార్టీతో రెండోసారి విజయం సాధించిన బండి ● కరీంనగర్‌లో వికసించిన కమలము ● 225209 ఓట్ల మెజారిటీలో బండి సంజయ్ కుమార్ గెలుపు ● సంబరాలు జరుపుకున్న బీజేపి శ్రేణులు



సూర్య ఉమ్మడి కరీంనగర్ ప్రతినిధి : 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జరిగిన ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ పార్లమెంటు స్థానంలో ప్రస్తుత ఎంపీ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. రెండోసారి విజయం సాధించిన బండి సంజయ్ గతంలో వచ్చిన మెజార్టీ కంటే ఎక్కువగా 225209 ఓట్ల తేడాతో సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థిపై ఘన విజయం సాధించారు. బిఆర్ఎస్ పార్టీ మూడవ స్థానానికే పరిమితం అయ్యింది.2006 ఉప ఎన్నికల్లో కేసీఆర్ కు 2 లక్షల 1 వేయ్యి 581 ఓట్లు, 2014లో వినోద్ కుమార్ కు వచ్చిన మెజారిటీ 2 లక్షల 5 వేల 7 ఓట్లను మించి రావడంతో కేసీఆర్, వినోద్ రావు రికార్డులను బండి సంజయ్ బద్దలు కొట్టినారు.బండి సంజయ్ కుమార్ కు 585116 ఓట్లు రాగా,రెండోస్థానంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకి 359907 ఓట్లు రాగా, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎంపీ వినోద్ కుమార్ కు 282163 ఓట్లతో మూడవ స్థానానికే పరిమితం అయ్యారు.ఈ మేరకు మంగళవారం సాయంత్రం కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కాలేజీలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సర్టిఫికెట్ ను బండి సంజయ్ కు అందజేశారు.కరీంనగర్ మరోసారి బిజెపిదే అన్నట్టుగా ఓటర్లు భారీగా ఓట్లు వేసి గెలిపించారు. తన విజయానికి కృషి చేసిన ఓటర్లకు ,ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు బండి సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు. మరోసారి బిజెపి పార్టీ గెలవడంతో కార్యకర్తలు అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు.

# పాలమూరులో కమలం, కందనూల్లో కాంగ్రెస్

● లోక్‌సభ ఎన్నికల్లో చెరొక స్థానం ● ఉత్కంఠభరితంగా సాగిన ఫలితాలు




మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ : గత నెల 13వ తేదీన జరిగిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. సుమారు 22 రోజుల విరామం తర్వాత పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ జరగడంతో ఇటు మహబూబ్‌నగర్ అటు నాగర్‌కర్నూల్ స్థానాలలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థుల విజయం సాధించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో బిజెపి తరపున ఎంపి స్థానానికి పోటీ చేసిన డికె అరుణ, 5,059 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిపై ఆమె పై మెజార్టీతో విజయం సాధించింది. పోస్టల్ బ్యాలెట్‌లు 923 తో కలిపి 21 రౌండ్లలో పోలైన ఓట్లను పరిశీలిస్తే మొత్తం 5,059 ఓట్ల మెజార్టీతో డికె అరుణ గెలుపొందింది. మహబూబ్‌నగర్ ఎంపి స్థానానికి జరిగిన ఎన్నికల్లో బిజెపి నుండి డికె అరుణ, కాంగ్రెస్ నుండి చల్లా వంశీచంద్‌రెడ్డి, బిఆర్‌యస్ నుండి మన్నె శ్రీనివాస్‌రెడ్డి పోటీ పడ్డారు. మంగళవారం నాటి ఫలితాలను బట్టి చూస్తే బిజెపి అభ్యర్థి డికె అరుణకు 5,06,747 ఓట్లు వచ్చాయి. అదేవిధంగా కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి 5,03,111 ఓట్లు వచ్చాయి. దీంతో డికె అరుణకు ప్రతి రౌండ్‌లో ఓట్లు పెరుగుతూ వస్తున్న కారణంగా ఆమె విజయం సులభతరం అయింది. టిఆర్‌యస్ అభ్యర్థి సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి 1,54,296 ఓట్లు రావడంతో ఆయన మూడోవ స్థానానికి చేరుకున్నారు. స్థానిక పాలమూరు యూనివర్సిటిలో జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన కౌంటింగ్‌లో మొత్తం 21 రౌండ్ల ఓట్ల లెక్కింపు జరిగింది. కొడంగల్, నారాయణపేట, మక్తల్, దేవరకద్ర, మహబూబ్‌నగర్, జడ్చర్ల,



షాద్‌నగర్ సెగ్మెంట్లలో ప్రత్యేక టేబుళ్ళను ఏర్పాటు చేసి ఓట్లను లెక్కించారు. ప్రతి రౌండ్‌లో బిజెపి అభ్యర్థి డికె అరుణకు స్వల్ప మెజార్టీ రావడం గమనార్హం. చివరికి 21 రౌండ్ల ఓట్ల లెక్కింపు తర్వాత డికె అరుణ 5,059 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ మేరకు ఎన్నికల అధికారి ధృవీకరించారు. అదేవిధంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా లోని ఎస్సి రిజర్వుడు స్థానమైన నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి డా॥ మల్లురవి భారీ విజయం సాధించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ముగిసే నాటికి కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి మొత్తం 88459 భారీ ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మల్లురవికి 4,56,538 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్‌కు 3,68,079 ఓట్లు, బిఆర్‌యస్ అభ్యర్థి ఆర్.యస్. ప్రవీణ్‌కుమార్ 3,17,465 ఓట్లు సాధించారు.

# కసికసిగా ఓటేశారు

● వైసీపీ నడ్డివిరిచిన పోస్టల్ బ్యాలెట్లు ● గతంలో కంటే ఈ సారే ఎక్కువగా ఓటింగ్ ● ఉద్యోగులంతా జగన్‌ను కసిగా ఓడించేశారు



(సూర్య–పొలిటికల్ బ్యూరో) : ఘోర ఓటమి చవి చూసిన వైసీపీ పరాజయంలో ప్రభుత్వ ఉద్యోగులు కూడా తమ వంతు పాత్ర పోషించారు. తమ డిమాండ్ల సాధన కోసం వైసీపీ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఉద్యోగులు రోడ్డెక్కి ఆందోళనలు కొనసాగించిన విషయం తెలిసిందే. ఉద్యోగుల డిమాండ్ల విషయంలో వైసీపీ సర్కార్ స్పందించకపోగా వాటిని పెద్దగా లెక్కలోకి తీసుకోలేదన్న విమర్శవుంది. ఈ నేపథ్యంలో నే వైసీపీ సర్కార్ పై ప్రభుత్వ ఉద్యోగులంతా తీవ్ర ఆగ్రహంగా ఉన్నరని పలు సందర్భాలలో తేలింది. తాజాగా ప్రభుత్వ ఉద్యోగులు ఈ సారి ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమిని చవిచూడటానికి కారణమయ్యారని తెలుస్తోంది. ఇదిలావుంటే ఆంధ్రప్రదేశ్‌లో ఈసారి జరిగిన ఎన్నికల్లో చాలా ఆసక్తికరమైన కనిపిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీగా పోస్టల్ బ్యాలెట్‌లు రావడం అశ్చర్య పరిచింది. గతానికి కంటే ఈసారి రెట్టింపు సంఖ్యలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు అధికారులకు చేరాయి. ఆంధ్రప్రదేశ్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు చాలా నమోదు అయ్యాయి. 5 లక్షల 40 వేల పోస్టల్ బ్యాలెట్లు వచ్చినట్టు అధికారులు గుర్తించారు. 2019 ఎన్నికల్లో 2,95,003 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు మాత్రమే పోల్ అయ్యాయి. ఇప్పుడు అది రెట్టింపు సంఖ్యలో వచ్చింది. జిల్లాల వారీగా పోస్టల్ బ్యాలెట్ పోలైన ఓట్లు చూస్తే.. అత్యధిక ఓట్లు శ్రీకాకుళం జిల్లాలో పడ్డాయి. అక్కడ 38,865 మంది ఈ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. తర్వాత నంద్యాల జిల్లాలో 25 వేల 283 మంది, కడప జిల్లాలో 24వేల 918 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే విధాన్ని వినియోగించుకున్నారు. ఇదిలావుంటే ఓట్ల లెక్కింపు జరుగు తోంది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో టీడీపీ అభ్యర్థులు పైచేయి సాధించినట్లు తెలుస్తోంది. రాజమండ్రి రూరల్, రాజమండ్రి సిటీ, మండపేట, నెల్లూరు నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులు అధిక్యంలో ఉన్నారు. దీంతో ఉద్యోగులు టీడీపీకి ఓటు వేశారనే విషయం స్పష్టమ వుతోంది. వైసీపీపై ఉద్యోగులు పూర్తి వ్యతిరేకతతో ఉండటంతో.. సామాన్య ఓటరు సైతం ఇదే తీర్పు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరో గంటలో ఫలితాల సరళి తెలియనుంది.

# కాంగ్రెస్ క్లీన్ స్వీప్

● వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ ఘన విజయం ● కాంగ్రెస్ కంచుకోటగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతి రౌండ్‌లో అధిక్యం ● కారు కేడర్ పరేషాన్ ● కాంగ్రెస్ పార్టీలో జోష్ ఓరుగల్లులో సీన్ రివర్స్ నింపిన రిజల్ట్స్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 04, మేజర్ న్యూస్ : ఉమ్మడి జిల్లా లో హస్తం హవా కొనసాగింది. ఉమ్మడి జిల్లాలో ని వరంగల్, మహబూబాబాద్ రెండు పార్లమెంట్ స్థానాలలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ తో తన సత్తా చాటుకుంది. మంగళవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు లో హస్తం పార్టీ అభ్యర్థులు కడియం కావ్య, పోరిక్ బలరాంనాయక్ లు భారీ మెజార్టి సాధించి విజయం సాధించారు. కౌంటింగ్ మొదలైనప్పటి నుంచి అధిపత్యం కనబర్చిన కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఎన్నికల కౌంటింగ్ లో అద్యంతం హస్తం హవానే కొనసాగింది. ఓట్ల లెక్కింపు సగం రౌండ్స్ పూర్తికాగానే ఫలితాలు తేలాయి. దీంతో కాంగ్రెస్ పార్టీ లో జోష్ నెలకొంది.

**ప్రతి సెగ్మెంట్‌లోను ....** : వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మంట్ లో వరంగల్ తూర్పు లో బిజెపి కి మెజార్టి వచ్చిన మిగితా ఆరు సెగ్మంట్ లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య కు భారీ మెజార్టి వచ్చింది. భూపాలపల్లి సెగ్మంట్ లో 42 వేల 686, వరంగల్ వెస్ట్ లో 2వేల 4వందల 84 , పాలకుర్తి లో 56,883 , వర్ధన్నపేట లో 333, 693, పరకాల 31, 412, ఘన్పూర్ లో 56, 980 మెజార్టి కలిపి కడియం కావ్య 2,18,077 ఓట్లు రాగా పోస్టల్ బ్యాలెట్ 5728 కలిపి మొత్తం 2,23, 805 మొజార్టి తో కడియం కావ్య గెలుపొందారు. అదేవిధంగా మహబూబాబాద్ పార్లమెంట్ సెగ్మంట్ పరిధిలో 1108984 ఓట్లు పోల్ కాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాంనాయక్ కు 612774 , బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత కు 263609, బిజెపి అభ్యర్థి సీతారాంనాయక్



కు 110444 ఓట్లు పోలయ్యాయి. మహబూబాబాద్ నుండి బలరాంనాయక్ 350358 ఓట్ల తో తన సమీప అభ్యర్థి మాలోత్ కవిత పై గెలుపొందారు. బలరాంనాయక్ కౌంటింగ్ ప్రారంభమైన తొలి రౌండ్ నుండి అధిక్యంలో కొనసాగుతూ వచ్చారు. చివరికి భారీ మెజార్టి తో విజయం సాధించారు. ఇక్కడ బిజెపి అభ్యర్థిగాఆ బరిలో దిగిన అజ్మీరా సీతారాం నాయక్ మూడో స్థానానికి పరిమితమయ్యారు.

**సీన్ రివర్స్....** : గతంలో వరంగల్, మహబూబాబాద్ ఎంపి స్థానాలను బీఆర్ఎస్ గెలుచుకున్నాయి. రెండు పర్యాలు బీఆర్ఎస్ అభ్యర్థులే గెలు పొందారు. మొన్నటి కి మొన్న వరంగల్ ఎంపి పసునూటి దయాకర్ రావు ఎన్నికల ముందు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. సిట్టింగ్ ఎంపి అయిన ఎం. కవిత కు మహబూబాబాద్ ఎంపి టికెట్ ఖరారు చేశారు. ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. ఇప్పుడు వరంగల్, మహబూబాబాద్ ఎంపి స్థానాల నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య, పోరిక్ బలరాంనాయక్ లు భారీ మెజార్టి తో విజయం సాధించారు. ప్రస్తుత విజయంతో కాంగ్రెస్ ఉమ్మడి జిల్లాలో తిరుగులేని పార్టీగా అవతరించింది.

**కాంగ్రెస్ కోటగా...** : ఒకప్పుడు వరంగల్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కు కంచుకోటగా ఉంది. 2018 లో జరిగిన అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా లోని 10 అసెంబ్లీ సెగ్మంట్ , రెండు ఎంపి సెగ్మంట్ స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది. హస్తం పార్టీ లో ములుగు నుండి ధనసరి సీతక్క, భూపాలపల్లి నుండి గండ్ర వెంకటరమణారెడ్డి లు మాత్రమే గెలుపొందారు. మిగితా స్థానాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలుపొందారు. సీన్ రివర్స్ కావడంతో బీఆర్ఎస్ నుండి జనగామ నుండి పల్లా రాజేశ్వర్ రెడ్డి , స్టేషన్ ఘన్పూర్ నుండి కడియం శ్రీహరి లు గెలుపొందారు. అయితే స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఇప్పుడు జరిగిన వరంగల్ మహబూబాబాద్ లోక్ సభ ఎన్నికల్లో కడియం కావ్య, బలరాంనాయక్లు హస్తం పార్టీ నుండి భారీ మెజార్టి తో గెలుపొంది సత్తా చాటారు.

**పోస్టల్ బ్యాలెట్ లో ను పై చేయి....** : ఉమ్మడి వరంగల్ జిల్లా లో అధిక శాతం కాంగ్రెస్ పార్టి కి జై కొట్టారు. వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాల కు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే పోస్టల్ బ్యాలెట్ లోను పై చేయి సాధించారు. మహబూబాబాద్ పార్లమెంట్ లో పోస్టల్ బ్యాలెట్ లో కాంగ్రె స్ పార్టి బలరాంనాయక్ కు 4269 ఓట్లు రాగా బిజెపి అభ్యర్థి కి 1669, బీఆర్ఎస్ పా ర్టి కవిత కు 1193 వచ్చాయి. అదేవిధంగా వరంగల్ పార్లమెంట్ కు కాంగ్రెస్ పార్టి అభ్యర్థి కడియం కావ్య కు 5728 రాగా బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ కు 5080 ఓట్లు , బీఆర్ఎస్ పార్టి అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ కు 1213 ఓట్లు వచ్చాయి.

## జనసేన గెలుపు 5కోట్ల మంది ఆకాంక్ష : పవన్ కల్యాణ్



అమరావతి: జనసేన గెలవడం ఐదు కోట్ల మంది ప్రజల ఆకాంక్షకు ప్రతిరూపమని ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత కార్యకర్తలనుద్దేశించి మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఇది కక్ష సాధింపుల సమయం కాదని.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బలమైన పునాదులు వేసే సమయమని పార్టీ శ్రేణులకు చెప్పారు. ఏరు దాటాక తెప్ప తగలేసే రకం కాదని.. ఉద్యోగులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు గుర్తున్నాయన్నారు. పోటీ చేసి గెలిచింది 21 సీట్లలో అయినా 175 సీట్లలో గెలిపిస్తే ఎంత బాధ్యత ఉంటుందో అంతే బాధ్యతగా పనిచేస్తామన్నారు. "ప్రజలకు జవాబుదారీతనం చెప్పే ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడుతుంది. జగన్‌తో నాకు వ్యక్తిగత కక్ష లేదు. కక్ష సాధింపు కోసం మనకి జనం అధికారం ఇవ్వలేదు. ఐదు కోట్ల ఆంధ్రులకు న్యాయం చేయాలి. నా జీవితం ఎప్పుడూ దెబ్బలు తినడమే. సినిమా పరంగా తొలిప్రేమ విజయం.. రాజకీయాల్లో ఈ విజయం. డబ్బు, పేరు కోసం నేను రాజకీయాల్లోకి రాలేదు. సగటు మనిషి కష్టం చూసి వచ్చా. 2019లో పోటీ చేసిన రెండు చోట్లా ఓడినప్పుడు నా పరిస్థితి ఎలా ఉందో ఇప్పుడూ అలాగే ఉంది. గెలుపోటములను సమానంగా తీసుకుంటున్నా. ఆకాశమంత విజయాన్నిచ్చిన పిఠాపురం నియోజకవర్గ ప్రజలు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నా. తెలుగుదేశం నేత వర్మకు ప్రత్యేక కృతజ్ఞతలు. పిఠాపురం ప్రజలు పవన్‌ను గెలిపించలేదు.. రాష్ట్రంలో ఐదు కోట్ల మందిని గెలిపించారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం" అని పవన్ స్పష్టం చేశారు.

# ఎన్‌డిఏను సేవ్ చేసిన సౌత్!

- ఏపీదే కీ రోల్- మరోసారి ఆదుకున్న కంచుకోటలు
- భారీ మెజార్టీ సాధించి బలమైన ప్రభుత్వ ఏర్పాటుకు రాచబాట
- ఉత్తరాదిన ఎన్డీఏ కూటమికి భారీగా సీట్లు కోత
- కష్టకాలంలో ఆదుకున్న మధ్యప్రదేశ్, గుజరాత్



అమరావతి : ఎన్నికల రణక్షేత్రంలో అన్నిసార్లు పార్టీల వ్యూహాలు ఫలించవు. ఈసారి తిరుగులేని విజయం సాధిస్తామని, 400 పైగా సీట్లు వస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ సహా ఎన్డీఏ నేతలంతా ధీమా వ్యక్తంచేశారు. అయితే ప్రతిపక్షం పట్టుదలగా పోరాడి ఎన్‌డిఏ మెజార్టీని బాగా తగ్గించింది. కానీ బీజేపీ కూటమిని అధికారంలోకి రాకుండా మాత్రం అడ్డుకోలేకపోయింది. గత ఎన్నికల్లో 353 సీట్లు సాధించిన ఎన్డీఏ ఈసారి 300మార్కును దాటడానికి కష్టపడింది. దీనికి అసలు కారణం అధికారం చేపట్టాలంటే ముఖ్యమైన రాష్ట్రాల్లో యూపీ, మహారాష్ట్ర, బంగాల్లో ఎన్డీఏ కూటమి భారీ ఎదురుదెబ్బ తగలడమే. ఎప్పటిలాగే బీజేపీ కంచుకోట రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ లాంటి రాష్ట్రాలు ఆదుకున్నా, ఈ సారి అనూహ్యంగా దక్షిణాదిలో ఎన్డీఏ కూటమికి బలం చేకూరింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలో చెప్పుకోదగ్గ సీట్లు సాధించగా, చరిత్రలో తొలిసారి కమ్యూనిస్టు కంచుకోటలోనూ ఖాతా తెరిచింది.

**యూపీలో 'ఇండియా' జోరు**

కేంద్రంలో అధికారంలోకి రావాలంటే ఏ పార్టీకైనా మొత్తం 80 స్థానాలున్న ఉత్తర్‌ప్రదేశ్ కీలకమైంది. 2014 నుంచి ఇక్కడ భారీ అధిక్యంతో దూసుకుపోతున్న బీజేపీకి ఈసారి గట్టి ఎదురుదెబ్బే తగిలింది. ఎన్డీఏ కంటే ఇండియా కూటమే ఇక్కడ అత్యధిక స్థానాల్లో సత్తా చాటగా బీజేపీకి అనూహ్యంగా షాక్ తగిలింది. 2014 సార్వత్రిక ఎన్నికల్లో యూపీలో అప్నాదళ్‌తో కలిసి పోటీ చేసిన బీజేపీ ఏకంగా 73 స్థానాలను గెలుచుకుంది. 2019 ఎన్నికల్లో సమాజ్‌వాదీ, బీఎస్పీ జతకట్టగా ఎన్డీఏకు కాస్త తగ్గి 64 స్థానాలే వచ్చాయి. అయితే, గత రెండు ఎన్నికల్లోనూ ఒంటరిగా పోటీ చేసిన కాంగ్రెస్ ఈ సారి అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీతో జట్టుకట్టింది. సమాజ్‌వాదీ పార్టీ ఈ ఎన్నికల్లో 62 స్థానాల్లో బరిలోకి దిగగా, కాంగ్రెస్ 17 స్థానాల్లో పోటీ చేసింది. కాంగ్రెస్‌కు కంచుకోటైన అమేఠీ, రాయ్‌బరేలిలో ఈసారి హస్తం పార్టీ తన సత్తాను చూపింది. ఈ రెండు స్థానాలను నిలబెట్టుకుంది. బీజేపీ కంటే ఎక్కువ స్థానాలను సొంతం చేసుకుంది.

**బీజేపీ జోష్కు దీదీ బ్రేక్**

అత్యధిక స్థానాలు గెలిచి బంగాల్లో అతిపెద్ద పార్టీగా అవతరిస్తామన్న బీజేపీకి అక్కడా భారీ ఎదురు దెబ్బ తగిలింది. గతేడాది సాధించిన సీట్ల కన్నా తక్కువ స్థానాలను సంపాదించుకుంది. బంగాల్లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ దూకుడుతో అధికార బీజేపీ నిలవలేకపోయింది. గత లోక్‌సభ ఎన్నికల్లో 18 స్థానాల్లో విజయం సాధించిన బీజేపీ, ఈసారి అంతకన్నా చాలా తక్కువ సీట్లకే పరిమితమైంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 22 స్థానాల్లో గెలుపొందిన టీఎంసీ, ఈసారి మరింత బలపడింది.

**ఇండియాకే జై కొట్టిన మరాఠీలు**

మరో కీలక రాష్ట్రమైన మహారాష్ట్రలో అధికారంలో ఉన్న బీజేపీ కూటమికి లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి షాకిచ్చింది. ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్, శివసేన ఉద్ధవ్ ఠాక్రే వర్గం, ఎన్సీపీ శరద్ పవార్ వర్గాలు సత్తా చాటాయి. ఆ రాష్ట్రంలో శివసేన, ఎన్సీపీ పార్టీలు చీలినా ఏక్‌నాథ్ శిందే, అజిత్ పవార్ వైపు కాకుండా ఉద్ధవ్‌ఠాక్రే, శరద్ పవార్‌వైపే ఓటర్లు మొగ్గు చూపారు. గత ఎన్నికల్లో 49 స్థానాలకు 41 చోట్ల ఎన్డీఏ కూటమి జయకేతనం ఎగురవేసింది. కానీ ఈసారి ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూడా బీజేపీ కూటమికి భంగపాటు ఎదురైంది. గత రెండు ఎన్నికల్లో సింగిల్ డిజిట్‌కే పరిమితమైన కాంగ్రెస్ ఈసారి డబుల్ డిజిట్‌ను అందుకుంది.

**ఆదుకున్న దక్షిణాది రాష్ట్రాలు**

అయితే, కీలకమైన రాష్ట్రాల్లో ఎన్డీఏ కూటమికి ఎదురుదెబ్బ తగిలినా దక్షిణాది రాష్ట్రాలు ఆదుకున్నాయి. ఇందులో ప్రథమ స్థానం ఆంధ్రప్రదేశ్‌దే. ఉత్తరాదిలో కొన్ని రాష్ట్రాల్లో సీట్లు కోల్పోయిన ఎన్‌డిఏ ఏపీలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఆదుకుంది. ఏపీలో 2019 లోక్‌సభ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ, వైకాపా విడివిడిగా పోటీచేశాయి. గత ఎన్నికల ఫలితాల్లో జనసేన, బీజేపీ ఖాతాను తెరవలేకపోయాయి. అధికార వైకాపా 22 స్థానాల్లో విజయం సాధించగా తెలుగుదేశం 3 లోక్‌సభ సీట్లను గెలుచుకుంది. అయితే గత ఎన్నికల్లో %చీణాూ% కూటమిలో పక్షాలపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా బీజేపీకి దేశమంతా కలిపి 303 సీట్లు వచ్చాయి. ఈసారి ఆ పరిస్థితిలేదు. ఉత్తరాది రాష్ట్రాల్లో అనుకున్న స్థానాలను సాధించుకోవడంలో వెనకబడిన బీజేపీకి సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే మెజార్టీ 2024 ఎన్నికల్లో దక్కలేదని ఫలితాల సరళి వెల్లడిస్తోంది. అయితే కూటమి పక్షాల సీట్లు కలుపుకుంటే ధీమాగా ప్రభుత్వం ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది. అందులో ఏపీలో లోక్‌సభ సీట్ల కీలకంగా మారాయి.

**కాంగ్రెస్తో పోటీగా గెలిచిన బీజేపీ**

తెలంగాణ కూడా ఈసారి బీజేపీకి కొంతవరకు కలిసి వచ్చింది. గత ఎన్నికల్లో మొత్తం 17 స్థానాల్లోనూ పోటీ చేసిన బీజేపీ నాలుగు స్థానాలు గెలిచింది. తద్వారా తెలంగాణలో కమలదళం తన సత్తాను తొలిసారి చాటినట్లైంది. గత ఎన్నికల్లో భారాస 17 చోట్ల పోటీ చేసి 9 చోట్ల గెలిచింది. కాంగ్రెస్ మూడు చోట్ల విజయం సాధించింది. అదే ఊపులో ఈసారి కూడా అన్నిచోట్లా పోటీచేసిన కమలదళం తన బలాన్ని రెట్టింపు చేసుకుంది.

**ప్రభుత్వం లేకపోయినా గట్టి పోటీ**

ఆ తర్వాత దక్షిణాదిలో మరో రాష్ట్రమైన కర్ణాటక మరోసారి కమలం పార్టీని ఆదుకుంది. రాష్ట్రంలో అధికారంలో లేకపోయినా ఎన్డీఏ కూటమికి 19 సీట్లను కట్టబెట్టింది. అధికార కాంగ్రెస్ పార్టీ 9 సీట్లకే పరిమితమైంది. గత ఎన్నికల్లో బీజేపీ 25 స్థానాల్లో గెలుపొందగా, కాంగ్రెస్, జేడీఎస్, ఇతరులు ఒకటి చొప్పున గెలుపొందారు. దీంతోపాటు అనూహ్యంగా కమ్యూనిస్ట్ కంచుకోట కేరళలోనూ బీజేపీ బోణీ కొట్టింది. త్రిస్సూర్లో బీజేపీ అభ్యర్థి సురేశ్ గోపీ విజయం సాధించారు.

**ఒడిశాలో కమల వికాసం**

ఎన్‌డిఏ కూటమిని ఆదుకున్న మరో రాష్ట్రం ఒడిశా. అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్‌సభ ఎన్నికలు జరిగిన ఒడిశాలో డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదంతో కమలదళం విజయం సాధించింది. నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని పటిష్ఠమైన బిజూజనతాదళ్‌ను ఓడించి రాష్ట్రంలో అధికారంలోకి రావడం సహా 21 లోక్‌సభ స్థానాల్లో అత్యధిక చోట్ల గెలుపొందింది.

2019 లోక్‌సభ ఎన్నికల్లో ఒడిశాలో కమలదళం 8 స్థానాలు గెలుచుకోగా బీజేడీ 12 చోట్ల, కాంగ్రెస్ ఒక సీటులో విజయం సాధించాయి.

**కంచుకోటల్లో కొనసాగిన కమలం జోరు**

ఎన్‌డిఏను ముఖ్యంగా బీజేపీని అత్యధిక స్థానాలతో ఆదుకున్న మరో రాష్ట్రం మధ్యప్రదేశ్. మధ్యప్రదేశ్‌లో 2019లో 29కి 28 స్థానాలను కమలదళం కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక సీటుకే పరిమితమైంది. ఈసారి ఆ భాగ్యం కూడా కాంగ్రెస్ పార్టీకి బీజేపీ దక్కనివ్వలేదు. అన్ని స్థానాల్లోనూ స్వీప్ చేసింది. ఎన్‌డిఏకు కంచుకోటగా ఉన్న ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లోనూ బీజేపీకి తిరుగులేకుండా పోయింది. గుజరాత్‌లోని 26 స్థానాల్లో 2019 సార్వత్రిక సమరంలో బీజేపీ మొత్తం అన్ని స్థానాలను స్వీప్ చేసింది. ప్రతిపక్షాలకు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. ఈసారి ఇండియా కూటమిగా పోటీచేసిన ప్రతిపక్షాలు కేవలం ఒక స్థానంతో సరిపెట్టుకుంటే బీజేపీ 25స్థానాలను కైవసం చేసుకుంది.

**మరోసారి కలిసివచ్చిన ఢిల్లీ**

2019లో మాదిరిగానే ఎన్‌డిఏకు ఈసారి కూడా ఢిల్లీ కలిసి వచ్చింది. కూటమిగా పోటీచేసిన కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ ఈసారి కూడా కమలదళం ముందు తేలిపోయాయి. 2019లో ఏడు స్థానాలను దక్కించుకున్న బీజేపీ, ఈసారి కూడా స్వీప్ చేసింది. హిమాచల్ ప్రదేశ్‌లోని 4 స్థానాలను గత ఎన్నికల్లో దక్కించుకున్న బీజేపీ, ఈసారి కూడా అన్ని స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పటికీ ఏమాత్రం ప్రభావం చూపలేకపోయింది

## రెండు పార్లమెంటు స్థానాలు హస్తగతం

- ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ జోరు
- మొదటి రౌండు నుండి కాంగ్రెస్ అభ్యర్థులకే లీడ్
- రఘువీరారెడ్డి 559906 - కిరణ్ కుమార్ రెడ్డి 210192 ఓట్లు



నల్లగొండ ఉమ్మడి జిల్లా బ్యూరో : నల్లగొండ, భువనగిరి రెండు లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ అభ్యర్థులు హస్తగతం చేసుకున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయ ఢంకా మోగించిన విషయం విధితమే. అదేవిధంగా ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో ప్రజలు రెండు స్థానాలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే పట్టం కట్టారు. మంగళవారం నల్లగొండ శివారులోని దుప్పలపల్లి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ గోదాములో ఓట్ల లెక్కింపు నిర్వహించారు. నల్లగొండ లోక్‌సభ లెక్కింపుకు 24 టేబుల్స్ ఏర్పాటు చేశారు. మొదటి రౌండ్ నుండి 24వ రౌండ్ వరకు కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ఆధిక్యం కొనసాగించారు. బిజెపి, బీఆర్ఎస్ అభ్యర్థులు ఇద్దరు కూడా వెనుకబడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి 7,84,337 ఓట్లు రాగా, బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి 2,24,432 ఓట్లు రాగా బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి 2,18,417 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి రాష్ట్రంలో ఏ పార్టీ అభ్యర్థికి రానటువంటి భారీ మెజారిటీ 5,59,906 ఓట్లు సాధించారు. అదేవిధంగా భువనగిరి పార్లమెంటులో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తన సమీప బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌పై 2,10,192 ఆధిక్యంతో గెలుపొందారు. భువనగిరి లోక్‌సభ, నల్లగొండ లోక్‌సభ రెండు నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు దారుణంగా ఓటమిపాలయ్యారు. నల్లగొండ పార్లమెంటులో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 20,129 రాగా కాంగ్రెస్ అభ్యర్థికి 12,073 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 4,826 బిఆర్ఎస్ అభ్యర్థికి 1,736 ఓట్లు పడ్డాయి. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కుమారుడు రఘువీర్ రెడ్డి ఎంపీగా విజయం సాధించడంతో జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. నెలరోజులుగా ఉత్కంఠగా ఎదురుచూసిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారు. నల్లగొండ లోక్‌సభ పరిధిలోని ఆరు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ శాసనసభ్యులు గెలుపొందడం వారంతా కలిసికట్టుగా రఘువీర్ గెలుపు కోసం విశేషమైన కృషి చేసినందునే గెలుపొందారని పలువురు పేర్కొంటున్నారు. నల్లగొండ లోక్‌సభ పరిధిలోని దేవరకొండ, నాగార్జునసాగర్ మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట, నల్లగొండ అసెంబ్లీ సెగ్మెంట్లలో ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థికి ఘనవిజయం సాధించి పెట్టారు. నల్లగొండ లోక్‌సభ పరిధిలో 17,25,465 ఓట్లకు గాను 12,77,137 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొని రాష్ట్రంలో ఏ అభ్యర్థికి రానటువంటి భారీ మెజారిటీ 5,59,906 ఓట్లతో గెలిపించారు. ఏది ఏమైనప్పటికీ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాలను కాంగ్రెస్ అభ్యర్థులు నల్లగొండ, భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండాను ఎగరవేశారు.

## కర్నూలు జిల్లాలో కూటమి జోరు

- రెండు పార్లమెంటు స్థానాలు కూటమి టీడీపీ కైవసం
- ఊహించని ఫలితాలతో ఖంగుతిన్న వైసీపీ
- డోన్ నియోజకవర్గంలో ఆర్థిక శాఖ మంత్రి పరాజయం
- అభ్యర్థులను మార్చినా ఫలించని వ్యూహం
- కూటమిలో నూతన అభ్యర్థులకు దక్కిన విజయం
- ఆలూరు, మంత్రాలయంలో ఉనికిని కాపాడుకున్న వైకాపా

కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి: ఎగ్జిట్ పోల్స్ అంచనాలను మించి తెలుగుదేశం, భారతీయజనతా పార్టీ, జనసేన పార్టీ ఎన్‌డీయే కూటమి ప్రభంజనం సృష్టించింది. సైకిల్ స్పీడ్‌కు ఫ్యాన్ రెక్కలు ఊడిన పరిస్థితి నెలకొంది. గత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలను స్వీప్ చేసిన వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లాలో అడ్రస్ లేకుండా పోయి.. కర్నూలు పార్లమెంటు పరిధిలో కేవలం రెండు స్థానాలకే పరిమితమైంది. ఆలూరు నియోజకవర్గంలో స్వల్ప మెజార్టీతో గెలిచి, మంత్రాలయం నియోజకవర్గంలో 12,882ఓట్ల మెజార్టీతో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డి నాలుగోసారి విజయం సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ సాధించిన సీట్లలో రెండు స్థానాలు కర్నూలు జిల్లాలోనే కావడం గమనార్హం. ఉమ్మడి జిల్లాలోని మొత్తం 14అసెంబ్లీ స్థానాలకు, రెండు పార్లమెంటు స్థానాలకు ఎన్నికలు జరుగగా నంద్యాల, కర్నూలు పార్లమెంటు స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరిలు విజయం సాధించారు. నంద్యాల జిల్లా పరిధిలోని నంద్యాల ఎంపీగా వైసీపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిపై బైరెడ్డి శబరి గెలుపొందారు. నంద్యాల పార్లమెంటు పరిధిలోని నంద్యాలలో టీడీపీ అభ్యర్థి ఎన్ఎండి.ఫరూక్ తన ప్రత్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డిపై గెలుపొందారు.

అలాగే ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ తన ప్రత్యర్థి గంగుల బిజ్జేంద్రనాథ్‌రెడ్డిపై విజయం సాధించారు. డోన్ నియోజకవర్గంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిపై టీడీపీ అభ్యర్థి మాజీ కేంద్ర సహాయ మంత్రి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి విజయం సాధించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి శిల్పాచక్రపాణిరెడ్డిపై టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి విజయం సాధించారు. నందికొట్కూరు నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి ధారా సుధీర్‌పై టీడీపీ అభ్యర్థి గిట్టా జయసూర్య విజయం సాధించారు. అలాగే బనగానపల్లె నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డిపై బీసీ జనార్ధన్‌రెడ్డి గెలుపొందారు. పాణ్యం నియోజకవర్గంలో సీనియర్ ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థి గౌరుచరితారెడ్డి విజయం సాధించారు. కర్నూలు ఎంపీగా అభ్యర్థిగా టీడీపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు వైసీపీ ఎంపీ అభ్యర్థి బి.వై.రామయ్యపై గెలుపొందారు. కర్నూలు అసెంబ్లీ ఎమ్మెల్యేగా టీజీ భరత్ వైసీపీ అభ్యర్థి ఎఎండి.ఇంతియాజ్‌పై గెలుపొందారు. కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా బొగ్గుల దస్తగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్‌పై విజయం సాధించారు. పత్తికొండ నియోజకవర్గంలో కేఈ శ్యామ్‌కుమార్ వైసీపీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవిపై గెలుపొందారు. ఎమ్మిగనూరులో వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుకపై టీడీపీ అభ్యర్థి బీవీ జయనాగేశ్వరరెడ్డి గెలుపొందారు. ఆలూరులో టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడ్‌పై వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి విజయం సాధించారు. మంత్రాలయం నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి ఎన్.రాఘవేంద్రరెడ్డిపై వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి విజయం సాధించారు.

ఆదోనిలో వైసీపీ అభ్యర్థి సాయిప్రసాద్‌రెడ్డిపై బీజేపీ అభ్యర్థి డాక్టర్ పార్థసారథి వాల్మీకి విజయం సాధించారు. సార్వత్రిక ఎన్నికల సమరంలో అధికార వైసీపీ పార్టీ అనుసరించిన అభ్యర్థుల మార్పు వ్యూహం బెడిసికొట్టింది.

మంగళవారం వెలువడిన ఫలితాల్లో ఉమ్మడి జిల్లాలో ఆలూరు మినహా అన్ని చోట్ల మారిన అభ్యర్థులు పరాజయం పొందారు. నంద్యాల పార్లమెంటు పరిధిలో ఎస్సీ రిజర్వ్ నందికొట్కూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థిగా పోటీలో నిలిచిన ధారా సుధీర్ పరాజయం పొందారు. నంద్యాల పార్లమెంటు నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేలంతా ఓడిపోయారు. అలాగే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఘోరంగా ఓడియారు.

## పెద్దపల్లిలో సత్తా చాటిన కాంగ్రెస్

- ఒకప్పటి కంచుకోటను దక్కించుకున్న కాంగ్రెస్
- ఫలించిన మంత్రి శ్రీధర్ బాబు వ్యూహాలు
- 1,31,364 ఓట్ల భారీ మెజారిటీతో వంశీకృష్ణ గెలుపు
- పోరాడి ఓడిన బిజెపి అభ్యర్థి
- మూడో స్థానానికి పరిమితమైన బిఆర్ఎస్



01 సూర్య పెద్దపల్లి ప్రతినిధి : లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ తన సత్తా చాటింది. అసెంబ్లీ ఎన్నికల తరహా పార్లమెంట్ ఫలితాలలోను దూసుకుపోయింది. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు అయినా పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధి ఓట్ల లెక్కింపు రామగిరి మండలంలోని జేఎన్టీయూ కళాశాలలో చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధి ఓట్ల లెక్కింపు మంచిర్యాల పట్టణంలోని ఐజ ఇంజనీరింగ్ కళాశాలలో చేపట్టారు. మొత్తం 21 రౌండ్లలో ఓట్లను లెక్కించారు. 21 రౌండ్లు ముగిసే సరికి కాంగ్రెస్ 4,75,587 ఓట్లు సాధించగా, బీజేపీ 3,44,223 ఓట్లు, బీఆర్ఎస్ 1,93,356 ఓట్లు సాధించాయి. కాంగ్రెస్ అభ్యర్థి వంశీ తన సమీప అభ్యర్థి గోమాసె శ్రీనివాస్ పై 1,31,364 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు.మొదటి రౌండ్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి తన ఆధిక్యతను చాటుతూ వచ్చారు. ఎట్టకేలకు

ఒకప్పటి కంచుకోట అయినా పెద్దపెల్లి పార్లమెంట్ ను కాంగ్రెస్ తిరిగి కైవసం చేసుకుంది. ఈ స్థానాన్ని సొంతం చేసుకోవడంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు ఉన్నప్పటికీ మొదటగా వంశీకృష్ణ కు పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ ఇవ్వడంతో కొంతమంది ఎమ్మెల్యేలు వ్యతిరేకించినప్పటికీ ఆ తరువాత శ్రీధర్ బాబు అందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి గెలుపు బాటను సులభతరం చేశారు. ఈ పార్లమెంట్ స్థానానికి ఇప్పటివరకు జరిగిన ఎన్నికలలో 9సార్లు కాంగ్రెస్ గెలుపొందింది. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన గడ్డం వంశీకృష్ణ తాత గడ్డం వెంకటస్వామి ఇదే పార్లమెంటు నుండి హైట్రిక్ విజయాన్ని సైతం సాధించారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత జరిగిన రెండు పార్లమెంట్ ఎన్నికలలో ఈ స్థానాన్ని బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. తిరిగి మరలా ఇప్పుడు పెద్దపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడంతో పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అమలుపరుస్తున్న హామీలు, పెద్దపల్లిలో కాకా ఫ్యామిలీకి ఉన్న చరిష్మా వంశీకృష్ణ గెలుపొందడంలో కీలకపాత్ర వహించాయి. బిజెపి తరుపున పోటీ చేసిన గొమాసే శ్రీనివాస్ గట్టి పోటీ ఇచ్చినప్పటికీ రెండవ స్థానానికి పరిమితమయ్యారు. ఉద్యమ పార్టీగా చెప్పుకునే బిఆర్ఎస్ పార్టీ ఈ పార్లమెంట్ ఎన్నికలలో ఖాతా తెరువలేదు. భారీ మెజారిటీతో గెలుపొందిన వంశీకి పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఎన్నికలలో గెలుపొందిన ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. విజయం అనంతరం వంశీకృష్ణ మీడియాతో మాట్లాడుతూ తన గెలుపు ప్రజల విజయం అని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కృషితోనే తాను గెలుపొందానని ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని హామీ ఇచ్చారు. తన గెలుపుకు సహకరించిన ఎమ్మెల్యేలు విజయ రమణారావు, మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, అట్లూరి లక్ష్మణ్ కుమార్, గడ్డం వివేక్, వినోద్, పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వంశీకృష్ణ గెలుపుతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి.

# ఉత్తరాంధ్ర ఊపేసింది

- చిత్తుగా ఓటమిపాలైన మంత్రులు
- మన్యం మినహా ఖాతా తెరవని వైసీపీ
- 34 సీట్లకు కేవలం రెండుతో సరిపెట్టుకున్న అధికార పార్టీ
- ఎన్టీఆర్ ప్రభంజనంలో కూడా ఇలాంటి ఫలితాలు చూడని టీడీపీ
- ఉత్తరాంధ్రలో 6 సీట్లు కైవసం చేసుకున్న జనసేన



సూర్య ఉత్తరాంధ్ర ప్రధాన ప్రతినిధి ఉత్తరాంధ్రాను టీడీపీ సునామీలా చుట్టేసింది. మంత్రులు మాజీ మంత్రులు, సిటింగ్ ఎమ్మెల్యేలు పత్తా లేకుండా పోయారు. ఆంధ్రప్రదేశ్‌లోనే సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్‌నాథ్, సీదిరి అప్పలరాజు, అవంతి శ్రీనివాస్, బూడి ముత్యాలనాయుడు, పీడిక రాజన్నదొర, పాముల పుష్పశ్రీ వాణి, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ తదితర అధికార పార్టీ అభ్యర్థులు తమ ప్రత్యర్థుల చేతుల్లో ఘోర పరాజయం చవి చూశారు. ఉత్తరాంధ్రపై ఎన్నో ఆశలు పెట్టుకున్న అధికార పార్టీ కేవలం రెండు సీట్లు మాత్రమే దక్కించుకుని చతికిల పడింది. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖను రాజధానిగా ప్రకటించి ఉత్తరాంధ్రలో మేజార్టీ సీట్లు సాధించాలన్న ఆలోచనలకు ఉత్తరాంధ్రా వాసులు గండికొట్టారు. కేవలం ఏజెన్సీ ప్రాంతాలైన పాడేరు, అరకు ఎమ్మెల్యే సీట్లతోపాటు అరకు పార్లమెంటు సీటు మాత్రమే వైసీపీ సరిపెట్టుకోవాల్సి వచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని పది, విజయనగరం జిల్లాలోని 9, ఉమ్మడి విశాఖ జిల్లాలోని 15 ఎమ్మెల్యే స్థానాలకు గాను కూటమి అభ్యర్థులు 32 సీట్లలో విజయం సాధించి సునామీ సృష్టించారు. ఒకటి రెండు స్థానాల్లో అభ్యర్థులు తమ సమీప అధికార పార్టీ అభ్యర్థులను 10 నుంచి 20 వేల ఓట్ల తేడాతో విజయం సాధించగా మిగిలిన అభ్యర్థులు 30 వేల నుంచి లక్ష ఓట్ల మెజార్టీతో కూటమి అభ్యర్థుల చేతుల్లో ఘోర పరాజయం చవి చూశారు. శ్రీకాకుళంలో రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు 55వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. విశాఖకు చెందిన మరో మంత్రి గుడివాడ అమర్‌నాథ్ లక్ష ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. కౌంటింగ్ ప్రారంభం నుంచి చివరి రౌండ్ వరకూ వైసీపీ అభ్యర్థులు ఒక్క సారి కూడా ప్రత్యర్థులపై ఆధిక్యత కనబరచలేకపోయారు. చీపురుపల్లి బరిలో నిలిచిన మంత్రి బొత్స సత్యనారాయణ తన సమీప ప్రత్యర్థి కళా వెంకటరావుకు గట్టి పోటీ ఇవ్వగలిగారు. అయినప్పటికీ 12వేల ఓట్ల తేడాతో ఓటమిచెందారు. అయితే ఆయన సతీమణి విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన బొత్స ఝాన్సీ నాలుగు లక్షల ఓట్ల తేడాతో ఘోర పరాజయం మూట గట్టుకున్నారు. 1983లో టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు ఒక ప్రభంజనాన్ని సృష్టించిన విషయం విధితమే. ఆ సమయంలో కూడా ఉత్తరాంధ్రలో టీడీపీ ఇన్ని సీట్లు సాధించి లేక పోయిందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. రాష్ట్రంలోనే జనసేనకు ఉత్తరాంధ్రలో అత్యధిక సీట్లు సాధించింది. శ్రీకాకుళం జిల్లా పాలకొండ నుంచి నిమ్మక జయకృష్ణ, నెలిమర్ల నుంచి లోకం మాధవి, అనకాపల్లి నుంచి కొణతాల రామకృష్ణ, పెందుర్తి నుంచి పంచకర్ల రమేష్‌బాబు, యలమంచిలి నుంచి సుందరపు విజయకుమార్, విశాఖ దక్షిణం నియోజకవర్గం నుంచి వంశీకృష్ణశ్రీనివాస్‌యాదవ్‌లు తమ సమీప ప్రత్యర్థులపై 20 నుంచి 50వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం కొసమెరుపు. ఉత్తరాంధ్రకు ముఖ ద్వారం అయిన విశాఖలో మంగళవారం సాయంత్రం కూటమి అభ్యర్థులు విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశాఖ ఆర్‌కె బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకూ విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు.

## నంద్యాల జిల్లా టీడీపీ క్లీన్ స్వీప్

- కూటమికి పట్టం కట్టిన ఓటరు
- నంద్యాల పార్లమెంట్‌లో టీడీపీ ఘన విజయం
- పాణ్యం అత్యధికం ... డోన్ అత్యల్పం

నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో : సార్వత్రిక ఎన్నికల్లో నంద్యాల జిల్లాలో టీడీపీ క్లీన్ స్వీప్ చేసింది. కూటమికి ఓటరు పట్టం కట్టారు. నంద్యాల పార్లమెంట్‌లో టీడీపీ ఘన విజయం సాధించింది. పాణ్యం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ నమోదు కాగా, డోన్‌లో అత్యల్ప మెజార్టీ టీడీపీ అభ్యర్థులకు వచ్చింది. నంద్యాల నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్‌కు 100666, వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డికి 89317 ఓట్లు రాగా మెజార్టీ 11,349 ఓట్లతో ఫరూక్ గెలుపొందారు. ఆళ్ళగడ్డలో టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియకు 97473 ఓట్లు రాగా వైసీపీ అభ్యర్థి బిజేంద్రారెడ్డికి 85966 ఓట్లు వచ్చాయి. టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ 11507 ఓట్లతో గెలుపొందింది. శ్రీశైలం నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి 81,699 ఓట్లు రాగా వైసీపీ అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డికి 75314 ఓట్లు వచ్చాయి. టీడీపీ అభ్యర్థి బుడ్డా 6385 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పాణ్యం నియోజకవర్గంలో గౌరుచరితకు 1,37,743 ఓట్లు రాగా వైసీపీ అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డికి 99234 ఓట్లు వచ్చాయి. టీడీపీ అభ్యర్థి 40591 ఓట్ల మెజార్టీతో గౌరు చరిత గెలుపొందింది. నందికొట్కూరులో టీడీపీ అభ్యర్థి గిత్త జయసూర్యకు 90,074 ఓట్లు రాగా వైసీపీ అభ్యర్థి ధారా సుధీర్‌కు 81349 ఓట్లు వచ్చాయి. టీడీపీ అభ్యర్థి జయసూర్య 9278 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. డోన్ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డికి 92241 ఓట్లు రాగా వైసీపీ అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి 86690 ఓట్లు వచ్చాయి. టీడీపీ అభ్యర్థి కోట్ల 6,049 మెజార్టీతో గెలుపొందారు. బనగానపల్లె నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి బిసి జనార్ధన్‌రెడ్డికి 1,10,603 ఓట్లు రాగా వైసీపీ అభ్యర్థి కాటసాని రామిరెడ్డికి 85,039 ఓట్లు వచ్చాయి. టీడీపీ అభ్యర్థి బిసి జనార్ధన్‌రెడ్డి 25,566 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నంద్యాల శివారులోని ఆర్‌జిఎం విద్యా సంస్థల్లో జరిగిన ఓట్ల లెక్కింపులో దాదాపు ప్రతి రౌండ్‌లో టీడీపీ అభ్యర్థులు మెజార్టీ సాధించారు. పోస్టల్, సర్వీస్ ఓట్లలో టీడీపీ అభ్యర్థులకే మెజార్టీ వచ్చింది.

లోక్‌సభ ఎన్నికల్లో గ్లామర్గెలిచింది. ఆయా రాష్ట్రాల్లో ఎంపీ సెగ్మెంట్లలో పలువురు సినీ తారలు విజయం సాధించారు. ప్రధానంగా ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇద్దరు స్టార్లు సత్తా చాటారు. జనసేన పార్టీ అధినేత పవన్కళ్యాణ్తతో సహా.. మొత్తం 21 స్థానాల్లో పార్టీ నేతలను గెలిపించుకున్నారు. పిఠాపురం నుంచి బరిలోకి నిలిచిన పవన్.. ఈసారి భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఇక బీజేపీకి చెందిన కంగనా రనౌత్, సురేష్ గోపి విజయం సాధించారు. మధుర బీజేపీ అభ్యర్థి హేమ మాలిని ఆధిక్యం ప్రదర్శించారు.

- ఏపీలో గెలిచిన పాపులర్ స్టార్స్
- మండీ నుంచి కంగనా రనౌత్
- కేరళలో నటుడు సురేష్ గోపి
- సార్వత్రిక సమరంలో గ్లామర్ గెలుపు

# విజయ తారలు





## బాలయ్య హ్యాట్రిక్

హిందూపురంలో సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఘనవిజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి టీఎన్ దీపికపై ఆయన 31,602 ఓట్లతో గెలుపొందారు. ఇది ఆయనకు హ్యాట్రిక్ విజయం. ఎన్టీ రామారావు రాజకీయాల్లో ఉన్నప్పటి నుంచే కంచుకోటగా ఉన్న హిందూపురంలో.. బాలకృష్ణ 2014 నుంచి విజయం సాధిస్తూ వస్తున్నారు. 2014లో 81,543 ఓట్ల మెజార్టీతో విజయఢంకా మోగించిన ఆయన.. 2019లో 91,704 వేల ఓట్ల మెజార్టీతో అఖండ విజయాన్ని నమోదు చేశారు. అయితే.. 2019లో టీడీపీ ఓడిపోవడంతో బాలకృష్ణ ప్రతిపక్ష నేతగా కొనసాగారు. ఇప్పుడు 2024లోనూ సమీప వైసీపీ అభ్యర్థి టీఎన్ దీపికను భారీ మెజారిటీతో ఓడించి విజయకేతనం ఎగరవేశారు. దీంతో.. నందమూరి అభిమానులతో పాటు టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. అటు.. బాలయ్యకు శుభాకాంక్షలు తెలపడం కోసం భారీఎత్తున ఫ్యాన్స్, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. అక్కడ వారి సంబరాలు అంబరాన్ని అంటాయి.

## పవన్ టీం

జనసేన అధినేత.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చరిత్ర సృష్టించారు. పిఠాపురంలో డెబ్బై వేలకు పైగా మెజార్టీతో భారీ విజయాన్ని అందుకున్నారు. వైసీపీ అభ్యర్థి వంగా గీత మీద పవన్ విజయం సాధించడంతో జనసైనికులు సంబంరాలు చేసుకున్నారు. అటు ఏపీలో.. ఇటు హైదరాబాద్ లో పవన్ ఫ్యాన్స్ సెలబ్రెట్ చేసుకున్నారు. ఓట్ల లెక్కింపు మొదలైనప్పటి నుంచే పవన్ కళ్యాణ్ మెజార్టీ వైపు దూసుకుపోయారు. దీంతో ఉదయం నుంచే పవన్ ఇంటివద్దకు భారీగా అభిమానులు చేరుకోగా.. పవన్ సతీమణి అన్నా లెజినోవా, అకిరా నందన్ బయటకు వచ్చి ఫ్యాన్స్‌కు అభివాదం చేశారు. అన్నా లెజినోవా అభిమానులకు ధన్యవాదాలు తెలుపుతుండగా.. గేటు వద్ద అకిరా నిలబడి అందరికీ అభివాదాలు తెలిపారు. పవన్ గెలువుతో ఇటు సినీ పరిశ్రమలో కూడా సంబరాలు చేసుకున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోలు, సినీ ప్రముఖులు, నటీనటులు జనసేన అధినేతకు శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్స్ చేస్తున్నారు. మెగా హీరో సాయి ధరమ్ తేజ్, నితిన్, డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ పవన్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ వరుస ట్వీట్స్ చేస్తున్నారు. బేబీ ప్రోడ్యూసర్ ఎస్కేఎన్ పవన్ కు అభినందనలు తెలుపుతూ.. వ్యూహం నాకు వదిలేయండి అంటూ ట్వీట్ చేశారు. అలాగే నిర్మాత నాగవంశీ, నటుడు బ్రహ్మాజీ, డైరెక్టర్ మారుతీ, కాజల్ అగర్వాల్ జనసేన అధినేతకు కంగ్రాట్స్ చెబుతూ ట్వీట్స్ చేశారు. మరోవైపు మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న మిస్టర్ బచ్చన్ సినిమా షూటింగ్ యూనిట్ లో చిత్రయూనిట్ టపాసులు కాల్చి, డ్యాన్సులు చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సెలబ్రేషన్లలో డైరెక్టర్ హరీష్ శంకర్ పాల్గొన్నాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోస్ నెట్టింట వైరలైంది. పిఠాపురం నుంచి పవన్ కళ్యాణ్ నామినేషన్ వేసినప్పటి నుంచి కళ్యాణ్ గెలువు కోసం మెగా ఫ్యామిలీ మొత్తం వచ్చి పిఠాపురంలో ప్రచారం చేశారు. నాగబాబు.. నాగబాబు భార్య పద్మజ, నాగబాబు కొడుకు వరుణ్ తేజ్ హీరో సాయిధరమ్ తేజ్ మెగాస్టార్ చిరంజీవి భార్య సురేఖ, రామ్ చరణ్ ఇలా ప్రతి ఒక్కరు పవన్ కళ్యాణ్ కి సపోర్ట్ చేశారు . చిరంజీవి సైతం స్పెషల్ వీడియో రిలీజ్ చేశారు. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ దాదాపు 74 వేల ఓట్ల మెజారిటీతో వంగా గీతాపై ఘనవిజయం సాధించారు.

పవన్తో పాటుగా జనసేన నుంచి టికెట్లు ఇప్పించుకున్న 20 మంది సైతం ఏపీలో విజయం సాధించారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో పవన్ గెలుపు సంచలనంగా మారింది. పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గెలవడం పై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాలు పిఠాపురంలో లైవ్ స్క్రీన్పై చూసిన పవన్ సోదరుడు నాగబాబు సోదరి కన్నీళ్లు పెట్టుకున్నారు. అంతేకాదు పవన్ కళ్యాణ్ భార్య అన్న లెజినవో.. పవన్ కళ్యాణ్ కొడుకు అకీరానందన్ అభిమానులకు థాంక్స్ చెప్పారు. ఈ క్రమంలోని పవన్ కళ్యాణ్ కొడుకు సేమ్ తండ్రిలాగే జనసేన పిడికిలి చూపించి విన్నింగ్ మూమెంట్లు ఎంజాయ్ చేశారు .

## తిలకం దిద్దిన అనా

భారీ విజయోత్సాహంతో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మంగళగిరికి వెళ్లారు. హైదరాబాద్ లో పవన్ కళ్యాణ్కు



ఆయన సతీమణి అనా కొణిదెల విజయ తిలకం దిద్ది హారతి ఇచ్చారు. పవన్ తనయుడు అకిరా నందన్ సైతం ఆయన తండ్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అకిరానందన్ ఎమోషనల్ అవుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## రోజా ఓడిపోయింది



సినీ తార, మాజీ మంత్రి రోజా ఈసారి ఓటమిపాలయ్యారు. చిత్తూరు జిల్లా నగరి నుంచి పోటీ చేసిన రోజా.. టీడీపీ అభ్యర్థి గాలి భానుప్రకాష్‌రెడ్డి చేతుల్లో ఓటమిపాలయ్యారు. కాగా ఫలితం వెలువడక ముందే ఓటమిని అంగీకరించిన రోజాపై ప్రముఖ నిర్మాత, కాంగ్రెస్ నేత బండ్ల గణేశ్ సెటైరికల్ ట్వీట్ వేశారు. జబర్దస్త్ పిలుస్తోందిరా.. కదలిరా అంటూ రోజా ఫొటోను పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

## ప్రచారం చేసి గెలిపించారు

ఎన్నికల సందర్భంగా పలువురు సినీ నటులు , సినిమాలను కూడా పక్కన పెట్టి మరీ తమ సన్నిహితుల తరవున పొలిటికల్ ప్రచారాలు చేశారు. తమకు నచ్చిన పొలిటికల్ పార్టీకి మద్దతు ప్రకటిస్తూ, అభ్యర్థులను గెలిపించేందుకు తమవంతు కృషి చేశారు. మెగాస్టార్ చిరంజీవి నేరుగా రంగంలోకి దిగకున్నా జనసేన కు రూ. 5 కోట్లు విరాళంగా ఇచ్చి తన మద్దతు తెలిపారు. అనకాపల్లి ఎంపీ స్థానానికి బీజేపీ నుంచి బరిలో ఉన్న సీఎం రమేష్.. పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం కూటమి అభ్యర్థి పంచకర్ల రమేశ్ లను గెలిపించాలని కోరుతూ వీడియోను హీరో వెంకటేశ్ రిలీజ్చేసి.. ప్రచారం చేశారు. ఇటు పవర్ స్టార్ కోసం జబర్దస్త్ స్టార్స్ అందరు పిఠాపురంలో దిగి.. అక్కడే ఉంటూ స్వచ్ఛందంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. హైపర్ ఆది, గెటప్ శ్రీను, సుడిగాలి సుధీర్, ఆటో రామ్ ప్రసాద్ లాంటి జబర్దస్త్ కమెడియన్స్ కూడా పవన్ కు ప్రచారం చేశారు. యంగ్ హీరో నిఖిల్ కూడా చీరాల టిడిపి అభ్యర్థి కొండయ్య కు ఓటు వేసి గెలిపించాలని అక్కడి ప్రజల జీవన విధానాన్ని కష్టాలను దగ్గరుండి చూస్తూ ,ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. చంద్రబాబు నాయుడు సోదరుడి కుమారుడు నారా రోహిత్ సైతం తెలుగుదేశం, జనసేన, భాజాపా అభ్యర్థుల గెలువు కోసం ప్రచారం చేశారు. మన కోసం మన నారా రోహిత్ అంటూ ఏపీలోని పలు ప్రాంతాల్లో పర్యటిం చారు. 30 ఇయర్స్ పృథ్వీరాజ్ కూటమి గెలువు కోసం ఎపీలో ప్రచారాలను నిర్వహించారు . అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ కు మద్దతుగా భాజపా నాయకురాలు, సీనియర్ నటి ఖుష్బూ సుందర్ ప్రచారం చేశారు. ధర్మవరం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్‌ను గెలిపించాలని బీజేపీ మద్దతు దారు, సినీ నటి నమిత ప్రచారం చేశారు. ఇలా పలువురు నటులు, తమకు నచ్చిన అభ్యర్థులు, పార్టీల కోసం స్టార్ క్యాంపెయినర్లుగా మారి ప్రచారం చేసి గెలిపించుకున్నారు.

## దేశంలో..!



హిమాచల్ ప్రదేశ్లోని మండి నుంచి బీజేపీ అభ్యర్థి కంగనా రనౌత్ పోటీ చేయగా, ఉత్తరప్రదేశ్లోని మీరట్లో నటుడు అరుణ్ గోవిల్ , కేరళలోని త్రిసూర్లో సురేష్ గోపి కాషాయ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. పశ్చిమ బెంగాల్లోని అసన్సోల్లో శత్రుఘ్న సిన్హాను టీఎంసీ బరిలోకి దింపింది. ప్రముఖ సెలబ్రిటీ అభ్యర్థులు రాధికా శరత్కుమార్ (బీజేపీ) విరుదునగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. లాకెట్ ఛటర్జీ (బిజెపి, హుగ్లీ), మనోజ్ తివారీ (బిజెపి, ఈశాన్య ఢిల్లీ), రవి కిషన్ (బిజెపి, గోరఖ్పూర్), పవన్ సింగ్ (స్వతంత్ర, కరకట్), పవన్ కళ్యాణ్ (జనసేన, పిఠాపురం), ముఖేష్ (సీపీ ఐఎం, కొల్లాం), జీ కృష్ణ కుమార్ (బీజేపీ, కొల్లం) పోటీ చేశారు.

## బాలీవుడ్ డ్రీమ్ గార్ల్ గెలిచింది



అలనాటి మేటి నటి, దర్శకురాలు, నిర్మాత కూడా అయిన హేమమాలిని బీజేపీలో చాలాకాలంగా పనిచేస్తున్నారు. 2014 నుంచి ఉత్తర్రప్రదేశ్లోని మధుర ఎంపీగా గెలుస్తున్న ఆమె, తాజా ఎన్నికల్లోనూ అక్కడి నుంచే పోటీ చేసి గెలిచారు. 1999లో సీనియర్ నటుడు వినోద్ ఖన్నా పంజాబ్లోని గురుదాస్పూర్లో బీజేపీ తరవున పోటీచేయగా ఆయన గెలువు కోసం హేమమాలిని ప్రచా రం చేశారు. 2003 నుంచి 2009 వరకూ బీజేపీ క్రియాశీలక నేతగా ఉన్న హేమమాలిని 2011లో రాజ్యసభకు నామినేట్ అయ్యారు. 1963లో తమిళ చిత్రం ద్వారా సినీ రంగప్రవేశం చేసిన హేమమాలిని అద్భుత నటనతో బాలీవుడ్లో డ్రీమ్ గాళ్గా స్థిరపడ్డారు. వందలాది హిందీ చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరించిన హేమ, సీనియర్ నటుడు ధర్మేంద్రను వివాహం చేసుకున్నారు. తాజా ఎన్నికల్లో డ్రీమ్ గార్ల్ గెలిచింది.

## గెలువు దిశగా కంగనా



మండీ: బాలివుడ్ నటి, బిజెపి అభ్యర్థి కంగనా రనౌత్ హిమాచల్ ప్రదేశ్ లోని మండీ లోక్ సభ సీటును గెలుచుకోబో తోంది. ఆమె తన సమీప ప్రత్యర్థి విక్రమాదిత్య సింగ్(కాంగ్రెస్)పై 30000 ఓట్ల తేడాతో ముందంజలో ఉంది.

## అమేథీ నుంచి స్మృతి ఇరానీ వెనకంజ



ఉత్తర్రపదేశ్‌లోని 80 పార్లమెంటరీ నియోజ కవర్గాల్లో కౌంటింగ్ కొనసాగుతోంది. కీలకమైన అమేథీ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న బీజేపీ సిట్టింగ్ ఎంపీ, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీపై కాంగ్రెస్ అభ్యర్థి కిషోర్ లాల్ శర్మ ఆధిక్యంలో ఉన్నారు. ఎన్నికల కమిషన్ తొలి ట్రెండ్స్ ప్రకారం స్మృతి ఇరానీ 34,887 ఓట్ల వెనుకంజలో ఉన్నారు. బీఎస్పీ అభ్యర్థి నాన్హే సింగ్ చౌహాన్ మూడు స్థానంలో ఉన్నారు. మే 20న తేదీన అమేథీలో ఎన్నికలు జరిగాయి. 2019లో అమేథీ నుంచి స్మృతి ఇరానీ 55,120 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. ఇక్కడ రాహుల్ గాంధీపై ఆమె విజయం సాధించారు. 2014లో ఇదే అమేథీ నుంచి స్మృతి ఇరానీపై రాహుల్ గెలుపొందారు. ఈసారి రాహుల్ అమేథీకి బదులుగా యూపీలో మరో కీలక నియోజక వర్గమైన రాయబరేలి నుంచి పోటీలో ఉన్నారు.

# మనమే కంప్లీట్ డిఫరెంట్ మ్యూజికల్ ఎక్స్ పీరియన్స్



డైనమిక్ హీరో శర్వానంద్ తన ల్యాండ్మార్క్ 35వ మూవీ 'మనమే' తో హోల్సమ్ ఎంటర్ టైన్మెంట్ ని అందించడానికి రెడీగా వున్నారు. ఈ చిత్రంలో కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తున్నారు. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై రామ్సే స్టూడియోస్ ప్రొడక్షన్ లో నిర్మాత టిజి విశ్వప్రసాద్ అత్యంత గ్రాండ్గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ఇతర ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేశాయి. 'మనమే' జూన్ 7న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మ్యూజిక్ డైరెక్టర్ హేశం అబ్దుల్ వహాబ్ మూవీ విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు. హాయ్ నాన్న, మనమే కంప్లీట్ డిఫరెంట్ ఫిల్మ్స్. రెండు వేరు వేరు కథలు. ఈ రెండు సినిమాలకి ఎక్కడా కంపేరిజన్ లేదు. మనమే చాలా డిఫరెంట్ ఎమోషన్స్ వున్న కథ. కథ గురించి ఇప్పుడే ఎక్కువ రివిల్ చెయకూడదు. 'మనమే' ప్రోపర్ కమర్షియల్ ఫిల్మ్. ఇంత డిఫరెంట్ ఫిల్మ్ ని చేయడం ఇదే మొదటిసారి.

స్కోరింగ్ మొదలుపెట్టినప్పుడు ఇన్ని పాటలు వస్తాయని మేము ఊహించలేదు. డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య గారు చాలా స్మార్ట్. ఆయన సినిమాని అద్భుతంగా మలిచి మంచి మ్యూజిక్ చేసే అవకాశాన్ని ఇచ్చారు. ఫస్ట్ హాఫ్ కంపోజ్ చేసినప్పుడే దాదావు పది పాటలు వరకూ వచ్చాయి. సెకండ్ హాఫ్ కి మరో ఆరు పాటలు అవసరం అవుతాయని భావించాం. సినిమా కోసం16 పాటలు చేయడం నాకు ఇదే తొలిసారి. 11 ప్రోపర్ సాంగ్ ట్రాక్స్. మరో ఐదు డిప్, బిట్ సాంగ్స్ గా వస్తాయి.

ఇలాంటి మంచి ప్రాజెక్ట్స్ తో రావడం గాడ్ బ్లెస్సింగ్స్ గా భావిస్తాను. ఖుషి, హాయ్ నాన్న మ్యూజిక్ ని ఆడియన్స్ చాలా గొప్పగా రిసీవ్ చేసుకున్నారు. ఇప్పుడు మనమే వస్తుంది. మనమే లో నా కంప్లీట్ మ్యూజిక్ నాలెడ్జ్ ని ఎక్స్ ప్రెషన్ చేయడానికి అవకాశం దక్కింది. చాలా ఇష్టంగా ఈ ప్రాజెక్ట్ చేశాను. నా ప్రీవియస్ ప్రాజెక్ట్స్ కంటే చాలా హార్డ్ వర్క్ చేశాను. సినిమాపై చాలా నమ్మకంగా ఉన్నాము. మనమే లో అడిషినల్ గా నెంబర్ ఆఫ్ సాంగ్స్ వచ్చాయి. సీన్స్, మాంటజస్ ని సాంగ్స్ ద్వారా బ్యూటీఫుల్‌గా చెప్పడం జరిగింది. దర్శకుడు శ్రీరామ్ నాకు చాలా ఇన్స్పైర్ చేశారు. మనమే మ్యూజికల్ ఫిల్మ్. ఇన్ని పాటలు చేయడం నాకూ ఒక ఎక్స్పరిమెంట్ లా అనిపించింది. ఇది ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం వుంది. కథకు అనుగుణంగానే పాటలు వస్తాయి. సాంగ్స్ నెరేటివ్ ని ఇంకా వండర్ ఫుల్ గా ముందుకు తీసుకెళ్తాయి. పర్శనల్ గా నాకు అన్ని ట్రాక్స్ ఇష్టమే. కొన్ని పాటలు మనసుకి చాలా దగ్గరగా వుంటాయి. మనమే చాలా యంగేజింగ్ గా వుంటుంది. గ్రేట్, న్యూ ఎక్స్ పీరియన్స్. సినిమా కోసం నేనూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. శర్వానంద్ గారి వన్ ఆఫ్ ది బెస్ట్, క్లాసీ పెర్ఫార్మెన్స్ మనమే. శర్వానంద్, కృతి శెట్టి, విక్రమ్ ఆదిత్య అద్భుతంగా నటించారు. ఇందులో ఇంకొన్ని బ్యూటీఫుల్ క్యారెక్టర్స్ వున్నాయి. ఈ పాత్రలన్నీ ప్రేక్షకులకు గుర్తుండిపోతాయి.

# సత్యభామ గుర్తుండిపోయే సినిమా అవుతుంది



'క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా సత్యభామ. నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తు న్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. మేజర్ చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. ఈ నెల 7న సత్యభామ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. జరిగిన ఇంటర్వ్యూలో సినిమా హైలె ట్స్ తెలిపారు నిర్మాతలు బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి. గూఢచారి, మేజర్ సినిమాల దర్శకుడు శశికిరణ్ తిక్క బాబీ తిక్క బ్రదర్. ఆయన ఇండస్ట్రీలో ఉన్నారనే మేము ప్రొడక్షన్ లోకి వచ్చాం. అవురమ్ ఆర్ట్స్ బ్యానర్ లో తొలి ప్రయత్నంగా సత్యభామ సినిమాను నిర్మించాం. మంచి కంటెంట్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనేది మా ఉద్దేశం. దీంతో పాటు యంగ్ టాలెంట్ కు కూడా అవకాశాలు ఇస్తున్నాం. మా దర్శకుడు సుమన్ కు ఇది మొదటి సినిమా. మ్యూజిక్ బ్యాండ్స్ లో పాడే సింగర్స్ ను ఐడెంటిఫై చేసి వారికి రెండు పాటలు పాడే అవకాశం ఇచ్చాం. శశి సినిమాలకు మేము వర్క్ చేయలేదు. కానీ తను ఫోన్ చేసి నాతో, నాన్నతో మాట్లాడేవారు. మేము కొన్ని సలహాలు చెప్పేవాళ్లం. మేజర్ సినిమా పూర్తయ్యాక మనమే ఒక ప్రొడక్షన్ హౌస్ పెడదాం అనే ఆలోచనకు వచ్చాం. సొంత బ్యానర్ అయితే మనకు నచ్చిన కథల్ని నచ్చినట్లు తెరపైకి తీసుకురావొచ్చని అనుకున్నాం. డిస్ట్రిబ్యూషన్ లోనూ మాకు అనుభవం ఉంది. సత్యభామ ప్రాజెక్ట్ చేయాలని ఫిక్స్ అయిన తర్వాత హీరోయిన్ కోసం మూడు నాలుగు ఆప్షన్స్ పెట్టుకున్నాం. ఫస్ట్ అనుకున్నది కాజల్ నే. ఆమె నో చెబితే నెక్ట్ ఆప్షన్స్ కు వెళ్దామని అనుకున్నాం. అయితే కథ విన్న వెంటనే ఆమె ఓకే చెప్పారు. సాధారణంగా ఆమె రెండు మూడు రోజుల తర్వాత కాల్ బ్యాక్ చేస్తా అని అంటారట. కానీ ఈ స్టోరీ లైన్ వినగానే ఓకే చెప్పారు. మేము ఫస్ట్ టైమ్ ఈ కథ విన్నప్పుడు మాలో ఎలాంటి ఎగ్జైట్ మెంట్ కలిగిందో కాజల్ కూడా అలాగే ఫీలయ్యారు. నవీన్ చంద్ర ఒక మంచి ఇంపార్టెంట్ రోల్ చేశారు. ఆయనకు ఈ పాత్ర బాగా నచ్చింది. ఒక ఇరవై ఏళ్ల క్రితం యూకే జరిగిన ఓ రియల్ ఇన్సిడెంట్ బేస్ గా చేసుకుని సత్యభామ సినిమా లైన్ రెడీ చేశాం. అయితే పూర్తిగా మన నేటివిటీకి మార్పులు చేసిన కథను సిద్ధం చేశాం. సత్యభామ సినిమా అనౌన్స్ చేసినప్పుడు మీరు హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీ ఎందుకు చేస్తున్నారు హీరోతో చేయొచ్చుకదా అని అడిగారు. హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీస్‌లో మనకు విజయశాంతి కర్తవ్యం లాంటి మూవీస్ కొన్నే గుర్తుం టాయి. సత్యభామలో కాజల్ పర్ ఫార్మెన్స్ ఆకట్టుకుంటుంది. మా మూవీ చూసిన ఒక పెద్దాయన మీది హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీ కాదు హీరోయిజం ఉన్న మూవీ అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.



# చంద్రబాబుకు శుభాకాంక్షల వెల్లువ

అమరావతి : ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఏపీలో ఘన విజయం సాధించడంపై చంద్రబాబుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడుకు తమిళనాడు సీఎం స్టాలిన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అఖండ విజయం సాధించినందుకు స్టాలిన్ అభినందనలు తెలియజేశారు. చంద్రబాబు నాయకత్వంలో ఏపీ ప్రగతిపథంలో పయనించాలని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని స్టాలిన్ కోరారు. చంద్రబాబుకు మెగాస్టార్ చిరంజీవి శుభాకంక్షలు తెలియజేశారు. చరిత్రలో అరుదైన విజయాన్ని అందుకున్న చంద్రబాబుకి అభినందనలు తెలిపారు. ఈ మహత్తర విజయం, మీ మీద ప్రజలకు వున్న నమ్మకానికి, మీ నాయకత్వ పటిమకు, రాష్ట్రానికి గత వైభవం తిరిగి తేగలిగిన మీ దక్షతకు నిదర్శనం అని కొనియాడారు. రాజకీయ దురంధరులైన మీ మీద, పవన్ కల్యాణ్, నరేంద్ర మోదీ మీద ప్రజలు కనపరచిన విశ్వాసాన్ని సంపూర్ణంగా నిలబెట్టుకొని, రాజధాని లేని, గాయపడిన రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టి నెంబర్ వన్గా తీర్చిదిద్దుతారని ఆశిస్తున్నానని అన్నారు.

# స్వచ్ఛరాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్

## ప్రజల మనిషిగా ఎదిగిన నారా లోకేశ్

- ఓడిన చోటనే గెలుపుకోసం పరుగులు
- పోటీలో సత్తా చాటి విజయం అందుకున్న ధీరుడు



అమరావతి : 39 ఏళ్ల తర్వాత మంగళగిరిలో తెలుగుదేశం విజయకేతనం ఎగరేసింది. మంగళగిరిలో నారా లోకేశ్ భారీ విజయం సాధించారు. చివరిగా 1985లో టీడీపీ తరపున మంగళగిరిలో కోటేశ్వరరావు గెలిచారు. మంగళగిరి అత్యధిక మెజార్టీ సీపీఐ అభ్యర్థి పేరిట నమోదైంది. తాజా విజయంతో నారా లోకేశ్ పాత మెజార్టీ రికార్డులను తిరగరాశారు. తాత మహానాయకుడు. తండ్రి దార్శనికుడు. ఇరువురి పేరు నిలిపేలా రాజకీయరంగంలో సంచలనాలు సృష్టించారు తెలుగుదేశం యువతేజం నారా లోకేశ్. అతడే ఒక సైన్యం. ఎండైనా, వానైనా, చలైనా, వడగాలైనా 226 రోజులపాటు 3132 కిలోమీటర్లు యువగళం పాదయాత్రతో పల్లెపల్లెకూ చేరారు నారా లోకేశ్. ప్రజల మనిషిగా ఎదిగారు.తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలకు కర్త, కర్మ, క్రియ అన్నీ ఆయనే అయి కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా, కార్యకర్తల సంక్షేమ విభాగం బాధ్యతలు తీసుకుని నారా లోకేశ్ తెలుగుదేశం పార్టీలో తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తనదైన శైలిలో పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఎమ్మెల్సీగా ఎన్నికై, మంత్రి పదవి చేపట్టి మూడు శాఖలను ప్రగతిపథంలో పరుగులు పెట్టించారు. ప్రత్యక్ష రాజకీయాల్లో మంగళగిరి నియోజకవర్గం నుంచి 2019లో పోటీ చేసి 5 వేలు పైచిలుకు ఓట్ల తేడాతో ఓడిపోయారు.ఓడిన చోటే గెలవాలనే పట్టుదలతో: ఓడిపోయినా నియోజకవర్గాన్ని వీడిపోలేదు. ఓడిన చోటే గెలవాలనే పట్టుదలతో పని చేశారు. మంగళగిరి నియోజకవర్గంలో ప్రజలకు చేరువై సొంత నిధులతో 29 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. ప్రజల హృదయాలే కాదు నియోజకవర్గంలో కూడా అత్యధిక మెజార్టీతో గెలిచి చరిత్ర సృష్టించారు. సమాజమనే దేవాలయంలో ప్రజలని దేవుళ్లు అనే తాత నినాదం, నాన్న విధానం పుణికిపుచ్చుకున్న నారా లోకేశ్, తెలుగుదేశం పార్టీని మరో 30 ఏళ్లపాటు తిరుగులేని ప్రజాశక్తిగా నడిపించగల దమ్ము ధైర్యం ఉన్న నేత అని నిరూపించుకున్నారు.

నారా లోకేశ్ విద్యాభ్యాసం: నారా చంద్రబాబునాయుడు, భువనేశ్వరి దంపతులకు 1983 జనవరి 23న జన్మించారు. నాన్నది నారా వారి పల్లె. అమ్మది నిమ్మకూరు. బాల్యమంతా హైదరాబాద్‌లోనే గడిచింది. భారతీయ విద్యాభవన్స్ పబ్లిక్ స్కూల్, విద్యాశ్రమంలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఇంటర్మీడియెట్ లిటిల్ ఫ్లవర్ జూనియర్ కాలేజీ, హైదరాబాద్‌లో కంప్లీట్ అయ్యింది. అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఎంబీఏ చేశారు. అమెరికాలో కార్నెగీ మెలన్ వర్సిటీలో బీఎస్సీ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ డిగ్రీ పొందారు. హెరిటేజ్ ఫుడ్స్ వైస్ ప్రెసిడెంట్‌గా, హెరిటేజ్ ఫిన్‌లీజ్ లిమిటెడ్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా పనిచేశారు.

రాజకీయరంగ ప్రవేశం: వరల్డ్ బ్యాంకు మద్దతుతో వివిధ దేశాలలో అమలయ్యే కెపాసిటీ బిల్డింగ్ ప్రాజెక్ట్, ఈ గవర్నెన్స్, కనెక్టివిటీ సొల్యూషన్స్ అంశాలలో ప్రాజెక్టు మేనేజర్‌గా(2004-2006) పనిచేసిన నారా లోకేశ్ స్వదేశానికి చేరుకున్నారు. పూర్తిస్థాయి రాజకీయరంగ ప్రవేశం 2013లో చేసి, 2014 టీడీపీ అధికారంలోకి రావడంలో కీలకపాత్ర వహించారు. 2024లో టీడీపీ కూటమి అధికారంలోకి రావడంలో నారా లోకేశ్ పోషించిన పాత్ర ఎనలేనిది.

39 ఏళ్ల తర్వాత మంగళగిరిలో విజయం: మంగళగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికై 39 ఏళ్లుగా అందని నియోజకవర్గంపై టీడీపీ జెండా ఎగురవేశారు నారా లోకేశ్. టీడీపీ సభ్యత్వాల ద్వారా ప్రమాదబీమా, కార్యకర్తల సంక్షేమనిధి ఏర్పాటు చేసిన నారా లోకేశ్, ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్య-వైద్య సేవలు అందిస్తున్నారు. టీడీపీ నాయకత్వ శిక్షణ శిబిరాల ద్వారా 25 వేల మంది యువనాయకుల్ని తయారు చేసిన కార్యక్రమ రూపకర్త కూడా నారా లోకేశే కావడం గమనార్హం.

30 ఏళ్ల వయస్సులోనే 3 శాఖల మంత్రిగా: 2015లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియామకమయ్యారు. 2018లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2018లో ఐటీ-ఎలక్ట్రానిక్స్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 30 ఏళ్ల వయస్సులోనే ముఖ్యమైన 3 శాఖల మంత్రిగా నారా లోకేశ్ చేసిన కృషికి జాతీయ, అంతర్జాతీయ, స్కోచ్ అవార్డులు దక్కాయి. ఏ పొలిటికల్ అనే సంస్థ ప్రకటించిన జాబితాలో ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన యువ నాయకుల్లో మొదటి 20 స్థానాల్లో నిలిచిన ఏకైక భారతీయుడు నాటి ఏపీ మంత్రి నారా లోకేశ్.స్వచ్ఛరాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్: ప్రభుత్వ కార్యక్రమాల అమలులో వినూత్న ఆలోచనలు, పాలనలో టెక్నాలజీ వినియోగం, ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడంపై నారా లోకేశ్కి ఎస్ఆర్ నాథన్ ఫెలోషిప్పు సింగపూర్ ఫారెన్ ఎఫైర్స్ మినిస్ట్రీ ప్రకటించింది. ప్రజల కోసం, రాష్ట్ర ప్రగతి కోసం అహరహం శ్రమిస్తున్న తెలుగుదేశం పార్టీ యువతేజం నారా లోకేశ్, స్వచ్ఛరాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి కల్పన, విద్య, వైద్య, మౌలిక, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలపై స్పష్టమైన విజన్‌తో ఉన్న నారా లోకేశ్, తాతకు తగ్గ మనవడు, తండ్రిని మించే తనయుడుగా ప్రజల మన్ననలు అందుకుంటున్నారు.

# ప్రభంజనంలో ఫ్యాన్ స్విచ్ ఆఫ్

- ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థులు హవా



విజయవాడ ... శ్రీకాకుళం లోక్‌సభ నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌పై తెలుగుదేశం అభ్యర్థి రామ్మోహన్‌నాయుడు 3.07 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. అనకాపల్లి పార్లమెంట్‌లో వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడుపై బీజేపీ అభ్యర్థి సి.ఎం.రమేష్ గెలుపొందారు. అమలాపురంలో టీడీపీ అభ్యర్థి గంటి హరీష్ తన సమీప వైఎస్సార్సీపీ అభ్యర్థి రాపాక వరప్రసాద రావుపై భారీ ఓట్ల తేడాతో విజయదుందుభి మోగించారు.రాజమండ్రిలో వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాసులు వెనుకంజలో ఉన్నారు. కూటమి ఎంపీ అభ్యర్థి పురందేశ్వరి 2,35,469 లక్షల ఓట్ల ఆధిక్యంలో దూసుకుపోతున్నారు. విజయవాడ లోక్‌సభ టీడీపీ అభ్యర్థి కేశినేని చిన్ని తన ప్రత్యర్థి కేశినేని నానిపై 2,78,333 లక్షల మెజారిటీలో కొనసాగుతున్నారు. గుంటూరులో టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ తన సమీప వైఎస్సార్సీపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్యపై భారీ విజయం సాధించారు.నరసాపురంలో టీడీపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మ 2.76 లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కాకినాడ లోక్‌సభ జనసేన అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్ విజయదుందుభి మోగించారు. విజయనగరం లోక్‌సభ టీడీపీ అభ్యర్థి అప్పలనాయుడు భారీ ఓట్ల తేడాతో గెలుపొందారు. నెల్లూరులో టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తన సమీప వైఎస్సార్సీపీ అభ్యర్థి విజయసాయి రెడ్డిపై భారీ విజయం సాధించారు. విశాఖపట్నంలో టీడీపీ అభ్యర్థి మతుకుమిల్లి భరత్ తన సమీప వైఎస్సార్సీపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిపై భారీ ఓట్ల తేడాతో గెలుపొందారు.చిత్తూరు లోక్‌సభ నియోజకవర్గంలో టీడీపీ ఎంపీ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాద్ రావు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి ఎన్. రెడ్డప్పపై 81 వేల ఓట్ల ముందంజలో ఉన్నారు. నరసరావుపేటలో వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్‌పై తెలుగుదేశం అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు విజయదుందుభి మోగించారు.మచిలీపట్నంలో జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరి విజయం సాధించారు. ఏలూరు లోక్‌సభ టీడీపీ అభ్యర్థి మహేష్‌కుమార్‌కు 86 వేల ఓట్లు, అనంతపురం లోక్‌సభ టీడీపీ అభ్యర్థి లక్ష్మీనారాయణకు 88 వేల ఓట్లతో మెజారిటీలో ఉన్నారు. హిందూపురం లోక్‌సభ టీడీపీ అభ్యర్థి పార్థసారథి విజయం సాధించారు. విజయవాడలో లోక్‌సభ టీడీపీ అభ్యర్థి కేశినేని చిన్ని గెలుపొందారు. బాపట్ల లోక్‌సభ టీడీపీ అభ్యర్థి కృష్ణప్రసాద్ విజయం సాధించారు.

# ఇది అక్కాచెల్లెమ్మల తీర్పు

- ఎస్సీ, ఎస్టీ, బీసీ సోదరులు కోరిన మార్పు! ● కూల్చివేతలతో మొదలైన పాలన కాలగర్భంలో కలిసిపోయింది!
- ప్రతీకార పాలకుడి పాపం పండింది ● బటన్లు నొక్కానంటూ బడాయిపోయిన బిడ్డకు ఓటర్లు ఎగ్జిట్ బటన్ నొక్కారు.
- 'వైనాట్ 175' అంటూ తలెగరేసిన జగనాసురుడి కొమ్ములు విరిచారు ● సిద్ధం అంటూ విర్రవీగిన జగన్ రెక్కలు విరిచారు ● ధ్వంసాలు, విద్వేషాలతో సాగించిన అరాచకాలకు ప్రజలు చరమగీతం పాడారు
- ! ● నీకిచ్చిన ఒక్కఛాన్స్ అయిపోయింది వెళ్లవయ్యా వెళ్లూ అంటూ సాగనంపారు



అమరావతి : వరమిచ్చిన శివుడికే కీడు తలపెట్టి చివరికి తన తలపై తానే చేయిపెట్టుకుని భస్మమైపోయాడు భస్మాసురుడు! ఆంధ్ర రాష్ట్రంలో అవతరించిన కలియుగ భస్మాసురుడు జగన్‌కూ అదే గతి పట్టింది!! ఒక్కఛాన్స్ అని వేడుకుంటే అఖిలాంధ్రులు 151 సీట్లు ఇచ్చి 2109 ఎన్నికల్లో అనుగ్రహించారు. అంతటి అఖండ మెజార్టీ కట్టబెట్టిన జనాన్ని జగన్ రాచి రంపాన పెట్టారు. పన్నులతో పీల్చిపిప్పిచేశారు. ప్రతిపక్షంలో ఉండగా బాదుడే బాదుడు అంటూ రాగాలు తీసి కుర్చీ ఎక్కాక బండ బాదుడు బాదారు. ఆర్టీసీ ఛార్జీలు, కరెంటు బిల్లులు, పెట్రోల్ ధరలు, నిత్యావసర సరుకులు ఇలాఅన్ని విధాలుగా భారాలు మోపి ప్రజల ఆర్థిక స్థితిగతుల్ని చిన్నాభిన్నం చేశారు. అందుకే 2019లో నెత్తినపెట్టుకున్న ఓటర్లే ఐదేళ్లు తిరిగేసరికి నేలకేసికొట్టారు.

2019ఎన్నికల్లో జగన్‌కు కులమతాలకు అతీతంగా మద్దతిచ్చారు. కానీ, గద్దెనెక్కాక అపరిచితుడిని మించిన వేరియేషన్స్ చూపించారు. 2019కి ముందు పాదయాత్ర ద్వారా జనం తలలు నిమిరిన జగన్ పీఠం చేజిక్కగానే అనుభించు రాజా అంటూ అధికార చట్రంలో ఉండిపోయారు. మా గోడు విను జగనన్నా అని క్యాంప్ ఆఫీస్ ఎదుట ఆత్మహత్యాయత్నం చేసినా తాడేపల్లి ప్యాలెస్ నుంచి కనీసం బయటకు వచ్చి పలకరించలేనంతగా జగన్ గుండె బండబారింది. రోజంతా నిరీక్షించి, నీరసించినా ఒక్కరి నుంచీ వినతిపత్రం తీసుకున్న దాఖలాలే లేవు. ప్రతిపక్షాలనైతే ఆ దరిదాపుల్లోకే రానివ్వలేదు! సొంత పార్టీ %మీూా%లైనా ఆయనకు బుద్ధిపుట్టి పిలిస్తే తప్ప నేతలు కలవాలనుకుంటే దర్శనమివ్వరు! అంతఃపురం నుంచి బయటకికెళ్తే పరదాల మధ్య తిరిగారు! జగన్‌కు జనంతో పనిలేనప్పుడు జనానికీ జగన్‌తో అవసరం ఏమంటుంది? అందుకే అధికారానికి దూరం పెట్టారు. గతంలో జగన్ వెంట నడిచిన ఎంతో మంది ఐదేళ్లు గడిచేసరికి ఆయనేంటో అర్థం చేసుకుని మీ విపరీత సంస్కారానికో నమస్కారం అంటూ దండం పెట్టేశారు. చివరకు జగన్‌ను సీఎం చేయాలంటూ కాలికిబలపం కట్టుకుని తిరిగి ఆయన తల్లి విజయమ్మ, చెల్లి షర్మిల కూడా ఆయన దుర్మార్గాన్ని సహించలేక దూరం జరిగారు.ఇక జగన్ పరాభవానికి మరో కారణం ఆడిన మాట తప్పడం. మాట తప్పను, మడమ తిప్పనంటూ ఊదరగొట్టి అడుగడుగునా నాలుక మడతేశారు, మడమ అష్టవంకర్లు తిప్పేశారు. అందుకే ఓటర్లు తగిన శాస్తి చేశారు. మద్యపాన నిషేధం చేయకుండా నాసిరకం మద్యంతో పసుపుకుంకాలు చెరిపేసిన దుర్మార్గపు అన్నకు ఆడబిడ్డలు బుద్ధి చెప్పారు. అమరావతే రాజధాని అని నమ్మబలికి రాష్ట్ర భవిష్యత్‌తో మూడుముక్కలాట ఆడినందుకు శంకరగిరి మాన్యాలు పట్టించారు! ఐదేళ్లలో పాతికలక్షల ఇళ్లు కట్టిస్తానని చెప్పి నాలుగోవంతైనా పూర్తిచేయనందుకు వైఎస్సార్సీపీ కోటను కూలదోశారు! వారంలో సీపీఎస్ రద్దు చేయకపోగా రివర్స్ %గా=జ%తో వంచించినందుకు ఉద్యోగులు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చారు. మా నాన్న కల, గిల అంటూ పోలవరం సహా జలయజ్ఞం ప్రాజెక్టులను రివర్స్ టెండరింగ్‌తో అస్తవ్యస్థం చేసినందుకు రైతులు కలుపు మొక్కలా తీసిపారేశారు. మెగా డీఎస్సీ, ఏటా జాబ్ క్యాలెండర్ అంటూ మోసగించిందుకు నిరుద్యోగులు దుడ్డుకర్రతో దండించారు. భారీ పెట్టుబడులు పెట్టే పరిశ్రమలను రాష్ట్రం నుంచి తన్ని తగలేసినందుకు యువకులు తరిమి కొట్టారు.నిధులు, విధుల్లేని కార్పొరేషన్లతో సామాజిక అన్యాయం చేసినందుకు ఆయావర్గాల ప్రజలు అట్లకాడతో వాతలు పెట్టారు. రంజాన్ తోఫాను తీసేసినందుకు ముస్లింలు గుణపాఠం చెప్పారు. క్రైస్తవ యువతుల 'పెళ్ళికానుక'కు సొమ్ములివ్వని సైతాన్‌ను సాగనంపారు. 5రూపాయలకే ఆకలి తీర్చిన అన్నక్యాంటీన్లు మూసేసి పేదల నోటికాడ ముద్దలాగేసి మహాపరాధం చేశారు.! తిరుమల, శ్రీశైలం వంటి పవిత్ర ఆలయాల్లో వైఎస్సార్సీపీ రాక్షసులు చేసిన పాడుపనుల్ని అరికట్టలేని అధర్మపాలకుడు జగన్‌ను హిందువులు ఓటుతో దండించారు.జనానికి పప్పుబెల్లాలు పంచి తాను కొండల్ని మింగేసినా జనం కళ్లు మూసుకుంటారని జగన్ భ్రమించారు. అందుకే బటన్లు నొక్కుతున్నాని ఎంత దరువేసుకున్నా ఓటర్లు ఆయనకు ఎగ్జిట్ బటన్ నొక్కేశారు. జగన్ సంక్షేమమంతా మోసమే. నిజానికి ఆయన ఇచ్చినదాని కన్నా ఎగ్గొట్టిందే ఎక్కువ. రైతులకు ఏటా 12న్నర వేలు ఇస్తామంటూ పీఎం కిసాన్ కింద కేంద్రం ఇచ్చే 6వేల రూపాయలనూ కలిపేసుకుని అన్నంపెట్టే అన్నదాతలను మోసగించారు. ఇంట్లో ఇద్దరు పిల్లలున్నా అమ్మఒడి ఇస్తామని చెప్పి.. ఒక్కరికే పరిమితం చేశారు. వైద్య ఖర్చు వెయ్యిదాటితే ఆరోగ్యశ్రీ పరిధిలో ఉచితమేనని ప్రచారం చేసుకుని ఒక్కసారికీ ఆ ప్రయోజనం కల్పించలేదు! సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమయ్యే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు గత ప్రభుత్వం అమలు చేసిన ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని రద్దు చేశారు. పోటీ పరీక్షలకు శిక్షణనిచ్చే అంబేద్కర్ స్టడీ సర్కిళ్లను నామమాత్రంగా మార్చేశారు. గిరిజన, దళిత పిల్లల్ని ఉన్నత విద్యాభ్యాసానికి విదేశాలకు పంపేందుకు గత ప్రభుత్వం అమలు చేసిన అంబేద్కర్ విదేశీ విద్యా పథకం పేరు మార్చేసి తన పేరు పెట్టుకున్నారు. మూడేళ్లపాటు ఆ పథకాన్ని పక్కన పెట్టేసి ఆ తర్వాత ఎక్కడలేని నిబంధనలతో అర్హుల సంఖ్యను కుదించేశారు. ఎస్సీల కోసం దశాబ్దాలుగా వివిధ ప్రభుత్వాలు అమలు చేసిన భూమి కొనుగోలు పథకాన్ని ఎత్తేశారు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధుల్ని దారి మళ్లించారు. అగ్రిగోల్డ్ బాధితుల డబ్బు పువ్వుల్లో పెట్టి ఇస్తామంటూ చెవిలో కాలీఫ్లవర్లు పెట్టారు. ఆటో, టాక్సీ డ్రైవర్లకు ఏటా 10 వేలు ఇస్తున్నట్లే ఇచ్చి చలాన్లు బాదేశారు. కనీసం రోడ్లు సరిగా లేకపోవడంతో అవి రిపేర్లకే చాలలేదు. అమలు చేసిన పథకాల్లోనూ కుంటిసాకులతో కొర్రీలువేసిన జగన్ రివర్స్‌లో సంక్షేమ సామ్రాట్‌లా ఫోజులిచ్చారు. కానీ కుడిచేత్తో ఇచ్చి ఎడమ చేత్తో గుంజుకున్న జగన్ మోసకారి సంక్షేమానికి ఓటర్లు ముగింపు పలికారు. లక్షల కోట్ల అప్పులు జనం నెత్తిన రుద్దిన ఆర్థిక ఉగ్రవాదిగా జగన్‌ను ఛీకొట్టారు.

పాలనలో ప్రజలపై మమకారం, బాధితులపై కనికరం చూపాల్సిన జగన్ ఫ్యాక్షనిజం చూపించారు. ఓ ఫాసిస్టులా మారి ప్రశ్నించినవారి ప్రాణాలుతీశారు. మాట్లాడితే దాడి, ప్రశ్నిస్తే అరెస్ట్, నిరసన చేస్తామంటే నిర్బంధం ఇలా ఒకటేంటి గూండాలు, పోలీసులను చంకనేసుకుని పౌరహక్కులను కబళించారు. మాచర్ల వంటి ప్రాంతాల్లో నడిరోడ్డుపై తెలుగుదేశం నాయకుల కుత్తుకలు కోయించారు. పార్టీ కార్యాలయాలు తగబెట్టించారు! తెలుగుదేశం ప్రధాన కార్యాలయం, అధినేత చంద్రబాబు ఇంటిపైకి ఏకంగా పార్టీ నాయకులే రౌడీలను వెంటేసుకుకెళ్లి దాడులు చేసేంత అపరిమిత స్వేచ్ఛ ఇచ్చిన రౌడీ పాలకుడు జగన్! అసెంబ్లీ అనే ఇంగితం కూడా లేకుండా కుటుంబ సభ్యులపట్ల అమానుషంగా మాట్లాడించి చంద్రబాబును ఏడిపించిన పైశాచికానందం జగన్‌ది.సకల శాఖామంత్రిగా సజ్జల రామకృష్ణారెడ్డి విపక్షాలపైకి అన్ని వ్యవస్థలనూ ఉసిగొల్పగా, వాటిని ప్రశ్నించిన ప్రజాస్వామ్యవాదుల్ని ఆయన తనయుడు భార్గవ్‌రెడ్డి సోషల్ మీడియా విభాగంతో దుమ్మెత్తి పోయించారు. న్యాయస్థానాలు, న్యాయమూర్తులనూ దూషించారు. ఈ వికృత క్రీడలో జగన్ సొంత కుటుంబ సభ్యుల్నీ వదల్లేదు. వివేకా హత్యకేసులో న్యాయం కోసం పోరాడుతున్న సునీత, ఆమెకు మద్దతుగా నిలిచిన షర్మిలను వినలేని, రాయలేని అసభ్యపదజాలంతో తిట్టిపోయించారు. చివరకు జగన్ కూడా ఉచ్ఛనీచాలు మరిచి షర్మిల కట్టుకునే చీర గురించి మాట్లాడే స్థాయికి దిగజారారు. ఇలాంటి ఆటవిక పాలనను భరించలేని ఓటర్లు ఆయన్ను కారడవులకు పంపారు.

జగన్ పాలనంటనే వేల కోట్ల రూపాయల ఇసుక, మట్టి, ఖనిజాలను మింగేసిన మాఫియా సామ్రాజ్యం. చెప్పింది వినాలి, చేసింది చూస్తూ ఉరుకోవాలి! ఇదేం అన్యాయమని ఎవరూ ప్రశ్నించడానికి వీల్లేనంత... ఫాసిస్టులా మారారు జగన్! అందుకే ఉచిత ఇసుకను దూరం చేసిన ఇసుకాసురుల్ని జనం రేవుల్లో పడేసి తొక్కేశారు. సర్కారీ స్థలాలు, జనం జాగాలను దిగమింగిన భూబకాసురుల కోరలను జనం పీకేశారు. జగన్ అధికారంలో ఉంటే జన మానప్రాణాలేకాదు, ఆస్తులకూ రక్షణ లేదనేంత అభద్రతాభావానికి లోనయ్యారు. మొదట్నుంచీ రంగులు పిచ్చిలో మునిగితేలిన జగన్ చివరకు పట్టాదారుపాసు పుస్తకాలు, పొలం సరిహద్దుల్లో తన బొమ్మ వేయించడం రైతుల్లో భయోత్పాతం సృష్టించింది. భూ కబ్జాలను చట్టబద్ధం చేసేలా జగన్ సర్కార్ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను జనం ల్యాండ్‌మైన్‌లా భావించారు. తాతముత్తాతల నుంచీ వస్తున్న మా భూములూ మాకు మిగల్చరేమో అనే ఆందోళన చెందారు. జీవితంలో మళ్లీ ఇలాంటి దారుణ పాలన వద్దంటూ జగన్ ఆటవిక రాజ్యాన్ని భూస్థాపితం చేశారు.వైఎస్సార్సీపీ పిశాచగణాలు పేదల భూముల్ని చెరబడుతుంటే కళ్లప్పగించి చూసిన జగన్‌ను ఓటర్లు ఓ బకాసురుడిలా భావించారు. మహిళలపై పార్టీ నాయకుల అఘాయిత్యాలు, అసభ్య ప్రవర్తనలను అడ్డుకోకుండా వెనకేసుకొచ్చిన సందర్భాల్లో జగన్‌ను మారీచుడిలా చూశారు. ప్రభుత్వ దమననీతిని ప్రశ్నించిన వాళ్లపై దాడులు చేయించడం, అక్రమ కేసులు పెట్టించడం చూసి చరిత్రలో ఉన్నరాక్షసులందరూ కలగలిసిన నరరూప రాక్షసుడిలా జగన్‌ను ఊహించుకున్నారు. వివేకా హత్య కేసులో అందరివేళ్లూ చూపిస్తున్న అవినాష్‌రెడ్డిని జగన్ వెనకేసుకొచ్చి జగన్ నేరస్తుల ప్రతినిధిగా మిగిలిపోయారు. తప్పులు చేయడం మానవ నైజం. కాకపోతే వాటిని సరిదిద్దుకోకుండా.. శిశుపాలుడిలా తప్పులు మీద తప్పులు చేసుకుంటూ వెళ్లిన జగన్ జనం చేతిలో చావుదెబ్బతిన్నారు. నిజానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పే అఖరి ప్రమాద హెచ్చరిక. పట్టభద్రుల %మీజ% ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఉత్తరాంధ్రలో 18.89శాతం, తూర్పు రాయలసీమలో 19.10శాతం, పశ్చిమ రాయలసీమలో 13.37శాతంమేర ఓట్లు కోల్పోయింది. 3 %మీజ% స్థానాల్నీ తెలుగుదేశం కైవసం చేసుకుంది. ఐతే.. ఓటమిపై ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన వైఎస్సార్సీపీ పెద్దలు పట్టభద్రులు తమ ఓటర్లు కాదంటూ తింగరితనాన్ని ప్రదర్శించారు! వైనాట్ 175, వైనాట్ కుప్పం, వైనాట్ పిఠాపురం అంటూ చిటికెల పందిళ్లు వేశారు. వారి వేళ్లను జనం విరిచేశారు. విధ్వంసం, విద్వేషం, వంచనలతో రాష్ట్రాన్ని దుంపనాశనం చేసి ఐదేళ్లలోనే 50 ఏళ్ల విధ్వంసం సృష్టించిన జగన్ తన ఓటమి ఖరారైందని తెలుసుకున్నాక రూటు మార్చారు. కూటమి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని. దుష్ప్రచారానికి దిగారు. కానీ అదీ బెడిసి కొట్టింది..! ప్రభుత్వాలు మారినప్పుడల్లా సంక్షేమ పథకాలు మరింతగా మెరుగవుతాయే తప్ప తీసేయరనే భావన జనంలో బలపడింది. 2019లో వెయ్యిరూపాయల పింఛన్‌ను ఒకేసారి రెండువేలకు పెంచిన చంద్రబాబు మళ్లీ అధికారంలోకి వస్తే 4వేల రూపాయలు చేస్తామని ఇచ్చిన హామీపై ప్రజలకు నమ్మకం కుదిరింది. మా నమ్మకం నువ్వే అని జగన్ ఇంటింటికీ స్టిక్కర్లు వేయించినా నీ మాయమాటలు నమ్మం జగన్ అంటూ ప్రజలు కసిగా ఓడించారు.తాడేపల్లి తాబేదార్లు రాసిస్తే తప్ప సొంతగా ఒక్క ముక్కా మాట్లాడలేని ఒక తోలుబొమ్మ జగన్! చివరకు తెలుగువారి ఠీవీ పీవీ నరసింహారావుకు కేంద్రం భారతరత్న ప్రకటిస్తే కనీసం సంతోషం వ్యక్తం చేస్తున్నా అనే మాట కూడా చెప్పలేకపోయారు. వెనుక వస్తున్న సాయిరెడ్డి స్పందిస్తారంటూ జాతీయ మీడియా ముందు తన గాలి తానే తీసేసుకుని రాష్ట్రం పరువు కూడా తీసేసిన పాలకుడు జగన్! జగన్ పాలనే రాష్ట్రానికి ఓ పీడకల. ఐదేళ్లూ వైఎస్సార్సీపీ అరాచకమూక తప్ప ఏ వర్గమూ సంతోషంగా ఉన్నది లేదు. ఏ వ్యవస్థా స్వేచ్ఛగా పనిచేసింది లేదు! ప్రజాస్వామ్య స్ఫూర్తిని పాతాళానికి తొక్కేసి, వ్యవస్థలన్నిటినీ కూలదోసి, బానిస యుగాన్ని తలపించేలా సాగిన సీఎం జగన్ పాలన రాష్ట్రాన్ని గాఢాంధకారంలోకి నెట్టేసింది. ఐదేళ్లలో తన పాపాల్ని లెక్కించడం చిత్రగుప్తుడి వల్లకూడా కాదనుకుని జగన్ విర్రవీగితే జనం ప్రతీఒక్కటీ గుర్తుంచుకున్నారు! ఆయన అరాచాకలకు అంతం పలుకుతూ విస్పష్ట తీర్పు ఇచ్చారు.

# 'ఏపీ తీర్పు అపూర్వం'

## ప్రధాని మోదీ ధన్యవాదాలు



**న్యూఢిల్లీ : ఎన్డీఏకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు అపూర్వ విజయం అందించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ఆశీస్సులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. ఘన విజయం సాధించినందుకు గాను చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ తోపాటు తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. ఏపీ సర్వతోముఖాభివృద్ధితోపాటు రానున్న రోజుల్లో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచేందుకు కృషి చేస్తామని పేర్కొంటూ ట్వీట్ చేశారు.**

# అయోధ్యలో బిజెపి ఓటమి



%అయోధ్య.. ఉత్తర ప్రదేశ్ ఫైజాబాద్‌లో బీజేపీ అభ్యర్థి లల్లూ సింగ్ సమాజ్ వాదీ పార్టీ అభ్యర్థి అవధేష్ ప్రసాది చేతిలో 31 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. అయోధ్య రామమందిరం ఫైజాబాద్ జిల్లాలోకే వస్తుంది. ఒకప్పుడు ఈ ప్రాంతాన్ని ఫైజాబాద్ అనే పిలిచేవారు. 2018 తర్వాతనే అయోధ్యగా పిలుస్తున్నారు. కౌంటింగ్ మొదలైన దగ్గర నుంచీ బీజేపీ అభ్యర్థి వెనుకంచలోనే ఉన్నారు. మరోవైపు అవధేష్ ఆధిక్యంలో కొనసాగారు. ఇక సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఫైజాబాద్‌లో ప్రచారం నిర్వహించారు. అప్పుడే అవధేష్ గెలుస్తారని ఆయన అన్నారు.

# టీడీపీ కూటమి ముందు అనేక సవాళ్లు

## ఆత్మకూరు టీడీపీ ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి



నెల్లూరు... నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు టీడీపీ ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు నూతన అధ్యాయనికి శ్రీకారం చుట్టారు.. వైసీపీకి డబుల్ డిజిటల్ కూడా దక్కకపోవడాన్ని చూస్తే ప్రజా వ్యతిరేకత ఎంత ఉందో అర్థం అవుతుందన్నారు. ఎన్నికల వరకూ బాధలు భరించిన ప్రజలు నిర్ణయాత్మకంగా వ్యవహారించారు.. ప్రజలు తమ మనోభవాన్ని స్పష్టంగా వ్యక్తం చేశారు.. ప్రజల మనోభావాన్ని అర్థం చేసుకోవడంలో మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ విజయం సాధించారని చెప్పారు. వైసీపీ అప్రజాస్వామిక విధానాలతో ప్రజలు విసిగిపోయారు.. టీడీపీ కూటమి ప్రభుత్వం ముందు అనేక సవాళ్లు ఉన్నాయి.. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని చంద్రబాబు లక్ష్యాలను సాధిస్తారు.. ఒకటి రెండు సంవత్సరాలలోనే అమరావతిని రాజధానిగా ప్రపంచానికి మోడల్ గా చంద్రబాబు తీర్చి దిద్దుతారు అని ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.అన్ని సంక్షేమ పథకాలతో సుపరిపాలన అందిస్తామని ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఆత్మకూరు ప్రజలు మూడు దశాబ్దాలుగా తరువాత టీడీపీకి అవకాశం కల్పించారు.. మంత్రిగా ఆత్మకూరు నియోజకవర్గానికి చేసిన సేవలకు పట్టం కట్టారు..

# 11 సీట్లకే పరిమితమైన వైఎస్సార్సీపీ!

## అసెంబ్లీ ఎన్నిక ల్లో టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు భారీ ఆధిక్యాలు

అమరావతి : రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు భారీ ఆధిక్యాలతో విజయపథంలో దూసుకెళ్తున్నారు. మధ్యాహ్నం 3గంటల వరకు తేలిన ఫలితాల్లో టీడీపీ 47 స్థానాల్లో విజయం సాధించి 90 స్థానాల్లో గెలుపు వాకిట్లో నిలిచింది. జనసేన అభ్యర్థులు ఇప్పటికే 8 స్థానాల్లో భారీ విజయాన్ని ఖాయం చేసుకోగా మరో 13 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతున్నారు. బీజేపీ ఒక స్థానంలో విజయం సాధించగా 7స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులు మెజార్టీలో ఉన్నారు. వైఎస్సార్సీపీ 9 స్థానాలకే పరిమితమైనా బోణీ కాకపోవడం గమనార్హం.ు

బుధవారం, 5 జూన్ 2024

సూర్య

# ఏపీ ఎంపీ విజేతలు

## శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గం



గెలుపు - టీడీపి
కె. రామ్మోహన్ నాయుడు (BC)
పోలైన ఓట్లు: 754328
మెజార్టీ: 327901

ఓటమి - వైఎస్ఆర్‌సిపి
పేరాడ తిలక్ (BC)
పోలైన ఓట్లు: 426427


## విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గం



గెలుపు - టీడీపి
కలిశెట్టి అప్పల నాయుడు (BC)
పోలైన ఓట్లు: 743113
మెజార్టీ: 249351

ఓటమి - వైఎస్ఆర్‌సిపి
బేలాన చంద్రశేఖర్ రావు (BC)
పోలైన ఓట్లు: 493762

## విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గం



గెలుపు - టీడీపి
ఎం. శ్రీ భరత్ (OC)
పోలైన ఓట్లు: 907467
మెజార్టీ: 504247

ఓటమి - వైఎస్ఆర్‌సిపి
డా. బొత్స ఝాన్సీ (BC)
పోలైన ఓట్లు: 403220

## అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం



గెలుపు - బిజెపి
సీఎం రమేష్ (OC)
పోలైన ఓట్లు: 762069
మెజార్టీ: 296530

ఓటమి - వైఎస్ఆర్‌సిపి
బూడి ముత్యాల నాయుడు (BC)
పోలైన ఓట్లు: 465539

## అరకు పార్లమెంటరీ నియోజకవర్గం



ఓటమి- బిజెపి
కొత్తపల్లి గీత (ST)
పోలైన ఓట్లు: 426425

గెలుపు - వైఎస్ఆర్‌సిపి
చెట్టి తనూజ రాణి (ST)
పోలైన ఓట్లు: 477005
మెజార్టీ: 50580

## కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం



గెలుపు - జనసేన
తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ (OC)
పోలైన ఓట్లు: 729699
మెజార్టీ: 229491

ఓటమి - వైఎస్ఆర్‌సిపి
చలమలశెట్టి సునీల్ (OC)
పోలైన ఓట్లు: 500208

## అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గం



గెలుపు - టీడీపి
గంటి హరీష్ (SC)
పోలైన ఓట్లు: 796981
మెజార్టీ: 342196

ఓటమి - వైఎస్ఆర్‌సిపి
రాపాక వరప్రసాద్ (SC)
పోలైన ఓట్లు: 454785

## రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం



గెలుపు - బిజెపి
దగ్గుబాటి పురందేశ్వరీ (OC)
పోలైన ఓట్లు : 726515
మెజార్టీ : 239139

ఓటమి - వైఎస్ఆర్‌సిపి
గూడూరు శ్రీనివాసరావు (BC)
పోలైన ఓట్లు: 487376

## నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గం



గెలుపు - బిజెపి
భూపతిరాజు శ్రీనివాస వర్మ (OC)
పోలైన ఓట్లు: 707343
మెజార్టీ: 276802

ఓటమి - వైఎస్ఆర్‌సిపి
గూడూరి ఉమాబాల (BC)
పోలైన ఓట్లు: 430541

## ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గం



గెలుపు - టీడీపి
పుట్టా మహేష్ యాదవ్ (BC)
పోలైన ఓట్లు: 746351
మెజార్టీ: 181857

ఓటమి - వైఎస్ఆర్‌సిపి
కారుమూరి సునీల్ కుమార్ (BC)
పోలైన ఓట్లు: 564494

## విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గం



గెలుపు - టీడీపి
కేశినేని శివనాథ్ చిన్ని (OC)
పోలైన ఓట్లు: 794154
మెజార్టీ: 282085

ఓటమి - వైఎస్ఆర్‌సిపి
కేశినేని నాని (OC)
పోలైన ఓట్లు: 512069

## మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గం



గెలుపు - జనసేన
వల్లభనేని బాలశౌరి (OC)
పోలైన ఓట్లు: 724439
మెజార్టీ: 223179

ఓటమి - వైఎస్ఆర్‌సిపి
సింహాద్రి చంద్రశేఖర్ రావు (OC)
పోలైన ఓట్లు: 501260

## గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గం



గెలుపు - టీడీపి
పెమ్మసాని చంద్రశేఖర్ (OC)
పోలైన ఓట్లు: 864948
మెజార్టీ: 344695

ఓటమి - వైఎస్ఆర్‌సిపి
కిలారి వెంకట రోశయ్య (OC)
పోలైన ఓట్లు: 520253

## నరసరావుపేట పార్లమెంటరీ నియోజకవర్గం



గెలుపు - టీడీపి
లావు కృష్ణదేవరాయలు (OC)
పోలైన ఓట్లు: 807996
మెజార్టీ: 159729

ఓటమి - వైఎస్ఆర్‌సిపి
పోలుబోయిన అనిల్‌కుమార్ (BC)
పోలైన ఓట్లు: 648267

## బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గం



గెలుపు - టీడీపి
టి. కృష్ణప్రసాద్ (SC)
పోలైన ఓట్లు: 717493
మెజార్టీ: 208031

ఓటమి - వైఎస్ఆర్‌సిపి
నందిగం సురేశ్ (SC)
పోలైన ఓట్లు: 509462

## ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గం



గెలుపు - టీడీపి
మాగుంట శ్రీనివాస్ రెడ్డి (OC)
పోలైన ఓట్లు: 680905
మెజార్టీ: 47681

ఓటమి - వైఎస్ఆర్‌సిపి
చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి (OC)
పోలైన ఓట్లు: 633224

## నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గం



గెలుపు - టీడీపి
వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి (OC)
పోలైన ఓట్లు: 766202
మెజార్టీ: 245902

ఓటమి - వైఎస్ఆర్‌సిపి
వి. విజయసాయి రెడ్డి (OC)
పోలైన ఓట్లు: 520300

## తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గం



ఓటమి- బిజెపి
వరప్రసాదరావు (SC)
పోలైన ఓట్లు: 617659

గెలుపు- వైఎస్ఆర్‌సిపి
మద్దిల గురుమూర్తి (SC)
పోలైన ఓట్లు: 632228
మెజార్టీ: 14569

## చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గం



గెలుపు - టీడీపి
దగ్గుమల్ల ప్రసాద రావు (SC)
పోలైన ఓట్లు : 778071
మెజార్టీ: 220479

ఓటమి - వైఎస్ఆర్‌సిపి
నల్లకొండగారి రెడ్డప్ప (SC)
పోలైన ఓట్లు: 557592

## రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గం



ఓటమి- బిజెపి
ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి (OC)
పోలైన ఓట్లు: 568773

గెలుపు - వైఎస్ఆర్‌సిపి
పి. మిథున్ రెడ్డి (OC)
పోలైన ఓట్లు: 644844
మెజార్టీ: 76071

## కడప పార్లమెంటరీ నియోజకవర్గం



ఓటమి- టీడీపి
భూపేష్ రెడ్డి (OC)
పోలైన ఓట్లు: 542448

గెలుపు - వైఎస్ఆర్‌సిపి
వై.ఎస్ అవినాష్ రెడ్డి (OC)
పోలైన ఓట్లు: 605143
మెజార్టీ: 62695

## అనంతపూర్ పార్లమెంటరీ నియోజకవర్గం



గెలుపు - టీడీపి
అంబిక లక్ష్మీనారాయణ (BC)
పోలైన ఓట్లు: 768245
మెజార్టీ: 188555

ఓటమి - వైఎస్ఆర్‌సిపి
మాలగుండ్ల శంకర్ నారాయణ (BC)
పోలైన ఓట్లు: 579690

## హిందూపూర్ పార్లమెంటరీ నియోజకవర్గం



గెలుపు - టీడీపి
బి.కె పార్థసారధి (BC)
పోలైన ఓట్లు: 725534
మెజార్టీ: 132427

ఓటమి - వైఎస్ఆర్‌సిపి
జోలదరశి శాంత (BC)
పోలైన ఓట్లు: 593107

## నంద్యాల పార్లమెంటరీ నియోజకవర్గం



గెలుపు - టీడీపి
బైరెడ్డి శబరి (OC)
పోలైన ఓట్లు: 701131
మెజార్టీ: 111975

ఓటమి - వైఎస్ఆర్‌సిపి
పోచా బ్రహ్మనంద రెడ్డి (OC)
పోలైన ఓట్లు: 589156



గెలుపు - టీడీపి
బస్తిపాటి నాగరాజు (BC)
పోలైన ఓట్లు: 658914
మెజార్టీ: 111298

## కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గం



ఓటమి - వైఎస్ఆర్‌సిపి
బీవై రామయ్య (BC)
పోలైన ఓట్లు: 547616

**2024లో జరిగిన పార్లమెంటరీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ 25 స్థానాల్లో పోటీ చేసిన ఎంపీ అభ్యర్థుల్లో తెలుగుదేశం పార్టీ తరుపున 16 మంది, జనసేన పార్టీ తరుపున ఇద్దరు, బిజెపి పార్టీ తరుపున ముగ్గురు, వైసీపీ పార్టీ తరుపున నలుగురు గెలుపొందగా వీరిలో ఎస్సీలు 4, ఎస్టీ 1, బీసీ 4, జనరల్ కేటగిరిలో 14 మంది గెలుపొందారు.**

